PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 181 | విజయవాడ, ఆదివారం 2 ఫిబ్రవరి 2025 | 10+8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 2 February 2025 | Rs

సిటీ

మహాసభలో ప్రారంభోపన్యాసం చేస్తున్న పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి

కార్పొరేట్ల బడ్జెట్



సామాన్యుల పథకాలకు అరకొర నిధులు

- బీమా రంగంలో 100శాతం ఎఫ్‌డిఐలు
- రెండో విడత పెట్టుబడుల ఉపసంహరణ
- ప్రతిపక్షాల నిరసన.. వాకౌట్

నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం మరోసారి కార్పొరేట్ల బాట పట్టింది. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఎనిమిదోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ ప్రైవేటీకరణకు పట్టం కట్టారు. 'దేశమంటే మట్టికాదోయ్... మనుషులోయ్...' అన్న గురజాడ గీతంతో బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించిన ఆమె ఆచరణలో దానికి పూర్తి భిన్నంగా వ్యవహరించారు. నిరుద్యోగం, అధిక ధరలతో అల్లాడుతున్న సామాన్యుడికి ఊరట కలిగించడానికి బదులు సంపన్నులకు మరిన్ని పన్ను రాయితీలు ఇచ్చింది. ఉపాధి హామీకి మరోసారి నిధులు ఎండగట్టింది. బీమా రంగంలో 100శాతం ఎఫ్‌డిఐలకు అనుమతించింది. ప్రభుత్వరంగ సంస్థల నుండి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల ఉపసంహరణ, ఆస్తుల విక్రయాన్ని మరింత పెద్దఎత్తున చేపట్టబోతోంది. సంస్కరణలు అమలు చేస్తేనే నిధులు, రుణాలు అని షరతు పెట్టడంతో ప్రజలపై మరిన్ని భారాలు పడనున్నాయి. ఉపాధిహామీతోపాటు, ఆహారసబ్సిడీ, విద్య, గ్రామీణాభివృద్ధి ఇలా అన్ని రంగాలకు నిధులను కోత పెట్టడమో, తగ్గించడమో కేంద్ర ప్రభుత్వం చేసింది. మధ్యతరగతికి మోడీ ఇచ్చిన మహావరంగా చెబుతున్న ఆదాయ పన్ను పరిమితి 12 లక్షల రూపాయలకు పెంచడం ఇన్ని భారాల మధ్య కంటితుడుపుగా కూడా మిగలని స్థితి! సంపన్నులకు ఇచ్చిన ప్రయోజనాలతో పోలిస్తే ఇది మహాసముద్రంలో నీటిబొట్టంత! ఈ వైఖరికి నిరసనగా ప్రతిపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి.

అంకెల్లో బడ్జెట్ (రూ కోట్లలో)

	2023-24 వాస్తవ లెక్కలు	2024-25 అంచనాలు	2024-25 సవరించిన అంచనాలు	2025-26 అంచనాలు
రెవెన్యూ ఆదాయం	27,29,036	31,29,200	30,87,960	34,20,409
మూలధన ఆదాయం	17,14,411	16,91,312	16,28,527	16,44,936
మొత్తం	44,43,447	48,20,512	47,16,487	50,65,345
మొత్తం ఖర్చు	44,43,447	48,20,512	47,16,487	50,65,345
ఎఫెక్టవ్ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్	12,53,111	15,01,889	13,18,320	15,48,282
రెవెన్యూలోటు	7,65,216	5,80,201	6,10,098	5,23,846
ఎఫెక్టివ్ రెవెన్యూ డెఫిసిట్	4,61,300	1,89,423	3,10,207	96,654
ద్రవ్య లోటు	16,54,643	16,13,312	15,69,527	15,68,936
ప్రాథమిక (ప్రైమరీ)లోటు	5,90,771	4,50,372	4,31,587	2,92,598

ప్రజా వంచక బడ్జెట్

- సిపిఎం పొలిట్ బ్యూరో విమర్శ
- అసమానతలు పెంచే బడ్జెట్
- మధ్య తరగతి వర్గాల పేరుతో ప్రచారమే
- ఆందోళనలకు పిలుపు

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంట్‌లో 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ దేశ ప్రజల అవసరాలకు దారుణంగా ద్రోహం చేసిందని సిపిఎం విమర్శించింది. ఆర్థిక వ్యవస్థలోని పలు రంగాలు ఎదుర్కొంటున్న డిమాండ్ సమస్యను పరిష్కరించడానికి, మూకుమ్మడి నిరుద్యోగం, వేతనాల కుంగుబాటు వంటి కారణాల వల్ల మెజారిటీ వర్గాల చేతుల్లో కొనుగోలు శక్తి కొరవడిన సమస్యలకు మూల కారణాన్ని పరిష్కరించడానికి బదులుగా ప్రభుత్వ వ్యయాన్ని కుదించింది. అధిక ఆదాయాలు కలిగిన అతి తక్కువ మందికి పన్నుల్లో కోతలను ప్రకటించడం ద్వారా ఆర్థిక వ్యవస్థను ఉత్తేజితపరచడానికి మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో ప్రయత్నించింది. భారతదేశంలో కార్మికవర్గం ఎదుర్కొంటున్న నిస్సహాయ పరిస్థితులను ఆర్థిక సర్వే ఎత్తి చూపించింది. గత ఐదేళ్ళుగా ఆదాయాల్లో తగ్గుదలను ప్రముఖంగా పేర్కొనగా ఈ బడ్జెట్ మాత్రం ప్రభుత్వ వ్యయాల్లో కోతలపై ప్రధానంగా దృష్టి పెట్టింది. మరోవైపు సంపన్నులకు రాయితీలు ఇవ్వడంపై కూడా దృష్టి సారించింది. దీనివల్ల భారతదేశంలో మిగతా 8లో

ఆశలు నెరవేర్చే బడ్జెట్ : ప్రధాని మోడీ

ఇది 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్. పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి. వికసిత్ భారత్ దిశగా అడుగులు వేయిస్తుంది. అన్ని రంగాల్లో యువతకు అవకాశాలను కల్పించాం. ప్రజల జేబులు నింపేందుకు, సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిన బడ్జెట్ ఇది. రూ.12 లక్షల ఆదాయం వరకూ ఎలాంటి పన్ను లేదు.

మోసపూరిత పద్దు : ఖర్గే

ప్రజలను మోసగించేలా రూపొందించిన బడ్జెట్ ఇది. పదేళ్లల్లో రూ.54.18 లక్షల కోట్ల మొత్తాన్ని పన్నుల రూపంలో వసూలు చేసి, ఇప్పుడు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చామని కేంద్రం వంచిస్తోంది. సగటున ఏడాదికి రూ.80 వేలు ఆదా చేసుకోవచ్చని కేంద్రం బుకాయిస్తోంది. యువత, మహిళలకూ మొండి చేయి చూపించారు. దళితులు, మైనార్టీలు, బిసిలకు విద్య, ఆరోగ్యంపై ఎలాంటి ప్రకటన లేదు. పెట్టుబడుల్ని పెంచేందు చర్యలు లేవు.

ప్రజానుకూల బడ్జెట్ : చంద్రబాబు

ప్రజా అనుకూల బడ్జెట్. మధ్యతరగతి ప్రజలకు పన్ను మినహాయింపు గొప్ప పరిణామం. మోడీ దార్శనికతను బడ్జెట్ ప్రతిబింబిస్తోంది. మహిళలు, పేదలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి, నిర్మలా సీతారామన్‌కు అభినందనలు.

చంద్రబాబు ఏం తీసుకొచ్చారు : మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

బడ్జెట్‌లో రాష్ట్రానికి ఏం తీసుకొచ్చారు? బీహార్ కన్నా తక్కువ నిధులు వచ్చాయి. పోలవరానికి రూ.5 వేల కోట్లే తీసుకొచ్చారు. రాష్ట్రంలో నాలుగు పోర్టుల అభివృద్ధికి నిధులు శూన్యం. విశాఖ ఉక్కుకు కావాల్సింది అప్పులు కాదు. సొంత గనులు. చంద్రబాబు చిత్తశుద్ధితో అభివృద్ధికి కృషి చేయాలి.

మరిన్ని వార్తలు 7, 8ల్లో

మరోసారి ద్రోహం

- నిరసనలకు సిపిఎం పిలుపు
- రాష్ట్ర మహాసభ తీర్మానం

3

కేంద్రం పట్ల టిడిపి, జనసేన వైఖరి మారాలి

- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి
- వామపక్ష, ప్రజాతంత్ర శక్తులతో బిజెపికి ప్రత్యామ్నాయం
- నెల్లూరులో ఉత్తేజపూరితంగా ప్రారంభమైన సిపిఎం రాష్ట్ర 27వ మహాసభ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ (నెల్లూరు)

రాష్ట్రాల హక్కులపై దాడికి ఒడిగడుతున్న కేంద్ర ప్రభుత్వం పట్ల తెలుగుదేశం, జనసేన పార్టీల వైఖరి మారాలని ఇక్కడ జరుగుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభ ప్రారంభ సభలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి అన్నారు. దేశంలో, రాష్ట్రంలో విస్తరిస్తున్న బిజెపి మతోన్మాదానికి లౌకిక, ప్రజాతంత్ర శక్తులే ప్రత్యామ్నాయమని చెప్పారు. మూడు రోజులపాటు జరిగే సిపిఎం ఆంధ్రప్రదేశ్ 27వ మహాసభ శనివారం ఉత్తేజపూరితంగా ప్రారంభమైంది. పార్టీ సీనియర్ నాయకులు పెనుమల్లి మధు పార్టీ జెండా ఆవిష్కరించారు. మహాసభ నిర్వహిస్తున్న ప్రాంగణానికి కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్‌గా పేర్కొన్నారు. ప్రారంభ సభకు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ అధ్యక్షత వహించారు. ఎంఎ బేబి మహాసభ ప్రారంభోపన్యాసం చేశారు. కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై టిడిపి, జనసేన వైఖరేంటి? రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని యూనివర్శిటీలకు వైస్ చాన్సలర్ల నియామకాన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో పని లేకుండా నేరుగా గవర్నర్లు చేపట్టేలా యుజిసి మార్గదర్శకాలిచ్చింది. ఆ విధంగా కేంద్రం చట్టం చేస్తే రాష్ట్రాలకు తమ నిధులతో నడిచే వర్శిటీలపై అధికారం ఉండదు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసే దుర్మార్గ విధానాలపై టిడిపి, జనసేన ఏం చెబుతాయి?... అని బేబి చెప్పారు. ప్రజల సంక్షేమం కోసం రాష్ట్రాలన్నీ కలిపి 60 శాతం నిధులు ఖర్చు చేస్తుండగా, కేంద్రం 40 శాతమే ఖర్చు చేస్తోంది. వనరుల పంపిణీలో అది రివర్స్‌గా ఉంది. వసూలు చేసిన పన్నుల్లో రాష్ట్రాలకు 40 శాతం ఇచ్చి, కేంద్రం 60 శాతం ఊడగొడుతోంది. మోడీ సర్కారు డర్టీ ట్రిక్ ఎంచుకుంది. రాష్ట్రాలకు నిధులు కేటాయించే ఆర్థిక సంఘం పరిధికి వెలుపల సర్‌ఛార్జీలు, సెస్‌లను మోదుతోంది. దేశం అభివృద్ధి చెందుతోందని మోడీ సర్కారు ఊదరగొడుతుండగా టిడిపి, జనసేన వంత పాడుతున్నాయి. మరి ఆకలి సూచిలో భారత్ అట్టడుగున ఉంది. దీనిపై ఆ రెండు పార్టీలూ స్పందించవా? ఎనిమిదేళ్లలో లక్షా 474 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రోజుకు 34 బలవన్మరణాలు. ఆత్మహత్యలకు కారణం బిజెపి సర్కారు. ఆత్మహత్యలను ప్రేరేపించడం నేరం. మోడీ, అమిత్‌షా, నిర్మలా సీతారామన్ శిక్షార్హులే...

మహాసభ ప్రారంభ సూచకంగా పతావిష్కరణ

తక్కువ అంచనా వేయొద్దు

ఎన్నికల్లో 400 పైన సీట్లు సాధించి మెజార్టీ మతతత్వ రాజ్యాన్ని ఏర్పర్చేందుకు బిజెపి ఆత్ర పడగా, అప్రమత్తమైన ప్రజలు ఆ పార్టీకి సాధారణ మెజార్టీ సైతం ఇవ్వకుండా వెనక్కికొట్టారని ఎంఎ బేబి గుర్తు చేశారు... అంతమాత్రాన బిజెపిని తక్కువ అంచనా వేయొద్దు. తాము తేవాలనుకున్న చట్టాల కోసం పెద్ద సంఖ్యలో ఎంపిలను సస్పెండ్ చేసింది. ఎన్‌డిఎ ప్రభుత్వం ఫాసిస్టు ఆర్‌ఎస్‌ఎస్ నియంత్రణలో పని చేస్తోంది. మెజార్టీ మతోన్మాదాన్ని అంతకంతకూ విస్తరిస్తోంది. బిజెపిని ఎన్నికల్లో ఓడించడంతోనే సరిపోదు. సైద్ధాంతికంగా, సాంస్కృతికంగా అత్యంత సమర్ధవంతంగా నిలువరించాలి. అందుకోసం లౌకిక, ప్రజాతంత్ర శక్తులను మరింత బలంగా సమీకరించాలి. బడ్జెట్ ప్రజలకు అనుకూలంగా ఏమీ ఉండదు. కార్పొరేట్లకు, శతకోటీశ్వరులకు అనుకూలంగా ఉంటుంది. ఇది ముందుగా ఊహించిందే. పదేళ్లుగా ఇదే జరుగుతోంది. బిజెపి ప్రభుత్వానిది మూడు 'ఎం'లు, మూడు 'సి'ల పాలన. మూడు 'ఎం' అంటే... మనీ, మజిల్ పవర్, మీడియా దుర్వినియోగం. మూడు 'సి' అంటే... కమ్యూనలిజం, క్యాస్ట్-సబ్ క్యాస్ట్, సెంట్రల్ ఏజెన్సీల దుర్వినియోగం. బిజెపి సర్కారు ఎన్నికల్లో ఓడిపోయినా డబ్బుతో పార్టీలను, ప్రజాప్రతినిధులను కొని అడ్డదారిలో అధికారం నిలబెట్టుకుంటోంది. అవసరమైతే పార్టీలను చీల్చడం వంటి మిగతా3లో

మతోన్మాద బిజెపిని ఎదుర్కొందాం

- కార్పొరేట్ అనుకూల విధానాలపై ఉద్యమాలు ఉధృతం
- సిపిఎం మహాసభలో రాష్ట్ర పరిస్థితిపై తీర్మానం ఏకగ్రీవ ఆమోదం

3

ఉత్తేజంగా .. ఉత్సాహంగా ...

- సిపిఎం రాష్ట్ర మహాసభలు ప్రారంభం
- పతాకావిష్కరణ చేసిన పి.మధు
- జాతా జెండాలను స్వీకరించిన నాయకులు

2

రాష్ట్రానికి మొండిచెయ్యి

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు తగ్గిన కేటాయింపులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్రప్రభుత్వం మరోసారి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలను అడియాసలు చేసింది. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మళ్లీ మొండిచెయ్యి చూపించింది. విభజన హామీలను పక్కనపెట్టింది. విభజన చట్టం ప్రకారం వచ్చిన ఏ జాతీయ విద్యా సంస్థకు నిధులు కేటాయించలేదు. విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటి, ఐఐఎస్ఇఆర్, గిరిజన యూనివర్శిటీ, సెంట్రల్ యూనివర్శిటీ, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, వెనుకబడిన జిల్లాలకు, రాజధాని నిర్మాణానికి నిధుల ఊసేలేదు. రాష్ట్ర ప్రజల విజ్ఞప్తులను కేంద్రప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. రాజధాని నిర్మాణానికి గతంలో ప్రకటించిన ప్రపంచబ్యాంక్ రుణాన్నే పదేపదే ప్రస్తావించడం మినహా చేసిందేమీ లేదు.



స్టీల్‌ప్లాంట్‌కు తగ్గిన కేటాయింపులు

వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు గతేడాది రూ.8,622 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.3,295 కోట్లు కేటాయించింది. అంటే గతేడాది కంటే బడ్జెట్‌లో రూ.5,327 కోట్లను తగ్గించింది. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది రూ.5,512.50 కోట్లు కేటాయిస్తే, ఈసారి రూ.5,936 కోట్లు కేటాయించింది. విశాఖపట్నం పోర్టుకు రూ.730 కోట్లు కేటాయించారు.

కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా రూ. 57 వేల కోట్లు

కేంద్ర పన్నుల్లో ఆంధ్రప్రదేశ్‌కి రూ.57,566.31 (4.047 శాతం) కోట్లు వాటా రానుంది. కార్పొరేషన్ పన్ను రూ.16,074.48 కోట్లు, ఆదాయపు పన్ను రూ.21,448.05 కోట్లు, సెంట్రల్ జిఎస్‌టి రూ.16,759.03 కోట్లు, కస్టమ్స్ రూ.2,649.66 కోట్లు, ఎక్సైజ్ డ్యూటీ రూ.550.47 కోట్లు, సర్వీస్ టాక్స్ రూ.1.66 కోట్లు, ఇతర పన్నులు, డ్యూటీస్ రూ.82.96 కోట్లు రాష్ట్రానికి రానున్నాయి.

నదుల అనుసంధానానికి కేంద్రాన్ని ఒప్పిస్తాం

- రాష్ట్రంలో ఐదు ఇన్నోవేషన్ హబ్‌లు
- సంబేపల్లి ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

గోదావరి-బనకచర్ల అనుసంధాన పనులకు సంబంధించిన రూ.80 వేల కోట్ల నిధుల సహాయార్థం కేంద్రాన్ని ఒప్పిస్తామని, తద్వారా హెచ్‌ఎన్ఎస్ఎస్ పనులను పూర్తి చేయడం ద్వారా రాయలసీమను కరువు రహిత ప్రాంతంగా మారుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల్లో ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. శనివారం అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలంలో ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ, పేదల సేవలో పేరుతో నిర్వహించిన పింఛన్ల పంపిణీ అనంతరం ప్రజావేదిక కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పింఛన్ లబ్ధిదారులైన కొప్పుల మంగమ్మ, గొల్ల చలపతి, వెంకటేశ్వర్లు నివాసాలకు వెళ్లి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి పింఛన్లను అందజేశారు. పింఛనుదారుల అభ్యర్థన మేరకు ఇళ్లస్థలం, ఇళ్ల నిర్మాణానికి హామీనిచ్చారు. అనంతరం వికలాంగుడైన వెంకటేశ్వర్లకు ఎలక్ట్రిక్ వాహనం, రూ.30 వేల విలువ కలిగిన సబ్సిడీ సోలార్ విద్యుత్

లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛను అందజేస్తున్న చంద్రబాబు

సదుపాయాన్ని కలిగించారు. రూ.1.5 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణ శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం ఐటి ప్రొఫెషనల్స్ అనుభవాలను పరిచయం చేశారు. చంద్రబాబు మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో ఎప్పుడూ గెలవని రాయచోటి స్థానాన్ని గెలిపించడం ద్వారా కేంద్రంలో రాష్ట్రానికి గౌరవం పెరిగిందని, తద్వారా వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ లభించిందని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో వర్క్‌ఫ్రమ్ హోమ్‌పై ప్రచారం చేశానన్నారు. కడప వంటి చోట్ల వర్క్‌స్టేషన్లు, జిసిసి ఏర్పాటు చేస్తామని, ఔత్సాహికులకు ఇన్సెంటివ్స్ ఇచ్చే పాలసీ తయారు చేస్తామని తెలిపారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల ఏర్పాటుకు ఎన్‌టిఆర్ స్ఫూర్తిగా నిలిచారని, అనంతరం రూ.64 వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులను పరుగులు పెట్టించామని చెప్పారు. 2019-2024 సంవత్సరంలో వైసిపి సర్కారు ఒక్క పైసా ఖర్చు పెట్టిన పాపానపోలేదని విమర్శించారు. పోలవరాన్ని గోదావరిలో ముంచేసిందని, డయాఫ్రమ్ వాల్‌ను నామరూపాలు లేకుండా చేయడంతో అదనంగా మరో రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేయాల్సిన దుస్థితి దాపురించిందని తెలిపారు. కడపలోని కొప్పర్తికి కేంద్రం పారిశ్రామికవాడ నిధులు అందించిందన్నారు. ఓర్వకల్లును డ్రోన్ సిటీగా మారుస్తామని మిగతా 9లో

ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

- 8 మంది మావోయిస్టులు మృతి

బీజాపూర్ : ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై ఉక్కుపాదం కొనసాగుతోంది. బీజాపూర్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మరణించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని గంగలూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో వెస్ట్ బస్తర్ డివిజన్‌కు చెందిన మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారంతో భద్రతా దళాలు అక్కడ గాలింపు చర్యలు ప్రారంభించాయి. డిఆర్‌జి, సిఆర్‌పిఎఫ్, కోబ్రా యూనిట్, ఎస్‌టిఎఫ్ బలగాలు సంయుక్తంగా ఈ గాలింపు చర్యల్లో పాల్గొన్నాయి. వీరిని చూసిన మావోయిస్టులు కాల్పులు ప్రారంభించారు. దీంతో భద్రతా సిబ్బంది కూడా ఎదురుకాల్పులు ప్రారంభించారు. ఉదయం 8:30 గంటలకు ప్రారంభమైన ఈ ఎన్‌కౌంటర్ రాత్రి తరువాత కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. అడవుల్లో ఉన్న మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతోందని తెలిపారు. ఘటనా స్థలంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కాగా, ఛత్తీస్‌గఢ్‌లో ఇటీవల వరుస ఎన్‌కౌంటర్లు చోటుచేసుకుంటున్న సంగతి తెలిసిందే.

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 27వ మహాసభ

ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ మాదాల వెంకటేశ్వరరావు ప్రసంగం

ప్రజా ఉద్యమాలు

బలోపేతం కావాలి

- ఆహ్వాన సంఘం అధ్యక్షులు మాదాల వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ (నెల్లూరు)

రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలు మరింత బలోపేతం కావాలని సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ మాదాల వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. మహాసభ ప్రారంభ సందర్భంగా ఆయన మాట్లాడారు. నెల్లూరు జిల్లా ప్రజాతంత్ర ఉద్యమాలకు నాంది పలికిందని వివరించారు. పుచ్చలపల్లి సుందరయ్య, జక్కా వెంకయ్య వంటి ఎంతో మంది కమ్యూనిస్టు నాయకులను. స్వాతంత్ర్య సమర యోధులను అందించిందన్నారు. ఇటువంటి గడ్డపై సుదీర్ఘకాలం తరువాత తిరిగి మహాసభ నిర్వహించడం అభినందనీయమన్నారు. నేడు కార్మికులు, కర్షకులు, పేదలు, మధ్యతరగతి ప్రజానీకానికి అండగా నిలబడి, వారి సమస్యల పరిష్కారానికి పోరాడుతున్నది సిపిఎం ఒక్కటేనని అన్నారు. పాలకపార్టీలు ప్రజల సంపద, సహజ వనరులు కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న తరుణంలో ప్రజలను చైతన్య పర్చాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి మతోన్మాద కుట్రలను తిప్పికొట్టడం ద్వారా ప్రజలకు అండగా నిలబడాలన్నారు.

బాబ్రీ మసీదు కూల్చివేత సమయంలో మత సామరస్యాన్ని పరిరక్షించేందుకు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో నాలుగు ప్రాంతాల నుంచి సిపిఎం పాదయాత్ర నిర్వహించిందని గుర్తుచేశారు. మహిళా సాధికారతకు బాటలు వేసిన పొదుపు ఉద్యమం ఇక్కడి నుంచే ప్రారంభమైందన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ ప్రేరణతో డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి నెల్లూరులో స్థాపించిన ప్రజావైద్యశాల దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇటువంటి ప్రజా ఉద్యమాలు, సామాజిక సేవ 1950లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 41 అసెంబ్లీ స్థానాల్లో కమ్యూనిస్టులకు ప్రజలు అవకాశం కల్పించారని, అందులో ఆరు స్థానాలు ఉమ్మడి నెల్లూరు జిల్లా నుంచే ఉన్నాయని గుర్తుచేశారు. ఓ వైపు నిరుద్యోగం, మరోవైపు ధరలు ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీయడంతోపాటు దోపిడీ శక్తులకు అడ్డుకట్ట వేసే విధంగా ఈ మహాసభ ప్రణాళికలు రూపొందించాలని ఆయన ఆకాంక్షించారు.

క్షేత్రస్థాయి కృషి-క్షేత్రస్థాయి నాయకత్వం

- పని ఒరవడి, నిర్మాణ కృషిలో మార్పులు
- సిపిఎం రాష్ట్ర మహాసభలో రాజకీయ నిర్మాణ నివేదిక ప్రతిపాదన

ప్రజాశక్తి - కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్(నెల్లూరు)

రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పార్టీ స్వతంత్రంగానూ, వామపక్ష, ప్రజాతంత్ర శక్తులతో ఉమ్మడిగానూ గత మూడేళ్లలో అనేక పోరాటాలు నిర్వహించినట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు వివరించారు. శుక్రవారం నెల్లూరులోని కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్‌లో ప్రారంభమైన సిపిఎం రాష్ట్ర 27 వ మహాసభలో రాజకీయ నిర్మాణ నివేదికను ఆయన ప్రవేశపెట్టారు. "క్షేత్రస్థాయి కృషి- క్షేత్రస్థాయి నాయకత్వం" నినాదంతో పని ఒరవడిని మార్చుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్త ఆందోళనలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులు, ఉద్యోగులు, వివిధ తరగతుల ప్రజలు చేసిన పోరాటాలకు సంఘీభావ ఉద్యమాలు చేపట్టామని వివరించారు. గిరిజన ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైనా, పోలవరం ప్రాజెక్టు పనుల విషయానికే పరిమితమై నిర్వాసితులకు పరిహారం, ఇతర సమస్యలను ప్రస్తావించని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపైనా వివిధ రూపాల్లో ఆందోళనలు, ధర్నాలు, పాదయాత్రల ద్వారా గల్లీ నుండి ఢిల్లీ దాకా చర్చ పెట్టడం వల్లే ఇటీవల నిర్వాసితులకు పరిహారం ప్రకటించారని, అయితే ఇది సంతృప్తికరంగా లేదని చెప్పారు. జీవో నెంబరు 3 పునరుద్ధరణకు, గిరిజనులకు ప్రత్యేక డిఎస్‌సి కోసం ఏజెన్సీ బంద్ జయప్రదంగా నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం ప్రత్యక్ష ఆందోళనలతో పాటు విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికుల సమ్మె, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆందోళనలకు పార్టీ తరపున సంఘీభావం తెలిపినట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ....కార్మిక సంఘాల ఆందోళనలను సమన్వయపరిచి ఈ కాలంలో ఉమ్మడిగానూ, విడిగా పోరాటాలు నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ప్రజారక్షణ భేరి ర్యాలీ, బహిరంగసభలకు, స్థానిక సమస్యలపై జనం కోసం సిపిఎం...కార్యక్రమాలకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు.

వైసిపి మూడు రాజధానుల పేరిట గందరగోళం, అమరావతి ప్రాంత రైతుల గోడును పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడంపైనా పార్టీ ఆందోళన చేసినట్లు చెప్పారు. అమరావతి ఏకైక రాజధాని.. ప్రజారాజధానిగా ఉండాలన్నది సిపిఎం విధానమని చెప్పారు. టిడిపి కూటమి ఇచ్చిన అనేక వాగ్దానాలు అమలు చేస్తుందని ప్రజలు భావించారనీ, కానీ ఆరేడు నెలలు గడిచినా తొలి సంతకం చేసిన డిఎస్‌సికే దిక్కులేకుండా పోయిందనీ చెప్పారు. జనసేన ఎన్నికల ముందు కంటే ఇప్పుడు బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని మరింత ముందుకు తీసుకెళ్తుతోందన్నారు.

బిజెపిని ఒంటరిపాటు చేయాలన్న సిపిఎం 23వ అఖిల భారత మహాసభల నిర్ణయాన్ని రాష్ట్రంలో అమలు చేయడానికి కృషి జరిగిందని, అయితే రాష్ట్రంలో టిడిపి-జనసేన పార్టీలు... బిజెపితో అంటకాగడం, వైసిపి రాజీ వైఖరి అవలంభించాయని, ఇప్పటికీ అదే పరిస్థితి కొనసాగుతోందని వివరించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ప్యాకేజీ రావడం కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీల విజయమేనన్నారు.

అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు, స్టీల్‌ప్లాంట్ కార్మికుల పోరాటాల నేపథ్యంలో రాజకీయ కృషిని పెంచుకోవాల్సి ఉందని చెప్పారు. విజయవాడ వరదల సమయంలో పార్టీ, ప్రజాసంఘాల కృషి విశేషంగా ఉందని చెప్పారు. స్థానిక సమస్యలపై నిరాటంకంగా, నికరంగా కృషి చేయాలని చెప్పారు.

రాబోయే కాలంలో స్థానిక సమస్యలపై కృషి పెరగాల్సి ఉందని, దీనిపై రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకత్వం చొరవ తీసుకోవాల్సి ఉందని వివరించారు. పార్టీ స్వతంత్ర శక్తిని పెంచుకుంటూ వామపక్ష ప్రజాతంత్ర శక్తుల బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కార్యదర్శి నివేదిక ప్రవేశపెడుతున్న వి శ్రీనివాసరావు

ఉత్తేజంగా .. ఉత్సాహంగా ...

- సిపిఎం రాష్ట్ర మహాసభలు ప్రారంభం
- పతాకావిష్కరణ చేసిన పి.మధు
- జాతా జెండాలను స్వీకరించిన నాయకులు

పతాకాన్ని స్వీకరిస్తున్న బివి రాఘవులు

ప్రజాశక్తి - కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్

అరుణ పతాకాల రెపరెపలు, సంకల్ప నినాదాల హోరు మధ్య సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు శనివారం ఉదయం నెల్లూరులోని కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ (అనిల్ గార్డెన్స్)లో ఉత్తేజకరంగా ప్రారంభమయ్యాయి. మహాసభల వేదిక వద్ద ఏర్పాటు చేసిన అమర వీరుల స్థూపం వద్ద పార్టీ నాయకులు, రాష్ట్రం నలుమూలల నుంచీ వచ్చిన ప్రతినిధులు, పరిశీలకులు, ప్రత్యేక ఆహ్వానితులు బారులు తీరి, అరుణ పతాకకు జేజేలు పలికారు. వివిధ ప్రధాన సమస్యల పరిష్కారాన్ని కోరుతూ, ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ఐదు ప్రచార జాతాలు అత్యంత స్ఫూర్తిదాయక వాతావరణంలో సభా ప్రాంగణానికి చేరుకున్నాయి. ఒక్కో జాతా ఉద్దేశాన్ని, వాటిలో పాల్గొన్న ప్రతినిధులను పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ పరిచయం చేశారు. విశాఖ జిల్లా కూర్మన్నపాలెం నుంచి విశాఖ స్టీల్‌ప్లాంటు పరిరక్షణ జాతా; అల్లూరి జిల్లా కూనవరం నుంచి పోలవరం జాతా; గుంటూరు జిల్లా తాడేపల్లి నుంచి రాజధాని జాతా; నంద్యాల నుంచి సెకి ఒప్పందాల రద్దు జాతా; జమ్మల మడుగు నుంచి కడప ఉక్కు నిర్మాణ జాతా నినాదాలను మార్మోగిస్తూ వచ్చి, ప్రతినిధుల జేజేలను అందుకున్నాయి. ఆయా జాతాల డిమాండ్లతో కూడిన నినాదాలతో సభా ప్రాంగణం ప్రతిధ్వనించింది. ప్రజల ఆకాంక్షలను గైకొని వచ్చిన జాతా జెండాలను పార్టీ నాయకులు ఎంఎం బేబి, బివి రాఘవులు, పి.మధు, ఎంఎ గఫూర్, బి.వెంకట్ స్వీకరించారు. మహాసభల నేపథ్యం, జాతాలు ప్రజల్లో చేసిన ప్రచారం గురించి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు వివరించారు.

మహాసభల ప్రారంభ సూచికగా అరుణ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.మధు ఆవిష్కరించారు. ఎర్రకాంతులు చిందిస్తూ ఎగిరిన పతాకానికి ప్రతినిధులు రెడ్ సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా వదిలిన ఎర్ర బెలూన్లు పెద్ద సంఖ్యలో ఆకాశంలోకి ఎగురుతూ, మహాసభల ప్రారంభ సంరంభాన్ని నెల్లూరు నగరం నలుమూలలకూ మోసుకుపోయాయి. పతాకావిష్కరణ సమయంలో విరజిమ్మిన ఎర్రకాంతుల కాగితాలు ప్రాంగణాన్ని, ఎగురుతున్న పతాక నేపథ్యాన్ని అరుణారుణం చేశాయి. సంఘటితతత్వానికి, సమరస్ఫూర్తికి చిహ్నంగా రూపొందించిన అమర వీరుల స్థూపం చూపరులకు ఉత్తేజాన్ని నింపేదిగా ఉంది. దాని వెనుక 27వ మహాసభలకు గుర్తుగా 27 పెద్ద ఎర్రజెండాలను అమర్చారు. ప్రజానాట్యమండలి కళాకారుల ఎర్రజెండా పాటలతో ఆరంభ సన్నివేశం ఆద్యంతమూ ఉత్సాహకరంగా సాగింది. 'జెండా .. ఎర్రని జెండా ... వీరుల జెండా', 'వీరులారా పోరు బిడ్డలారా', 'విధానాలు నికరం ఆశయాల శిఖరం' అంటూ సాగిన గీతాలు అరుణపతాక ఔన్నత్యాన్ని, ఆశయబలాన్ని చాటి చెప్పాయి. కళాకారులు ఉత్తేజకర గీతాలాపన చేస్తుండగా, మహాసభ ప్రతినిధులు వరుసల వారీగా ఒక్కొక్కరు అమర వీరులకు నివాళ్లు అర్పిస్తూ, మహాసభల ప్రాంగణంలోకి అడుగుపెట్టారు.

విశాఖ ఉక్కు జాత కాగడాన్ని అందుకుంటున్న ఎంఎం బేబి

ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిని ఎదుర్కొనేది కమ్యూనిస్టులే

- సిపిఎం 27వ మహాసభ సౌహార్ద్ర సందేశంలో కె.రామకృష్ణ

ప్రజాశక్తి- కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ (నెల్లూరు)

దేశంలో విభజన రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న ఆర్‌ఎస్‌ఎస్ బిజెపిని రాజకీయంగా, సైద్ధాంతికంగా ఎదుర్కొనే శక్తి కమ్యూనిస్టులకే ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. నెల్లూరులో సీతారాం ఏచూరినగర్(అనిల్‌గార్డెన్స్)లో శనివారం ప్రారంభమైన సిపిఎం 27వ మహాసభలో ఆయన సౌహార్ద్ర సందేశం ఇచ్చారు. దేశంలో కమ్యూనిస్టుల మధ్య రాజకీయ అంశాల విషయంలో తేడాలు ఉన్నాయని, సిపిఐ, సిపిఎం రెండూ మార్క్సిజం, లెనినిజంపై ఆధారపడి పనిచేస్తున్నాయని తెలిపారు. ఇప్పటి వరకూ దేశంలోనూ, రాష్ట్రంలోనూ రాజకీయ ఆందోళనల్లో కలిసికట్టుగా ముందుకు వెళుతున్నామని చెప్పారు. దశాబ్దకాలంగా అధికారంలో ఉన్న ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి ప్రభుత్వం భవిష్యత్‌లో అధికారంలోకి రాకూడదని, దీనికోసం కమ్యూనిస్టులు కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. 11 ఏళ్లలో దేశంలో అభివృద్ధి పనులేమీ చేయకపోయినా మత ప్రాతిపదికన సమాజాన్ని చీల్చారని అన్నారు. కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని విమర్శించారు. పదేళ్లలో రాష్ట్రంలో ఏ ఒక్క సమస్యా పరిష్కారం కాలేదని, దానికి వంతపాడుతున్న పార్టీలు కూడా వాటి గురించి మాట్లాడటం లేదని తెలిపారు. గత ఐదేళ్లు అధికారంలో ఉన్న జగన్ జనాన్ని కలవలేదని, ఆయన కార్యాలయానికి కూడా ఎవరినీ రానీయలేదని అన్నారు. దీంతో ప్రజలు ఎన్నికల్లో ఆయనకు తగిన బుద్ధిచెప్పారని తెలిపారు. ఇటీవల రాష్ట్రానికి వచ్చిన మోడీ మూడు లక్షల కోట్లు ఇచ్చామని చెబుతున్నారని, ఎక్కడ ఇచ్చారో ఎవరికి ఇచ్చారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. నిజంగా కేంద్రం నిధులు ఇచ్చి ఉంటే అప్పులు ఎందుకు చేశారో అదన్నా చెప్పాలని టిడిపిని ప్రశ్నించారు. స్టీలు ప్లాంటు విషయంలోనూ కేంద్రం స్పష్టత ఇవ్వలేదని పేర్కొన్నారు.

సౌహార్ద్ర సందేశం ఇస్తున్న కె.రామకృష్ణ

మతతత్వ విభజన రాజకీయాలను ఎండగట్టారు

- ఏచూరికి 27వ మహాసభ ఘన నివాళులు
- అమరులకు విప్లవ జోహార్లు
- సంతాప తీర్మానం ఆమోదించిన సిపిఎం రాష్ట్ర మహాసభ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ (నెల్లూరు)

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ సందర్భంగా విప్లవోద్యమంలో అమరులైనవారికి, ముఖ్యంగా సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి మహాసభ ఘన నివాళులర్పించింది. ఇటీవల మరణించిన ప్రముఖులకు సంతాప సూచకంగా ప్రతినిధులు, ఆహ్వానితులు, నగర ప్రముఖులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. మహాసభ ప్రారంభానికి ముందు సంతాప తీర్మానాన్ని రాష్ట్ర కార్యదర్శివర్గ వి.వెంకటేశ్వర్లు ప్రవేశపెట్టారు. అంతర్జాతీయ నాయకులు వియత్నాం కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి ఎన్‌గుయోన్ ఫూట్రాంగ్, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా మాజీ అధ్యక్షులు జియాంగ్ జెమిన్, చైనా మాజీ ప్రధాని లీ కెకియాంగ్, కొలంబియా కమ్యూనిస్టు నాయకులు ఎలిజిబెత్‌లకు మహాసభ నివాళులర్పించింది.

విప్లవ రాజకీయాల అధ్యయనం ఏచూరి సొంతం

పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ గత ఏడాది సెప్టెంబరు 12న కన్నుమూసిన సీతారాం ఏచూరి వామపక్ష ఉద్యమానికి వేగుచుక్కలా నిలిచారన్నారు. 1974లో సిపిఎం సభ్యత్వం స్వీకరించిన ఏచూరి జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో చదువుతూ విద్యార్థి సంఘానికి మూడుసార్లు అధ్యక్షులుగా ఎన్నికయ్యారని తెలిపారు. అనంతరం పార్టీ కేంద్ర కమిటీ, కేంద్ర కార్యదర్శివర్గ సభ్యునిగా, పొలిట్‌బ్యూరో సభ్యులుగా, ప్రధాన కార్యదర్శిగా ఎదిగారని పేర్కొన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరుతెచ్చుకున్న ఏచూరి రాజకీయాల అధ్యయనంలోనూ, ఆచరణలో నిబద్ధత, ఆశయంపై అంకితభావం కలిగి ఉన్నారని పేర్కొన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతాన్ని దేశ పరిస్థితులకు అన్వయించడంలో అనేక సంక్లిష్టతలను అధిగమించడంలో ఆయన కనబరిచిన పరిణితి ఎంతో విలువైందని పేర్కొన్నారు. యునైటెడ్‌ఫ్రంట్, యుపిఎ ప్రభుత్వాల ఏర్పాటులో పార్టీ తరుపున ఆయన కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఇండియా బ్లాక్ ఏర్పాటులోనూ ఆయన కృషి కీలకమని, లౌకిక ప్రజాస్వామిక పార్టీలను ఏకం చేయడంలో అహర్నిశలూ కృషి చేశారని వివరించారు. రాజ్యసభ సభ్యుడిగా అనేక విషయాలపై లోతైన చర్చలు చేయడంతోపాటు మతతత్వ విభజన రాజకీయాలను ఎండగట్టడంలో అద్వితీయమైన పాత్ర పోషించారని అన్నారు. ఎన్నో ముఖ్యమైన అంశాలపై రచనలు చేశారని, సిపిఎం జాతీయ నాయకుడిగా దేశ విదేశాల కమ్యూనిస్టు పార్టీలతో ఆయన చేసిన చర్చలు, స్నేహ సంబంధాలు నెలకొల్పడంలో కృషి మరువలేదని తెలిపారు. ఈ సమయంలో ఏచూరి మరణం సిపిఎంతోపాటు వామపక్ష ఉద్యమానికి తీరనిలోటని పేర్కొన్నారు. ఆయన నడిచిన మార్గంలో నిబద్ధతతో ఆశయానికి అంకితమవడమే మనం ఆయనకు అర్పించే నివాళని 27 మహాసభ విప్లవ జోహార్లు అర్పించింది.

అమరుల ఆశయ స్ఫూర్తితో మరిన్ని పోరాటాలు

కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో అమరులైన అనేక మంది ఉద్యమ నేతలకు మహాసభ నివాళులర్పించింది. తెలంగాణా సాయుధ పోరాట యోధులు, కేంద్రకమిటీ సభ్యులు, మహిళా ఉద్యమ నిర్మాత మల్లు స్వరాజ్యానికి నివాళులర్పించారు. రుద్రరాజు సత్యనారాయణ, బెంగాల్ మాజీ సిఎం బుద్ధదేవ్ బట్టాచార్య, కేరళ నాయకులు కొడియేరి బాలకృష్ణన్, తమిళనాడు మాజీ కార్యదర్శి ఎన్.శంకరయ్య, సిపిఎం పార్లమెంటరీ పార్టీ నాయకులు బాసుదేవ్ ఆచార్య, ఎమ్.తివారి, ఎంసి జోసెఫిన్, మృదుల్‌డే, సిరాల్కర్, సారంగధర్ పాస్వాన్, ఎంఎం లారెన్స్, మదన్‌ఘోష్‌కు నివాళులర్పించారు. కనయ్‌బెనర్జీ, శివాజీ పట్నాయక్, సునీత్ చోప్రా, కెఎన్ రాజన్, జతిన్ సోరెన్, నారాయణ్ రోపిణి, బయ్యారెడ్డి, ఐజాజ్ అహ్మద్, అభిజిత్‌సేన్, పీకె నారాయణ్, కుంచిరామన్, సుదేందు బెనర్జీ, కె.మజుందార్, జికె శుక్లా, ప్రదీప్‌సింగ్, వి.కె.రామకృష్ణ, వాసుదేవనాయర్‌కు నివాళులర్పించారు. కేరళలో నిరుద్యోగ సమస్యలపై పోరాడి కాంగ్రెస్ గూండాలు, పోలీసుల దాడులకు గురై 30 సంవత్సరాలపాటు బెడ్‌మీదేఉండి చివరిదాకా కమ్యూనిస్టుగా నిలిచిన కూతుపరంబ యోధుడు పుష్పన్‌కు ఘన నివాళులర్పించారు. మతోన్మాదులు, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ గూండాలు, సంఘ విద్రోహ శక్తుల అమానుష హత్యాకాండలో అసువులు బాసిన అరుణతారలకు నివాళులర్పించారు. వారిలో త్రిపురకు చెందిన బెనూ బిశ్వాస్, ఘోస్వామి బాదల్‌షేల్, దిలీప్ శక్తిదాస్, షాహిద్‌మియా, కృష్ణపాద్ తుడూ, కేరళ విద్యార్థి నేత ధీరజ్, యువ నాయకులు కొరాంబిల్ హరిదాస్, షాజహాన్, రాజస్థాన్ విద్యార్థి నేత రాకేష్ ఝుర్ఝూరియా, బీహార్‌కు చెందిన రాజేష్ హంస్దాకు, అగ్నిపథ్ పోరాటంలో చనిపోయిన రాకేష్‌కు జోహార్లు అర్పించారు.

రాష్ట్ర ఉద్యమ వీరులకు జోహార్లు

26వ మహాసభ నుండి 27వ మహాసభ వరకూ రాష్ట్రంలో అమరులైన పలువురికి మహాసభ జోహార్లు అర్పించింది. ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ షేక్ సాబ్జి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డి, గోదావరి జిల్లాలకు చెందిన వలవల శ్రీరామమూర్తి, బి. రాజారావు, బి.రాజులోవ, వాసంశెట్టి వెంకట్రావు, కుడిపూడి రాఘవమ్మ, వసంతకుమార్, పల్నాటి సూర్యప్రకాష్, నెల్లూరు జిల్లాకు చెందిన జెడ్డా మస్తానయ్య, ఉండ్రాల మాలకొండయ్య, ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన ఎం.ప్రభాకర్, మురాల రాజేష్, ఆర్.కోటేశ్వరరావు, ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన వల్లభనేని సాంబశివరావుకు మహాసభ ఘన నివాళులర్పించింది.

విశాఖపట్నం జిల్లాకు చెందిన ఆర్‌పిరాజు, అనకాపల్లి జిల్లాకు చెందిన ఎ.బాలకృష్ణ, మళ్ల సత్యనారాయణ, సత్తిబాబు, కర్నూలు జిల్లాకు చెందిన ఎస్.సోమన్న, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీకాకుళం జిల్లాకు చెందిన బమ్మిడి శ్రీరాములు, కొల్లి సత్యం మాస్టారు, విజికెమూర్తి, ఎఎస్‌ఆర్ రంపచోడవరం జిల్లాకు చెందిన పూనెం సత్యనారాయణ, అనంతపురం జిల్లాకు చెందిన ముష్కిన్, శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన పోలా రామాంజనేయులుతోపాటు పర్సా భారతి, నండూరి సుమిత్రకు నివాళులర్పించారు. తెలంగాణాకు చెందిన లక్ష్మీదేవమ్మ, తెలంగాణా పోరాట నాయకులు భూక్యానాయక్, సిపిఐ అఖిల భారత నాయకులు అతుల్‌కుమార్‌ఆంజన్, ప్రజాగాయకులు గద్దర్, మాజీ ఎంపి సెల్వరాజ్, ఢిల్లీ యూనివర్శిటీ మాజీ ప్రొఫెసర్, పౌరహక్కుల నేత సాయిబాబుకు నివాళులర్పించారు.

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, స్వామినాథన్, రామోజీరావు, ఆరుద్ర సతీమణి రామలక్ష్మి, రచయిత్రి వేములపల్లి సత్యవతి, శ్యామలాంబ, ఇలాభట్, కేతు విశ్వనాథరెడ్డి, లతా మంగేష్కర్, జాకీర్ హుస్సేన్, శ్యాంబెనగల్, సినీ తారలు కృష్ణ, జమున, కైకాల సత్యనారాయణ మహాసభ నివాళులర్పించింది.

వీరితోపాటు ఇటీవల కాలంలో చనిపోయిన పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, ఢిల్లీ రైతాంగ పోరాటంలోనూ, కార్మిక, అంగన్‌వాడీ ఉద్యమంలో అశువులు బాసిన, సామ్రాజ్యవాదుల నాయకత్వంలో ఇజ్రాయిల్ యుద్ధంలో మరణించిన పాలస్తీనా ప్రజలకు, ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాల్లో మరణించిన వారందరికీ 27వ మహాసభ సంతాపాన్ని ప్రకటించింది.

అమర వీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న శ్రేణులు

తీర్మానానికి ఆమోదం తెలుపుతున్న ప్రతినిధులు

రాష్ట్రానికి మరోసారి ద్రోహం

- బడ్జెట్‌పై నిరసనలకు సిపిఎం పిలుపు
- రాష్ట్ర మహాసభ తీర్మానం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ (నెల్లూరు)

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో మరోసారి రాష్ట్రానికి ద్రోహం చేసిందని సిపిఎం విమర్శించింది. ఆ ద్రోహానికి వ్యతిరేకంగా నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు నెల్లూరులోని సీతారాం ఏచూరి నగర్‌లో జరుగుతున్న ఆ పార్టీ 27వ రాష్ట్ర మహాసభ తీర్మానం చేసింది. విభజన చట్టం ప్రకారం వచ్చిన ఏ జాతీయ విద్యాసంస్థకూ కేటాయింపులు చేయలేదని, విశాఖ రైల్వే జోన్, ఎన్‌ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటి, ఐఐఎస్ఇఆర్, గిరిజన, సెంట్రల్ యూనివర్సిటీలకు, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్‌ప్లాంట్, వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, వెనుకబడిన జిల్లాల నిధులు, రాజధాని నిర్మాణానికి నిధుల గురించి ఊసేలేదని తెలిపింది. రాజధాని నిర్మాణానికి గతంలో ప్రకటించిన ప్రపంచ బ్యాంక్ రుణాన్నే పదేపదే ప్రస్తావించారే తప్ప కొత్తగా కేటాయింపు లేదని విమర్శించింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులను కూడా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, దీనిపై

బడ్జెట్‌పై తీర్మానాన్ని ప్రవేశపెట్టి, మాట్లాడుతున్న బి తులసిదాస్

ముఖ్యమంత్రి స్పందించాలని డిమాండ్ చేసింది. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అన్ని పార్టీల ఎంపిలు కేంద్రాన్ని నిలదీయాలని కోరింది. అయితే మరోవైపు వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు గతేడాది రూ.8,622 కోట్లు కేటాయిస్తే ప్రస్తుత బడ్జెట్‌లో రూ.3,295 కోట్లు కేటాయించిందని పేర్కొంది. అంటే గతేడాది కంటే బడ్జెట్‌లో రూ.5,327 కోట్లను తగ్గించిందని తెలిపింది. అర్భాటంగా ప్రకటించిన రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రస్తావన లేదని వెల్లడించింది. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల గురించి మాట్లాడకపోవడం మోసం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేసింది. విభజన హామీల్లో భాగంగా ఉన్న కడప ఉక్కు ఫ్యాక్టరీ ప్రస్తావనా లేదని తెలిపింది. ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రాన్ని ఈ బడ్జెట్ గాలికొదిలేసిందని విమర్శించింది. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది రూ.5,512.50 కోట్లు కేటాయిస్తే ఈసారి రూ.5,936 కోట్లు కేటాయించిందని పేర్కొంది. అయితే పునరావాసం, పరిహారం ప్యాకేజ్ గురించి స్పందించలేదని వెల్లడించింది. రూ.55 వేలకోట్ల తాజా అంచనాలకు రూ.33 వేలకోట్లు తగ్గిందని తెలిపింది. నిర్వాసితులకు కోత విధించడానికి ప్రభుత్వం సిద్ధపడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ద్రోహంపై ప్రజలు నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చింది.

ప్రతినిధుల రెడ్ సెల్యూట్

మతోన్మాద బిజెపిని ఎదుర్కొందాం

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్పొరేట్ అనుకూల విధానాలపై ఉద్యమాలు ఉధృతం
- సిపిఎం మహాసభలో రాష్ట్ర పరిస్థితిపై తీర్మానం ఏకగ్రీవ ఆమోదం

ప్రజాశక్తి - కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ (నెల్లూరు)

దేశంలో బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్పొరేట్ అనుకూల విధానాలపై సాగుతున్న ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని సిపిఎం రాష్ట్ర మహాసభ పిలుపునిచ్చింది. ప్రజా సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలు చేపట్టాలని నినదించింది. సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ నెల్లూరులో శనివారం అత్యంత ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రవేశ పెట్టిన రాష్ట్ర పరిస్థితిపై తీర్మానాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. పదేళ్లుగా రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపితో రాష్ట్రంలోని టిడిపి, జనసేన పార్టీలు అధికారం కోసం జత కట్టాయని పేర్కొన్నారు. ఓపక్క మతోన్మాద విధానాలతోపాటు కార్పొరేట్ అనుకూల విధానాలను రాష్ట్రంలో వేగవంతం చేస్తున్నారని విమర్శించారు.

రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయం కోసం పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని మహాసభ పిలుపునిచ్చింది. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు దాటినా ప్రత్యేక హోదా ఇవ్వలేదని, అందుకే రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం లేదని అన్నారు. పెట్టుబడుల కోసం చేతులు చాచే బదులు కేంద్రాన్ని నిలదీసి ప్రత్యేక హోదా తెచ్చుకుంటే పెట్టుబడిదారులు రాష్ట్రాన్ని వెతుక్కుంటూ వచ్చేవారని అన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించకపోగా, ప్రభుత్వ రంగంలోని విశాఖ ఉక్కును విక్రయించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. అందులోని కార్మికులు, రాష్ట్ర ప్రజానీకం పోరాటం వల్లే ప్యాకేజీ ప్రకటించినప్పటికీ, ప్రయివేటీకరణ ఆలోచన విరమించుకోలేదన్నారు. గత బడ్జెట్ సమావేశంలో ఉత్తరాంధ్ర, రాయలసీమ, ప్రకాశం జిల్లాలను వెనుకబడిన ప్రాంతాలుగా పేర్కొన్నప్పటికీ ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. మరోవైపు కేంద్రం అమలు చేస్తున్న ఆర్థిక విధానాల వల్ల రాష్ట్ర ప్రజానీకంపై మోయలేని భారాలు పడ్డాయన్నారు. ప్రభుత్వ ఆస్తులను నగదీకరణ పేరిట బడా కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెడుతున్నారని విమర్శించారు. పదేళ్ల మోడీ పాలనలో అవినీతి, అధిక ధరలు, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నికల హామీలు (సూపర్ సిక్స్) అమలు చేయకుండా, ప్రజల దృష్టి మళ్లించేందుకు చంద్రబాబు ప్రభుత్వం విజన్ -2047 అంటూ కొత్త పల్లవి అందుకుందని విమర్శించారు. గతంలో ప్రకటించిన విజన్-2020 ఎంత వరకు వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం చెబుతున్న వికసిత్ భారత్‌లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్-2047 పేరిట ప్రజల సంపదను, వనరులను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు పథకం రూపొందించిందని, ఈ విజన్ ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ చెప్పే సరళీకరణ విధానాలను మరింత వేగవంతం చేసేదేనని అన్నారు. ఈ విధానాల అమలులో మోడీ, చంద్రబాబు, జగన్ ఒక్కటేనని రుజువైందని అన్నారు. ప్రజలపై తీవ్రమైన భారాలు మోపే విద్యుత్ సంస్కరణలను విడనాడాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాలను కార్పొరేట్లకు అప్పగించాలనే వ్యూహంతో 1/70 చట్టాన్ని సవరించాలనే దుర్మార్గమైన ఆలోచన ప్రభుత్వం విరమించుకోకపోతే ప్రతిఘటన తప్పదన్నారు. అమరావతిలో రాజధానిని నిర్మించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, దీంతోపాటు పోలవరం సహా అన్ని ప్రాంతాల్లో సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు ఏర్పాటు చేయాలని మహాసభ డిమాండ్ చేసింది. ఉద్యమాలపై నిర్బంధాలను మానుకుని, అక్రమ కేసులను ఎత్తివేయాలని, లేదంటే గత వైసిపికి పట్టిన గతే కూటమికీ పడుతుందని హెచ్చరించింది.

రాష్ట్రంలోనూ బిజెపి మత విద్వేషాలను రెచ్చగొడుతోందని, ఇందుకోసం ఆ పార్టీకి చెందిన ఆర్‌ఎస్‌ఎస్, దాని విభాగమైన విహెచ్‌పి తదితర సంస్థలు పథకం ప్రకారం విస్తరిస్తున్నాయన్నారు. ఆలయాలను రాజకీయ కేంద్రాలుగా మార్చి, వాటిపై పెత్తనం చెలాయించేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని అన్నారు. ముస్లింలు, క్రిస్టియన్లకు వ్యతిరేకంగా హిందువుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాయన్నారు. తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వివాదం, ఇటీవల జరిగిన తొక్కిసలాట వంటి పరిణామాలను ఆసరాగా చేసుకుని టిటిడిని తన పరిధిలోకి తీసుకునేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందన్నారు. ఇటీవల విజయవాడ సమీపంలో వారు నిర్వహించిన సభ మత విద్వేషాలవ్యాప్తికి సూచికగా చెప్పుకోవచ్చన్నారు. ఈ తరహా మత ప్రమాదాలను ఎదుర్కొని, మత సామరస్యాన్ని పరిరక్షించేందుకు లౌకిక, ప్రజాతంత్రశక్తులను కూడగట్టి పోరాడతామన్నారు.

మహాసభ ఆమోదించిన ఈ తీర్మానంలో 22 డిమాండ్లు పొందుపర్చారు. ప్రధానంగా పోలవరం ప్రాజెక్టుకు, నిర్వాసితుల పునరావాసానికి నిధులివ్వాలని, కడప స్టీల్‌ప్లాంట్ స్థాపించాలని, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆలోచన విరమించాలని, సొంతగనులు కేటాయించి సెయిల్‌లో కలపాలని, పేదలందరికీ ఇళ్లు, ఇళ్లపట్టాల మంజూరు చేయాలని, అసంఘటితరంగ కార్మికులకు వేజ్‌బోర్డు, స్కీమ్ వర్కర్లకు వేతనాల పెంపు, నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు, సిపిఎస్ రద్దు, పిఆర్‌సి అమలు, బకాయిల చెల్లింపు, ఏడాదిలో 200 రోజులు ఉపాధి పనులు చూపి రూ.600 తగ్గకుండా వేతనం, నిత్యావసరాల ధరలు, విద్యుత్ ఛార్జీలు, ఆస్తి, చెత్తపన్ను తగ్గింపు, పంటలకు గిట్టుబాటు ధరలు, మార్కెటింగ్ సదుపాయం, ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో ఖాళీ పోస్టుల భర్తీ, దళితులపై దాడులు అరికట్టడం, అత్యాచారాలు నిరోధించడం, పోడు భూములకు పట్టాలు మంజూరు, మైనార్టీలకు రక్షణ తదితర డిమాండ్లు ఉన్నాయి.

కేంద్రం పట్ల టిడిపి, జనసేన వైఖరి మారాలి

(మొదటిపేజీ తరువాయి)

అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతోంది....

సహజసిద్ధ లక్షణం

ఆర్థిక సర్వేలో గణాంకాలతో ఎంతగా అభివృద్ధి, జిడిపిలపై ఎక్కువ చేసి చూపినా రేఖామాత్రంగానైనా కొన్ని వాస్తవాలు వెల్లడయ్యాయని ఎంఎ బేబి గుర్తు చేశారు... ఉద్యోగులకు పని గంటలు పెంచితే వారు మానసికంగా ఇబ్బంది పడతారని, పనిగంటలు పెంచాలన్న కార్పొరేట్ల ప్రతిపాదనలపై హెచ్చరించింది. డాలర్‌తో మారకంలో రూపాయి విలువ దిగజారడంతో పెట్టుబడులు దేశం నుంచి తరలిపోతున్నాయని సర్వే పేర్కొంది. మోడీ 2014లో డాలర్‌తో మారకాన్ని 40 రూపాయల వద్ద ఉంచుతామనగా, ప్రస్తుతం అది రెట్టింపయింది. పెట్టుబడిదారీ విధానంలో ఆర్థిక సంక్షోభం సహజసిద్ధంగా ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా పరిస్థితి ఇలాగే ఉంది... అని పేర్కొన్నారు. ప్రపంచంలో మితవాద శక్తులు కొన్ని దేశాల్లో అధికారంలోకి రాగా ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లోని కొన్ని దేశాల్లో వామపక్ష, అభ్యుదయ పార్టీలు అధికారంలోకొచ్చాయని వివరించారు. ఏప్రిల్‌లో జరిగే పార్టీ అఖిల భారత మహాసభకు రాష్ట్ర మహాసభ సన్నాహకమన్నారు. ఉద్యమం బలహీనపడిందని గుర్తించామని, పరిస్థితిని అధిగమించి కొత్త సమస్యల పరిష్కారానికి ప్రజలదగ్గరకెళ్లి తెలుసుకొని, బిజెపి మతతత్వ, కార్పొరేట్ విధానాలను ఎదుర్కొనే కార్యాచరణ రూపకల్పనపై మహాసభలో చర్చిస్తామన్నారు. ఒక్క కమ్యూనిస్టు పార్టీలోనే శాఖ నుంచి కేంద్ర కమిటీ వరకు రాజకీయ తీర్మానం, ఎత్తుగడల పంథాపై చర్చ జరుగుతుందని తెలిపారు.

పోరాటాల నేల

తెలుగు నేలకు కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర ఉందన్నారు. ఇక్కడ జరిగిన వీర తెలంగాణ రైతాంగ పోరాటం దేశానికి ఉత్తేజాన్నిచ్చిందన్నారు. కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య నెల్లూరు ప్రాంతం వారేనని, ఈ ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉందని చెప్పారు. మాకినేని బసవపున్నయ్య, మల్లు స్వరాజ్యం వంటి ఎందరో ఉద్యమ నిర్మాతలు తెలుగుగడ్డపై నుంచే వచ్చారని, వారందరినీ విప్లవ జోహార్లతో స్మరించుకోవాలని, వారి పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ తీసుకోవాలని బేబి అన్నారు. మహాసభ ప్రారంభ సభా వేదికపైకి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఆహ్వానితులకు స్వాగతం పలికారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు సంతాపతీర్మానం ప్రవేశపెట్టగా మహాసభ ఆమోదించింది. సభా వేదికపై సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ పుణ్యవతి, బి వెంకట్, ఆర్ అరుణ్ కుమార్, మహాసభ ఆహ్వానసంఘం గౌరవాధ్యక్షులు విఠపు బాలసుబ్రమణ్యం, అధ్యక్షులు డాక్టర్ మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్ర జాతాలకు ఘనస్వాగతం

ప్రజాశక్తి- నెల్లూరులోని సీతారాం ఏచూరి నగర్

రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన ఐదు పతాక జాతాలకు శనివారం ఉదయం సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ ఘనస్వాగతం పలికారు. తొలుత జనవరి 28న విశాఖలోని కూర్మన్నపాలెంలో ప్రారంభమైన విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణ జాతా కాగడాను విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు యు.రామస్వామి నాయకత్వంలో బి.గురప్ప, మహేష్, శ్రీనివాసరావు... సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబికి మహాసభ ప్రాంగణంలో అందజేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించరాదని, సొంత గనులు కేటాయించాలని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని నినాదాలు చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం బొజ్జరాయిగూడెం నుంచి జనవరి 29న ప్రారంభమైన పోలవరం నిర్వాసితుల పోరాట పతాక జాతాకు నాయకత్వం వహించిన సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లోతా రామారావు, ఈ బృందం సభ్యులు సుబ్బారావు.... తాజా పతాకాన్ని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులుకు అందించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలన్న

రాజధాని నిర్మాణ జాతాను అందుకుంటున్న ఎంఎ బేబి, రాఘవులు, మధు తదితరులు

కడప ఉక్కు జాతా పతాకాన్ని అందుకుంటున్న నేతలు

నినాదాలు హోరెత్తాయి. 'రాజధాని నిర్మాణం-రాష్ట్ర అభివృద్ధి' పేరుతో గుంటూరు జిల్లా తాడేపల్లిలో జనవరి 30న ప్రారంభమైన అమరావతి జాతా జెండాను గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, సభ్యులు ఎ.రవి, బి.వెంకటేశ్వర్లు... కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రాజధాని నిర్మాణానికి కేంద్రం నిధులు ఇవ్వాలని, రాజధానికి భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా చూడాలనే నినాదాలతో ప్రాంగణం మార్మోగింది. చేశారు. 'సెకీ ఒప్పందం రద్దు చేయాలని, కరెంట్ యూజర్, ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని కోరుతూ నంద్యాలలో జనవరి 30న ప్రారంభమైన జాతా జెండాను సిపిఎం నాయకులు నాగరాజు నేతృత్వంలో సిపిఎం సీనియర్ నాయకులు పి.మధుకు అందించారు. 'కడప ఉక్కు.- ఆంధ్రుల హక్కు' అంటూ జనవరి 30 నుంచి వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగు నుంచి ప్రారంభమైన జాతా పతాకాన్ని సిపిఎం నాయకులు చంద్రశేఖర్, రామన్న, అన్వేష్, చాంద్‌బాషా నేతృత్వంలో సిపిఎం అఖిల భారత నాయకులు బి.వెంకట్‌కు అందజేశారు.

అనంతరం పతాకావిష్కరణ జరిగింది. ఆ తర్వాత అమరవీరుల స్థూపం వద్ద ప్రతినిధులు జోహార్లు అర్పించారు.

Bank of India
Relationship beyond banking

విజయవాడ జోనల్ ఆఫీస్
నెం. 31-23-1ఎ, పివిఆర్ కాంప్లెక్స్, 1వ అంతస్తు, బిఎస్ఎన్ఎల్ భవన్ ప్రక్కన, చుట్టుగుంట, విజయవాడ-520004, ఆంధ్రప్రదేశ్, 0866-2467777/2467764

అమ్మకం ప్రకటన (తాకట్టు పెట్టిన బంగారు నగల వేలం)

బ్యాంకు ద్వారా పలుమార్లు తెలియజేయడం/నోటీసులు ఇచ్చినప్పటికీ బ్యాంకుకు దిగువ తెలిపిన రుణగ్రహీతలు వారి బకాయిలను తిరిగి చెల్లించలేదని, దిగువ తెలిపిన బంగారం రుణగ్రహీతలు, వారి న్యాయవారసులు, బంగారు ఆభరణాలు/నగలు/నాణేల వ్యాపారంలో ఉన్న వ్యక్తులు మరియు సాధారణ ప్రజానీకం దృష్టికి తేవడమైనది. **17.02.2025**లోగా వారి సంబంధిత బంగారు రుణ ఖాతాల (ఇప్పటి వరకు వడ్డీ మరియు అన్ని వ్యయాలు, ఛార్జీలు/ఖర్చులు కలుపుకొని) బకాయిలన్నింటిని వారు చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీత ఖర్చులతో ఇ-వేలం వెబ్‌సైట్ **http://egold.auctiontiger.net** ద్వారా **18.02.2025 మధ్యాహ్నం 12:00 నుండి సాయంత్రం 5:00 వరకు వారు తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు 'ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే మరియు పున:సంప్రదింపునకు తావులేని ప్రాతిపదికన'** బ్యాంకుచే ఇ-వేలంలో ఉంచబడతాయి. వారి ద్వారా క్లెయిం చేస్తున్న సంబంధిత రుణగ్రహీతలు లేదా వ్యక్తులకు గల ఏదేని అసౌకర్యానికి లేదా నష్టాలకు ఈ బ్యాంక్ ఎలాంటి బాధ్యత వహించదు మరియు ఇందుకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు/ఫిర్యాదులు అనుమతించబడవు. తదుపరి అవసరమైనచో ఏ కారణం తెలుపకనే పైన తెలిపిన వేలం షెడ్యూలు తేది మరియు సమయాన్ని మార్పు చేయు లేదా రద్దు చేయు హక్కు బ్యాంకు కలిగి ఉంది.

క్ర. సం	రుణగ్రహీత పేరు	రుణగ్రహీత ఖాతా	మొత్తం గరిష్ట బరువు గ్రా॥లలో	మొత్తం నికర బరువు గ్రా॥లలో	రావలసిన బకాయి మొత్తం	బ్యాంకు ఖాతా వివరములు, ఖాతా పేరు: ఇంటర్మీడియరీ ఇన్‌వర్డ్ ఔట్‌వర్డ్ రిమిటెన్స్ అకౌంట్
బ్రాంచి పేరు: ఆటోనగర్, ఫోన్ నెం & ఇ-మెయిల్ ఐడి: మొబైల్: 7730996902, E-mail: Autonagar.Visakhapatnam@bankofindia.co.in						
1	ఎల్ వెంకటేశ్వర్లు	862377610014755	56.20	50.00	రూ. 2,61,555.00	బ్రాంచి పేరు: అటోనగర్, ఖాతా నెం. 862390200000033, IFSC Code: BKID0008623
2		862377610014756	100.00	88.90	రూ. 4,64,520.00	
3		862377610014757	95.40	85.00	రూ. 4,44,642.00	
4	కొండూరు అనిల్ కుమార్	862377610012711	12.00	10.80	రూ. 48,344.00	
5	షేక్ ఖాజా	862373710002400	34.10	30.30	రూ. 1,34,663.00	
బ్రాంచి పేరు: బాపట్ల, ఫోన్ నెం & ఇ-మెయిల్ ఐడి: మొబైల్: 9652001027, E-mail: Bapatla.Visakhapatnam@bankofindia.co.in						
6	బ్రహ్మకుమారి కేశాని	567377610014573	24.80	22.00	రూ. 1,05,413.06	బ్రాంచి పేరు: బాపట్ల, ఖాతా నెం. 567390200000033, IFSC Code: BKID0005673
బ్రాంచి పేరు: అరండల్‌పేట, ఫోన్ నెం & ఇ-మెయిల్ ఐడి: మొబైల్: 9010408321, E-mail: Arundalpet.Visakhapatnam@bankofindia.co.in						
7	షేక్ ఖాజా రహ్మతుల్లా	567977610005717	41.20	28.10	రూ. 1,59,213.81	బ్రాంచి పేరు: అరండల్‌పేట, ఖాతా నెం. 567990200000033 IFSC Code: BKID0005679
8	పాతూరి సుధారాణి	567977610004685	34.10	28.70	రూ. 1,29,664.06	
బ్రాంచి పేరు: బాపులపాడు (హనుమాన్ జంక్షన్), ఫోన్ నెం & ఇ-మెయిల్ ఐడి: మొబైల్: 9000680369, E-mail: Bapulapadu.Visakhapatnam@bankofindia.co.in						
9	మందాల లావణ్య	563977610018371	28.30	25.00	రూ. 86,618.90	బ్రాంచి పేరు: బాపులపాడు ఖాతా నెం. 563990200000033 IFSC Code: BKID0005639
10	మద్రపు కిరణ్ కుమార్	563977610020542	20.20	18.00	రూ. 77,313.68	
బ్రాంచి పేరు: నెల్లూరు, ఫోన్ నెం & ఇ-మెయిల్ ఐడి: మొబైల్: 8019299930, E-mail: Nellore.AndhraPradesh@bankofindia.co.in						
11	షేక్ హీనా	869077610005934	41.00	32.00	రూ. 1,55,497.00	బ్రాంచి పేరు: నెల్లూరు ఖాతా నెం. 869090200000033 IFSC Code: BKID0008690
12		869077610007479	31.80	21.00	రూ. 98,035.00	
బ్రాంచి పేరు: పిడుగురాళ్ళ, ఫోన్ నెం & ఇ-మెయిల్ ఐడి: మొబైల్: 9003376271, E-mail: Piduguralla.Visakhapatnam@bankofindia.co.in						
13	షేక్ దావూద్ షరీఫ్	567473710001280	27.20	23.60	రూ. 1,12,802.00	బ్రాంచి పేరు: పిడుగురాళ్ళ, ఖాతా నెం. 567490200000033 IFSC Code: BKID0005674
బ్రాంచి పేరు: ప్రొద్దటూర్, ఫోన్ నెం & ఇ-మెయిల్ ఐడి: మొబైల్: 7620042371, E-mail: proddatur.vijayawada@bankofindia.co.in						
14	భీమ చంద్ర శేఖర్ రెడ్డి	569977610003676	56.10	47.15	రూ. 2,35,039.00	బ్రాంచి పేరు: ప్రొద్దటూర్ ఖాతా నెం. 569990200000033 IFSC Code: BKID0005699
15	జోడు ఆదినారాయణ	569977610004668	116.45	101.20	రూ. 5,32,154.00	
16		569977610003921	112.35	94.40	రూ. 4,87,308.00	
బ్రాంచి పేరు: వేదాయపాలెం, ఫోన్ నెం & ఇ-మెయిల్ ఐడి: మొబైల్: 8328237711, E-mail: Vedayapalem.AndhraPradesh@bankofindia.co.in						
17	ముడివర్తి ప్రేమ్‌కుమార్	565177610012172	34.30	27.00	రూ. 1,32,089.00	బ్రాంచి పేరు: వేదయపాలెం, ఖాతా నెం. 565190200000033 IFSC Code: BKID0005651

ధరావత్తు మొత్తం: రూ. 10,000/- ఒక్కొక్క బంగారు ప్యాకెట్‌కు **బిడ్డు పెంపుదల ధర: రూ. 500/-**

వేలం యొక్క షరతులు: జ్యువెల్స్/ఆభరణాల నాణ్యతకు బ్యాంక్ బాధ్యత వహించదు. ఆభరణాలు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" వేలం వేయబడతాయి. బంగారం ఆభరణాలను తాకట్టు పెట్టిన వ్యక్తి మరియు గెలుపొందిన బిడ్డరిదే బాధ్యత. విజయవంతమైన బిడ్డర్ బంగారాన్ని విక్రయించిన తేదీ నుండి 2 పని దినాలలోపు పూర్తి బిడ్ మొత్తాన్ని చెల్లించాలి, లేని పక్షంలో ఏ బ్యాంకు వేలం విక్రయాన్ని రద్దు చేయవచ్చు. వివరణాత్మక నిబంధనలు & షరతుల కోసం వేలంపాట పోర్టల్‌ను ఉద్దేశించిన బిడ్డర్లు సందర్శించవచ్చు. ఎటువంటి కారణం సూచించకుండా షెడ్యూల్ చేయబడిన వేలాన్ని మార్చడానికి/సవరించడానికి/రద్దు చేసే హక్కు బ్యాంక్‌కి ఉంది. బంగారు ఆభరణాల వేలం తర్వాత ఎలాంటి క్లెయిమ్ తీసుకోబడదు. ఏ దశలోనైనా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను అంగీకరించే/తిరస్కరించే హక్కును బ్యాంక్ కలిగి ఉంది మరియు దాని సంపూర్ణ అభీష్టానుసారం విక్రయానికి సంబంధించిన ఏదైనా షరతును మార్చడం, సవరించడం మరియు రద్దు చేయడం. వేలంలో పాల్గొనడం మరియు బిడ్డింగ్ చేయడం అనేది వేలానికి సంబంధించిన నియమ నిబంధనలను బిడ్డర్ అంగీకరించినట్లుగా పరిగణించబడుతుంది మరియు అన్ని పన్నులు మరియు సుంకాలు మరియు ఇతర అదనపు కారకాల గురించి తెలుసు మరియు మినహాయింపు ఎంప్టర్ సూత్రం వర్తిస్తుంది. వేలం సమయంలో అమలులో ఉన్న ఏవైనా సవరణలతో సహా నిబంధనలు మరియు షరతులను బిడ్డర్ జాగ్రత్తగా పరిశీలించినట్లు కూడా ఇది సూచిస్తుంది. బిడ్ వేసిన తర్వాత ఎటువంటి అభ్యంతరం లేదా ఫిర్యాదు స్వీకరించబడదు. ఏదైనా వ్యత్యాసం ఉన్నట్లయితే నోటీసు యొక్క ఆంగ్ల వెర్షన్ ప్రామాణికమైనదిగా పరిగణించబడుతుంది.

- **బంగారు నగలు/ఆభరణాల యొక్క వేలానికి ముందస్తు తనిఖీ తేదీ & సమయం: 17.02.2025 మధ్యాహ్నం 3:00 నుండి 4:00 గం॥ల వరకు.**
- **అత్యధిక బిడ్డరు బంగారు ఆభరణాల వేలంలో బిడ్ ధరపై 3%** జిఎస్‌టి **చెల్లించాలి.**

ఆన్‌లైన్ వేలం ప్రకారం **18.02.2025 మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు** నిర్వహించబడుతుంది. బిడ్డర్‌ని ఉద్దేశించినవారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్‌ని సంప్రదించాలి. (ఆక్షన్ టైగర్), సంప్రదించండి **9023724780/ 6351896640** లేదా ఇమెయిల్ **egold@auctiontiger.net.**

తేది: 01.02.2025, ప్రదేశం: విజయవాడ **సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా**

సంపాదకీయం

ఇస్రో సెంచరీ!!

వందో రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించడం ద్వారా అంతరిక్ష రంగంలో భారత కీర్తి పతాకను సమున్నతంగా ఎగురవేసిన ఇస్రోకు అభినందనలు. ఇస్రో అంటే కేవలం అంతరిక్ష పరిశోధనా సంస్థ మాత్రమే కాదు, భారతీయ మేధస్సు, సాంకేతిక నైపుణ్యంలో స్వావలంబనకు ప్రతీక. భారతీయుల స్వప్నాలను రెక్కలుగా మార్చి, విజయకేతనం ఎగురవేయడంలో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఇతర సిబ్బంది సమిష్టి కృషికి తార్కాణం. 'ఈ స్వప్నం నిజమౌతుంది/ ఈ స్వర్గం రుజువౌతుంది' అంటారు మహాకవి శ్రీశ్రీ. చంద్రుడ్ని తాకిన చంద్రయాన్, అంగారకుడ్ని అన్వేషించిన మంగల్యాణ్, సూర్యుని రహస్యాలను శోధించిన ఆదిత్య-ఎల్1 వంటి విజయాల ద్వారా పట్టుదల వుంటే ఎంతటి అసాధ్యాన్నైనా సుసాధ్యం చేయొచ్చని ఇస్రో చాటి చెప్పింది. విక్రమ్ సారాభాయ్, సతీశ్ ధావన్ వంటి దిగ్గజాల తొలి అడుగులతో ఆరంభించి, అబ్దుల్ కలామ్ వంటి వారి మేధస్సుతో వికసించి... ఐదు దశాబ్దాలకు పైగా సాగించిన చిరస్మరణీయ ప్రస్థానం... అద్భుతం, అమోఘం. 2035 నాటికి సొంత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేసుకోవాలన్న లక్ష్యం భారత్‌ది. అంతేకాదు... వచ్చే ఐదేళ్లలో రెండో సెంచరీ మార్కునూ చేరుకోవాలని లక్ష్యంగా నిర్దేశించుకోవడం ఆహ్వానించదగిన పరిణామం.

దాదాపు ఆరు దశాబ్దాల క్రితం చిరుపాయలా మొదలైన భారత అంతరిక్ష పరిశోధనా కార్యక్రమం... ప్రారంభంలో అనేక బాలారిష్టాలను ఎదుర్కొని ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ఆకాశమంత ఎదిగింది. స్వదేశీ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటూ అత్యుత్తమ అంతరిక్ష సంస్థగా ఎదిగిన ఇస్రో... శ్రీహరికోట రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి జిఎస్‌ఎల్‌వి ఎఫ్15 రాకెట్ ద్వారా ఎన్‌విఎస్-02 నేవిగేషన్ ఉపగ్రహాన్ని రోదసీలో నిర్దేశిత కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టింది. ఈ తాజా శాటిలైట్ ప్రయోగంతో మన 'నావిక్'లో విధులు నిర్వహిస్తున్న ఉపగ్రహాల సంఖ్య నాలుగు నుంచి ఐదుకు పెరిగింది. నావిక్ అనేది భారతదేశ స్వతంత్ర ప్రాంతీయ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. అమెరికాకు చెందిన జిపిఎస్‌కు ఇది ప్రత్యామ్నాయం. భారత భూభాగం నుంచి దాదాపు 1500 కిలోమీటర్ల వరకూ విస్తరించి వున్న ప్రాంతాల్లో వినియోగదార్లకు కచ్చితమైన స్థానం, వేగం, సమయం, వాహన చోదకులకు దిశానిర్దేశం, ఇంటర్నెట్‌తో అనుసంధానం వంటి ఎన్నో సేవలను అందించడం దీని ఉద్దేశ్యం. చాలా దేశాలు అమెరికా జీపిఎస్‌పై ఆధారపడితే, భారత్ మాత్రం ఉపగ్రహ ఆధారిత నావిగేషన్‌లో స్వశక్తితో నిలబడేందుకు కృషి చేస్తోంది. ఇటీవల అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానించే (డాకింగ్ చేసే) స్థాయికి ఇస్రో చేరడం చరిత్రలో లిఖించదగ్గ మరో మలుపుగా చెప్పొచ్చు.

1962లో అణుశక్తి విభాగం కింద ఏర్పడిన ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ ద్వారా ఇస్రోకు బీజం పడింది. 1972లో అంతరిక్ష శాఖ ప్రత్యేకంగా ఏర్పాటైంది. 1979 ఆగస్టు 10న ఉపగ్రహ ప్రయోగనౌక (ఎస్ఎల్వీ-3 ఈ10) ద్వారా రోహిణి టెక్నాలజీ పేలోడ్‌ను ప్రయోగాత్మకంగా నింగిలోకి పంపింది. 1980నాటికి సొంతగా రోహిణి శాటిలైట్‌ను కక్ష్యలోకి పంపడం ద్వారా అటువంటి ఘనత సాధించిన ఆరో దేశంగా భారత్ నిలిచింది. ఒకప్పుడు సాంకేతిక విజ్ఞానాన్ని అందించడానికి నిరాకరించిన అగ్రరాజ్యానికి దీటుగా ఎదిగిన ఇస్రో ప్రయాణం అనితరసాధ్యం. ఇప్పటివరకూ 548 శాటిలైట్లను కక్ష్యలోకి చేర్చిన ఇస్రో... 2040నాటికి చందమామ పైకి మనిషిని పంపేందుకు తీవ్రమైన కసరత్తే చేస్తోంది. మరోవైపు భారతదేశ నావిగేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి నావిక్-01, నావిక్-02 ఉపగ్రహాలను ప్రయోగించింది. మరో మూడు ఉపగ్రహాలను త్వరలో ప్రయోగించనుంది.

రానున్న రోజుల్లో మరిన్ని చారిత్రాత్మక ఘట్టాలకు ఇస్రో చోదకశక్తి కానుంది. ఇస్రో ఇటీవల నింగిలోకి పంపిన 'ఉయ్ శాట్' ఉపగ్రహం పూర్తిగా కేరళ మహిళల కృషి ఫలితం. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మహిళల ముందంజకు ఇదొక నిదర్శనం. ఈ విజయాలు భారతీయ యువతకు స్ఫూర్తినిచ్చే సందేశాలు. ఇస్రో ప్రతి ప్రయోగం దేశ ఆర్థిక, సాంకేతిక, శాస్త్రీయ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పే సూచికలు. 'నేను సైతం/ భువన భవనపు/ బావుటానై పైకిలేస్తాను' అని శ్రీశ్రీ అన్నట్టుగా ఈ విజయాలు అందించిన స్ఫూర్తితో ఇస్రో ముమ్ముందుకు సాగాలి.

మహనీయుల మాట

నేడు మన ముందున్న కర్తవ్యం ప్రజాస్వామ్యం, నియంతృత్వంలలో ఏదో ఒకటి ఎంచుకోవడం కాదు. బూర్జువా ప్రజాస్వామ్యాన్ని ఎంచుకోవటమా లేక సోషలిస్టు ప్రజాస్వామ్యాన్ని ఎంచుకోవడమా అన్నదే మన ముందున్న ప్రశ్న.

రోజా లగ్జెంబర్గ్,
మార్క్సిస్టు సిద్ధాంతకర్త

మౌని అమాస మహావిషాదంలో కుంభమేళా

ప్రస్తుతం



తెలకపల్లి రవి

హిందుత్వ ప్రచారం పెరిగేకొద్దీ హిందూ మతానికి కూడా ఏదో ఒక ప్రక్రియ కావాలనే ప్రయత్నం పెరిగింది. ముస్లిములు హజ్ చేసినట్టుగా హిందువులు కూడా ఏదో ఒకటి చేయాలి గనక 2024లో అయోధ్యలో సమీకృతులైనట్టే 2025లో ప్రయాగరాజ్‌కు చేరుకున్నారని పట్నాయక్ ఇచ్చిన వివరణ తర్కబద్ధంగానే కనిపిస్తుంది. ఏడో శతాబ్దిలో మొదటగా కనిపిస్తున్న ఈ కథలు ప్రస్తావనలు కాలక్రమంలో చాలా మార్పులకు గురైనాయి. మోడీ హయాంలో యోగి పాలనలో అవి పరాకాష్టకు చేరాయి. దీనికి మళ్లీ రాశులతో సంబంధం. రిషభ్ మేళా, కుంభమేళా, సింహాస్థమేళా...ఇలా చాలా వున్నాయి. అయితే నెమ్మడిగా ఈ అమృతం ప్రయాగ రాజ్ దగ్గరైతే ఎప్పుడూ వుంటుందనే నమ్మకాలతో వీటన్నిటికీ కుంభమేళా అనే పేరు ఖాయం చేశారు. బిజెపికి మెజార్టి రాకపోవడం, త్వరలో యు.పి శాసనసభ ఎన్నికలు జరగనుండటం వల్ల ఈసారి మరింత కేంద్రీకరించారు ఇంతగా ప్రచారం చేసిన వారు వచ్చిన వారికి తగినట్టు భద్రతా ఏర్పాట్లు ఏమాత్రం చేయకపోవడం నిజంగా సిగ్గుచేటే. గతంలోనూ ఈ ప్రాంతంలో ఇలాగే వందల మంది తొక్కిసలాటలో మరణించిన ఘటనలు నమోదైవున్నాయి. తెలుగునాట తిరుపతిలో తొక్కిసలాట, పదేళ్ల కిందట గోదావరి పుష్కరాల్లో తొక్కిసలాట గుర్తు చేసుకుంటే విశ్వాసంతో పాటు భద్రత కూడా చూసుకోవాలనే విచక్షణ చాలా అవసరమని స్పష్టమవుతుంది.

అది ఊహించని విషాదమేమీ కాదు. దానిపై ఏలిన వారి వాదనలూ, విన్యాసాలు కూడా ఊహించదగినవే. మహా కుంభమేళా గురించి సాగిన మహా హడావుడి ప్రచారంతో పోలిస్తే అక్కడ ముప్పై మంది బలైన తర్వాత రాజ్యమేలుతున్న మౌనం అలవాటైందే. పదిహేను కోట్ల మంది పుణ్యస్నానం చేయడానికి వస్తారని ఊదరగొట్టిన పాలకులు అంత మంది ప్రజల భద్రత కోసం ప్రత్యేకంగా ఎలాంటి ఏర్పాట్లు చేశారనేదానికి మాత్రం సమాధానం లేదు. ట్రాఫిక్, మంచినీరు, రాకపోకలు, పారిశుధ్యం ఏ విషయంలోనూ కోట్ల మందికి అవసరమైన ఏర్పాట్లు అక్కడ లేవు. వారు కోరుకున్నట్టు స్నానాలు చేయడం పెద్ద సవాలుగా మారింది. విఐపిలకు మాత్రం పవిత్ర జలాలలో మునకలు వేసేందుకు కావలసినంత వసతి కల్పించారు. వారి కోసం విస్తారమైన సహాయక వ్యవస్థ ఏర్పాటు చేశారు. వారికి ఎలాగూ సమస్య వుండదు గాని భద్రత అవసరమైంది సామాన్య యాత్రికులకే. తొక్కిసలాటల్లో చిక్కేది, ప్రాణాలు కోల్పోయేది వారే. ప్రయాగరాజ్‌గా పేరు మారిన అలహాబాద్ త్రివేణీ సంగమంలో మౌని అమావాస్యనాడు జరిగిన ఘోర విషాదం అందుకు భిన్నమైంది కాదు. మృతి చెందిన వారి కుటుంబాలకు 25 లక్షల చొప్పున సహాయం ప్రకటించడం తప్ప లోతైన పరిశీలన గానీ కనీస ఆత్మ విమర్శ గానీ లేవు. సర్కారు సంగతి అలావుంచితే బడా మీడియాలో పెద్ద భాగం కూడా ఇదే తంతు. అదే రోజున అమిత్ షా స్నానం ఈవెంట్‌ను గొప్పగా చెప్పిన మీడియా ఈ విషాదం తీవ్రతను దాని వెనక వైఫల్యాలను నివేదించడంలో విఫలమైంది లేదా దాటవేసింది. ఇంకా దారుణమేమంటే ఈ రోజున ప్రాణాలు పోగొట్టుకున్నవారు నేరుగా స్వర్గానికి, వైకుంఠానికి పోతారని కూడా ప్రచారాలు సోషల్ మీడియాలో నడుస్తున్నాయి. పురాణ సంబంధమైన విషయాల రచనలో సిద్ధహస్తుడైన దేవదత్తుని పట్నాయక్ దీనిపై వ్యాఖ్యానిస్తూ విశ్వాసం అనేది ఎలాంటి విషాదానికైనా భాష్యం చెప్పగలదని అన్నారు. ఎందుకంటే త్రివేణీ సంగమంలో ఈ కుంభమేళా వెనక నమ్మకమే అది. దేవదానవులు సముద్రాన్ని మధించి అమృతం సంపాదించినప్పుడు కొన్ని చుక్కలు త్రివేణీ సంగమంలో కలిశాయి గనక అది పవిత్ర ప్రదేశమైందంటారు భక్తులు. త్రివేణీ అంటూ మూడు నదులను సూచిస్తున్నా సరస్వతీ నది ఉనికి ఇప్పటికీ అగోచరమే. కాకపోతే మీడియా విస్తరణ కారణంగా క్రమేణా ఇలాంటి క్రతువులు భారీ ఈవెంట్లుగా మారిపోయాయి.

అఘోరాల అఖడాల హడావుడి

పన్నెండేళ్లకు ఒకసారి జరిగే పుష్కరాలు 12 గడిస్తే అంటే 144 ఏళ్లకు ప్రత్యేక మహా కుంభమేళాలో పాల్గొనడం పూర్వ జన్మ సుకృతం తప్ప మరొకటి కాదనే ప్రచారాలు ఉద్ధృతంగా నడిచాయి. అందులోనూ మౌని అమావాస్య మరింత ప్రత్యేకమన్నారు. ఈ సహస్రాబ్ది ప్రారంభంలో 2001లో కుంభమేళా నాటికే మీడియా సందడి మిన్నంటింది. అప్పుడే నగ్న నాగ సాధువులు ప్రత్యేకాకర్షణగా మారిపోయారు. పత్రికల నిండా, చానళ్ల ప్రసారాలలో వారే. హిందీ మీడియాలో ఇది మరెన్నో రెట్లు అధికంగా వుంటుంది. నాగ సాధువులు శంకరాచార్యుడు ఎప్పుడో స్థాపించిన శాఖకు చెందిన వారుగా చెబుతుంటారు. వారికోసం కేటాయించిన స్థలాలనే ఆఖడాలు అంటారు. కుంభమేళాలలో ఇలాంటి అఖాడాలు అనేకం వుంటాయి. యు.పి ప్రభుత్వం కుంభమేళాలో మత సమ్మేళనం (పార్లమెంటు) కూడా జరపుతారు. యు.పి ప్రభుత్వం ఇందుకు స్థలం కేటాయించడం గతంలోనే వివాదమైంది.

భక్తితో పాటు భంగు కూడానా?

ఈ సాధువుల్లో ఎవరు ఎక్కువ, ఏ బృందం ముందు, ఎవరు వెనక వంటి అంశాలపై తగాదాలు కూడా జరుగుతుంటాయి. విదేశాల నుంచి వచ్చేవారికి ప్రత్యేక ప్రచారం, హైప్ వుంటాయి. భక్తి భజనలతో పాటు భంగు వంటివి కూడా ఇక్కడ యథేచ్ఛగా సేవిస్తుంటారని అంతర్జాతీయ మీడియా కథనాలు చెబుతుంటాయి. క్రమం తప్పకుండా వాటిని చిత్రించేందుకే తాను కుంభమేళాకు వస్తుంటానని ఫ్రెంచి ఫోటోగ్రాఫర్ ఒకరు ప్రకటించారు. అసలు తాను వచ్చేదే అందుకోసమని ముంబాయికి చెందిన నరేంద్ర మీడియాతో చెప్పారు. గతంలోనైతే నిర్మోహి అఖడాకు చెందిన తాతంబరి బాబా ఫోకస్ పొందారు. దేశీయ సాధువులకు తోడు మామూలు సన్యాసులు కూడా వస్తారు. వీరందరితో ప్రయాగ రాజ్ ముందే కిక్కిరిసిపోయింది. మొబైల్ ఫోన్లు, ఇంటర్‌నెట్లు విచ్చలవిడిగా వ్యాపింపచేసే సందేశాలు సమాచారాలతో మొదలు పెట్టినా త్వరగానే వాటికి అంతరాయం ఏర్పడిందట. ప్రత్యేకించి జియో ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌లు గంటల తరబడి పనిచేయలేదట. ఒకవైపు అమావాస్యరోజు స్నానం చేస్తేనే పుణ్యం అత్యధికంగా వస్తుందనే నమ్మకం, మరోవైపు కదలలేని తొక్కిడి, ఇంకోవైపు ట్రాఫిక్ ఆంక్షలు, సమాచారం తెలుసుకోలేని ప్రతిష్టంభన వీటన్నిటి మధ్యన ఈ విధమైన విషాదాలు జరడగంలో ఆశ్చర్యం ఏముంది? అసలు ఎంతమంది చనిపోయారనే దానిపైన కూడా కనీస స్పష్టత లేకపోయింది. ఇక తమవారు ఏమైపోయారనే భయాందోళనలు మరింత ఒత్తిడి పెంచుతాయి.

నిజంగా జరిగిందేంటి?

వి.ఐ.పి ల తాకిడి మధ్య ట్రాఫిక్‌ను క్రమబద్ధం చేసే పేరుతో అలాగే ఆపి వుంచి, తర్వాత అందరిని ఒకే చిన్న వంతెన మీదుగా వదలడంతో ఈ దారుణం జరిగిందని ప్రాథమిక నివేదికలు చెప్పాయి. 28 చిన్న చిన్న వంతెనలను ఒకేసారి రాకపోకలు నిలిపేశారు. దాంతో లక్షల కోట్ల యాత్రీకులు చిన్న చిన్న రోడ్లపై పడ్డారు. ఆ తొక్కిసలాటలో వారు గంగా నదిని దాటడం అసంభవమే అయింది. దానికి తోడు జనవరి 28న అంటే అమావాస్య రోజున పోలీసులు విచక్షణా రహితంగా ఎటు పడితే అటు తోసేయడం, అడ్డుకోవడం ఉద్రిక్తత పెంచింది. ఉదయం మొదలైన ఈ ఒత్తిడి రాత్రి వేళకు పరాకాష్టకు చేరి మహోపద్రవంగా మారింది. సంధ్య వాలుతున్న కొద్ది అమావాస్య తిథి ఘడియలు వస్తున్నాయని లౌడ్ స్పీకర్లలో ప్రకటనలు మార్మోగాయి. నిజంగా స్నానం చేయవలసింది తెల్లవారుఝామున అని అనుభవజ్ఞులైన పెద్దవారైన యాత్రీకులు చెబుతుండడంతో లక్షల మంది నదీ తీరంలోనే నిద్ర పోయారు. తెల్లవారగానే లేచి నదిలో మునగాలని వారి ఆలోచనగా వుండింది. అయితే అర్ధరాత్రి 1.30 సమయంలో నదీ తీరానికి కొత్తగా యాత్రీకుల బృందం ఒకటి వచ్చింది. వారి రాకతో వచ్చిన తొక్కిడి ఒక్కటైతే వెంటనే పోలీసులు వారిని ఇరుకైన సందుల్లోకి తోయడం మొదలెట్టారట. ఈ పరస్పర తోపులాటలో గందరగోళం అయోమయం తాండవించాయి. క్రమేణా ఇది అందరిలో భయాందోళనలకు, కంగారుకు కారణమైంది.అంత పెద్ద యాత్రీకుల బృందాలను పోలీసులు తోసేస్తుంటే వారు ముందుకు వచ్చినప్పుడు అక్కడ నిద్రపోతున్న వేల లక్షల మంది భక్తుల గతి ఏమయ్యేట్టు? అసహాయంగా వారిలో అనేకులు ప్రాణాలు కోల్పోయారు. కేవలం నిర్వహణా లోపం వల్లనే ఇంత ఘోరం జరిగిందనేది అక్కడ ప్రతి ఒక్కరి నోట వినిపించిన మాట.

విఐపిల జాతర

దానికి తోడు అందరూ అన్నట్టు ఈ కుంభమేళా విఐపి కేంద్రంగా జరిగింది. వారి సెల్ఫీలు, ఫోటో యాప్‌లు, ప్రచారం కోసం మీడియాను తెచ్చుకోవడం, వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం అంతా వాతావరణాన్ని కల్లోలితం చేసింది. విదేశీ ప్రతినిధి బృందాలను గొప్పగా చూపించడం మరో ప్రహసనమైంది. ఈ క్రమంలో మామూలు భక్తులు పూర్తిగా విస్మరణకు గురయ్యారు. షరా మామూలుగా ఇలాంటి భారీ జాతరలు వ్యాపారాలకు ప్రత్యేక సందర్భాలు. పర్యాటక ఆర్థిక వ్యవస్థకు ఇవే కీలకమనే వ్యూహంతో వున్న దాన్ని పది రెట్లు ప్రచారంలో పెట్టడం, అసలు ప్రపంచంలోకెల్లా ఇదే అతి పెద్ద సంఘటన అనే భావం పెంచాలన్నది కేంద్రం యోచన. ఇక సనాతనవాదులైతే గనక భౌతిక ప్రపంచంలో ఎన్ని కొరతలున్నా ఆధ్యాత్మిక ప్రపంచంలో మత విశ్వాసాలలో భారతీయులకు సాటి లేదని చాటిచెప్పడానికి కుంభమేళాను వేదికగా చేసుకుంటారు. మౌని అమావాస్య రోజున క్రైస్తవుల జెరూసలేములో కన్నా, ముస్లిం పవిత్ర క్షేత్రమైన మక్కాలోకన్నా ఇక్కడే ఎక్కువ మంది సమకూరారని ప్రపంచానికి చూపడం వారి పరమ లక్ష్యమని చెబుతారు దేవదత్తుని పట్నాయక్. పైగా హిందూ మత గ్రంథం ఏదీ ఆ మాట ఆదేశించకపోయినా కేవలం స్వచ్ఛందంగా ఇంతమంది రావడం మా మతం గొప్పతనమనేది సనాతనుల ప్రచార సారం.

హిందూత్వ పోటీ

హిందూత్వ ప్రచారం పెరిగేకొద్దీ హిందూ మతానికి కూడా ఏదో ఒక ప్రక్రియ కావాలనే ప్రయత్నం పెరిగింది. ముస్లిములు హజ్ చేసినట్టుగా హిందువులు కూడా ఏదో ఒకటి చేయాలి గనక 2024లో అయోధ్యలో సమీకృతులైనట్టే 2025లో ప్రయాగరాజ్‌కు చేరుకున్నారని పట్నాయక్ ఇచ్చిన వివరణ తర్కబద్ధంగానే కనిపిస్తుంది. ఏడో శతాబ్దిలో మొదటగా కనిపిస్తున్న ఈ కథలు ప్రస్తావనలు కాలక్రమంలో చాలా మార్పులకు గురైనాయి. మోడీ హయాంలో యోగి పాలనలో అవి పరాకాష్టకు చేరాయి. దీనికి మళ్లీ రాశులతో సంబంధం. రిషభ్ మేళా, కుంభమేళా, సింహాస్థమేళా...ఇలా చాలా వున్నాయి. అయితే నెమ్మడిగా ఈ అమృతం ప్రయాగ రాజ్ దగ్గరైతే ఎప్పుడూ వుంటుందనే నమ్మకాలతో వీటన్నిటికీ కుంభమేళా అనే పేరు ఖాయం చేశారు. బిజెపికి మెజార్టి రాకపోవడం, త్వరలో యు.పి శాసనసభ ఎన్నికలు జరగనుండటం వల్ల ఈసారి మరింత కేంద్రీకరించారు (ఈ ఊపులోనే నటుడు ప్రకాశ్ రాజ్ వంటి వారు కూడా స్నానాలు చేస్తున్నట్టు ఫేక్ వీడియో సృష్టించి వదిలారు. దానికి ఆయన తీవ్రంగా స్పందించడమే గాక సిగ్గులేదా ఇలా చేయడానికి అని ప్రశ్నించారు). ఇంతగా ప్రచారం చేసిన వారు వచ్చిన వారికి తగినట్టు భద్రతా ఏర్పాట్లు ఏమాత్రం చేయకపోవడం నిజంగా సిగ్గుచేటే. గతంలోనూ ఈ ప్రాంతంలో ఇలాగే వందల మంది తొక్కిసలాటలో మరణించిన ఘటనలు నమోదైవున్నాయి. తెలుగునాట తిరుపతిలో తొక్కిసలాట, పదేళ్ల కిందట గోదావరి పుష్కరాల్లో తొక్కిసలాట గుర్తు చేసుకుంటే విశ్వాసంతో పాటు భద్రత కూడా చూసుకోవాలనే విచక్షణ చాలా అవసరమని స్పష్టమవుతుంది.

అమెరికాకు దడ పుట్టించిన డీప్ సీక్ !

అంతర్జాతీయం

ఎం. కోటేశ్వరరావు

చైనా సాంకేతికంగా ముందుకు పోకుండా అడ్డుకొనే క్రమంలో జో బైడెన్ 2022లో తెచ్చిన చిప్స్ చట్టం ప్రకారం డ్రాగన్ దేశానికి ఎలాంటి పరిజ్ఞానం, చిప్స్‌ను అందనివ్వకూడదు. ఒక వేళ ఇతర దేశాలు ముందుకు పోతే వాటి మీద కూడా ఆంక్షలు విధిస్తామని బెదిరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడవి దానికే ఎదురు తన్నుతున్నాయి. రక్షణాత్మక చర్యలకు ఎవరు పాల్పడినా అదే జరుగుతుంది. తగిన ప్రోత్సాహం, అవకాశాలను కల్పించాలేగానీ ఎవరైనా అద్భుతాలు సృష్టించగలరని ప్రత్యేకించి చైనా ఇప్పటికే నిరూపించింది.

తెలివి ఒకడబ్బ సొమ్ము కాదు, పశ్చిమ దేశాల, తెల్ల తోళ్ల గుత్త అసలే కాదు. రక్షణాత్మక చర్యలతో తన ప్రత్యర్థులను అణచివేయాలని ఎవరైనా ఎంతగా ప్రయత్నిస్తే అంతగా ప్రతిఘటనే కాదు, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో కూడా సవాలు విసురుతాయని గతంలో అణుబాంబులు, ఖండాంతర క్షిపణుల వరకు నిరూపించాయి. తాజాగా చైనా డీప్ సీక్ కృత్రిమ మేథ యాప్ పెను సంచలనం సృష్టిస్తోంది. ప్రత్యేకించి అమెరికా వెన్నులో దడ పుట్టిస్తోంది. అమెరికా, దాని అనుంగు దేశాల్లో ప్రభుత్వ శాఖలు, భారీ సంఖ్యలో కంపెనీలు ఆ యాప్‌ను తమ ఫోన్లు, కంప్యూటర్లలో పెట్టుకోవద్దని, దాని సేవలను వినియోగించవద్దని ఆంక్షలు విధిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. చైనా సాంకేతికంగా ముందుకు పోకుండా అడ్డుకొనే క్రమంలో జో బైడెన్ 2022లో తెచ్చిన చిప్స్ చట్టం ప్రకారం డ్రాగన్ దేశానికి ఎలాంటి పరిజ్ఞానం, చిప్స్‌ను అందనివ్వకూడదు. ఒక వేళ ఇతర దేశాలు ముందుకు పోతే వాటి మీద కూడా ఆంక్షలు విధిస్తామని బెదిరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడవి దానికే ఎదురు తన్నుతున్నాయి. రక్షణాత్మక చర్యలకు ఎవరు పాల్పడినా అదే జరుగుతుంది. తగిన ప్రోత్సాహం, అవకాశాలను కల్పించాలేగానీ ఎవరైనా అద్భుతాలు సృష్టించగలరని ప్రత్యేకించి చైనా ఇప్పటికే నిరూపించింది.

ఈ రంగంలో చైనా కంపెనీ విడుదల చేసిన డీప్ సీక్-ఆర్ఐ యాప్ పెను సంచలనం సృష్టించటమే కాదు, అమెరికా కంపెనీల వాటాల ధరలు పతనమై దాని చరిత్రలో లేని విధంగా దాదాపు లక్ష కోట్ల డాలర్లు (96,900) నష్టపోయేందుకు దోహదం చేసింది. పది సంవత్సరాల క్రితం అమెరికా ఓపెన్ ఎ.ఐ కంపెనీ (చాట్ జిపిటి సృష్టికర్త) నాలుగున్నర వేల మంది సిబ్బంది, 660 కోట్ల డాలర్ల పెట్టుబడితో ప్రారంభమైంది. అదే చైనా డీప్ సీక్ 200 మంది సిబ్బందితో ప్రారంభమై రెండు సంవత్సరాలు కూడా నిండలేదు. కోటి డాలర్లలోపు ఖర్చుతోనే యాప్‌ను అభివృద్ధి చేసినట్లు ది కొబెఇసీ న్యూస్‌లెటర్ స్థాపకుడు ఆడమ్ కొబెఇసీ ఎక్స్‌లో పేర్కొన్నాడు. ఈ రెండు కంపెనీలు ఇప్పుడు ఎలా పోటీబడుతున్నాయో చూడండని పేర్కొన్నాడు. ఒక్క ఎన్విడియా కంపెనీ వాటాల ధరలే 60 వేల కోట్ల మేర నష్టపోయాయి. ఆ కంపెనీ సిఇఒ 2,100, ఒరాకిల్ అధిపతి సంపద 2,760 కోట్ల డాలర్లు నష్టపోయారు. అమెరికా స్టాక్ మార్కెట్ చరిత్రలో ఇంత నష్టం ఇదే ప్రథమం. దాని మీద ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో సైబర్ దాడులు జరుగుతున్నాయి. అమెరికా కంపెనీలు ఒక యాప్‌ను తయారు చేసేందుకు పది కోట్ల డాలర్లు ఖర్చు చేస్తే చైనా కంపెనీ కేవలం 60 లక్షల డాలర్లతో వాటికి దీటైనదాన్ని రూపొందించింది.

ఆధునిక చిప్‌లను, వాటిని తయారు చేసే యంత్రాలను చైనా కంపెనీలకు విక్రయించరాదని అమెరికా ఆంక్షలు విధించిన తరువాత డీప్ సీక్ తన సత్తా చాటింది. చిత్రం ఏమిటంటే అమెరికాకు చెందిన ఎన్వీడియా కంపెనీ తన దగ్గర పాత తరం హెచ్ 800 రకం చిప్స్‌ను రెండు వేలు కొనుగోలు చేసి వాటిని వినియోగించామని డీప్ సీక్ ఇంజనీర్లు వెల్లడించారు. అందువలన చైనాకు ఆధునిక పరిజ్ఞానం అందకుండా మడిగట్టుకొని మంత్రాలు వేసిన వారు ఇప్పుడేం చేస్తారన్నది ప్రపంచానికి ఆసక్తి కలిగించే అంశం. చివరికి రద్దును అమ్మాలన్నా చైనా గనుక కొనుగోలుకు ముందుకు వస్తే ధనిక దేశాల కంపెనీలు భయపడే స్థితి వచ్చింది. ఇంత తక్కువ ఖర్చుతో చైనా యాప్‌లు తయారు చేస్తున్నప్పుడు వందల కోట్ల డాలర్లు ఖర్చు చేయటం అవసరమా అని అమెరికన్లలో సందేహాలు తలెత్తాయి. తాజా యాప్‌ను విడుదల చేయక ముందే అంటే జనవరి ప్రారంభం నుంచి డీప్ సీక్ కంపెనీ మీద సైబర్ దాడులు ప్రారంభమయ్యాయని చైనా భద్రతా సంస్థ ఎక్స్ లాబ్ వెల్లడించింది. అమెరికా, సింగపూర్, నెదర్లాండ్స్, జర్మనీ చివరికి చైనాలో చిరునామాలు కలిగిన సంస్థలు వేల సంఖ్యలో దాడులు జరుపుతున్నాయని, రానున్న రోజుల్లో ఇంకా పెరగవచ్చుని కూడా హెచ్చరించింది. ఈ దాడులు జరుగుతుండగానే జనవరి 28వ తేదీన డీప్ సీక్-ఆర్ఐ మోడల్ యాప్‌ను మార్కెట్లో ప్రవేశపెట్టింది. ఇది అమెరికన్ ఏఐకి హెచ్చరిక అని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వర్ణించినట్లు సమాచారశాఖ మంత్రి కరోలిన్ లీవిట్ పేర్కొన్నారు.

చైనా యాప్ విడుదలకు వారం రోజుల ముందు డోనాల్డ్ ట్రంప్ స్టార్‌గేట్ పేరుతో సాంకేతిక రంగంలో తనకు అనుకూలమైన కొందరిని సమావేశపరచి కృత్రిమ మేథ, సంబంధిత రంగాలకు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 500 బిలియన్ డాలర్ల మేర ప్రాథమిక సదుపాయాలను కల్పించనున్నట్లు, అది సాంకేతిక రంగ భవిష్యత్‌కు తోడ్పడుతుందని ప్రకటించాడు. చైనాకు అడ్డుకట్ట వేసేందుకు కన్న కలలను అదే చైనా వారం రోజుల్లోనే ఆటతీరునే మార్చి వేస్తుందని ట్రంప్ ఊహించలేకపోయాడు. నిజానికి ఇతర చైనా కంపెనీలు ప్రపంచానికి సుపరిచితం తప్ప డీప్ సీక్ గురించి పెద్దగా తెలియదు. అలాంటి కంపెనీ అమెరికా సాంకేతిక రంగాన్ని, ఖరీదైన ట్రంప్ పథకాలను ఒకేసారి దెబ్బతీసింది. తొలిసారి అధికారానికి వచ్చినపుడు ట్రంప్, తరువాత జోబైడెన్ కూడా సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక యంత్రాలు చైనాకు అందకుండా చూసేందుకు చేయని ప్రయత్నం లేదు. ఈ నేపథ్యంలో అనేక రంగాల్లో చైనా ముందున్నప్పటికీ మైక్రో చిప్స్, ఏఐ రంగంలో వెనుకబడి ఉందని వెంటనే అమెరికాను అధిగమించటం జరిగేది కాదని అనేక మంది భావిస్తున్న తరుణంలో అది వాస్తవం కాదని స్పష్టం చేసింది, ఇప్పటికే చిప్స్ తయారీకి శ్రీకారం చుట్టిన చైనా ఆ రంగంలో కూడా త్వరలో తన సత్తా నిరూపించటం ఖాయం. ఏఐలో సంచలనాలు సృష్టించిన చాట్ జిపిటిని రూపొందించిన ఓపెన్ ఏఐ సంస్థ మరికొన్నింటిని పెంపొందించటానికి ట్రంప్ స్టార్‌గేట్ పేరుతో ఈ మొత్తాన్ని ఖర్చు చేసేందుకు పూనుకున్నాడు. ఈ రంగంలో అతిపెద్ద సంస్థలైన గూగుల్, మేటా, ఇతర పెద్ద సంస్థలను దీన్నుంచి మినహాయించాడు. చాట్ జిపిటిపై ప్రతి ఖాతాదారు మీద నెలకు రెండు వందల డాలర్లు ఖర్చు అవుతున్నదని, నష్టాల్లో ఉన్నట్లు ఓపెన్ ఏఐ చెప్పింది. నిజానికి ఇప్పటి వరకు ఈసేవ ద్వారా లాభాలు ఎలా వచ్చేదీ స్పష్టం కాలేదని చెబుతున్నారు. ఇప్పుడు ఉచితంగా అందుబాటులోకి వచ్చిన డీప్ సీక్ ప్రభావం ఎలా ఉంటుందో తెలియదు. బైట్ డాన్స్ రూపొందించిన టిక్ టాక్, అలీబాబా, మూన్‌షాట్, ఝిపు వంటి చైనా కంపెనీలు ఇప్పటికే ఏదో ఒక రూపంలో అమెరికా సంస్థలను సవాలు చేస్తున్నాయి. మరోసారి అమెరికాను గొప్పదిగా చేయాలన్న ట్రంప్ మీద భ్రమలు పెట్టుకున్నవారు నేడు గాకపోతే రేపైనా కళ్లు తెరవక తప్పదు.

డీప్ సీక్ కంపెనీ 2023 చివరిలో ప్రారంభమైంది. అంతకు ముందు దాని అధినేత లియాంగ్ వెన్‌ఫెంగ్ ఒక వెంచర్ కాపిటల్ సంస్థను నడుపుతున్నాడు. దాని వాణిజ్య వ్యూహాలను రూపొందించేందుకు కృత్రిమ మేథను వినియోగించాడు. తరువాత కంప్యూటర్ ప్రాతిపదికగా పని చేసే రెండు కంపెనీలను పదేళ్ల క్రితం ఏర్పాటు చేశాడు. ఆ క్రమంలో తలెత్తిన ఆసక్తి నుంచి డీప్ సీక్ యాప్ వెలువడింది. ఇటీవలి కాలంలో చైనా తనదైన శైలిలో అమెరికన్లకు షాక్‌ల మీద షాక్‌లు ఇస్తున్నది. ప్రపంచంలో అతి పెద్ద నౌకాదళ శక్తిగా రూపొందింది. ఆరవ తరం యుద్ధ విమానాన్ని ప్రయోగించింది. ఇప్పుడు కృత్రిమ మేథ రంగంలో షాకిచ్చింది. అమెరికా కంపెనీలు వందల కోట్ల డాలర్లు ఖర్చు చేస్తే కేవలం 60 లక్షల డాలర్లు, అంతగా ఆధునికం కాని, పరిమిత కంప్యూటర్ చిప్స్‌తో యాప్‌ను తయారు చేశారు. ఒక ఊరూ పేరు లేని సంస్థే ఆ ఘనతను సాధించటంతో సిలికాన్ వ్యాలీ లోని అగ్రశ్రేణి కంపెనీలు భయాలను వ్యక్తం చేశాయి.

జనవాక్యం

జీవిత ఖైదీకి 14 సార్లు పెరోల్?

హత్యానేరం మీద, రేప్ కేసులో జీవిత శిక్ష పడిన డేరా బాబాను 14వ సారి పెరోల్ మీద విడుదల చేశారు. ప్రతిసారి ఏదోక రాష్ట్రంలో ఎన్నికలు జరిగినపుడు ఈ నేరస్తుడిని బెయిల్ మీద రప్పించి, ఓటర్లను తనకు అనుకూలంగా మార్చుకొని, ఎన్నికలు అయిపోయిన తరువాత మరలా జైలుకి పంపడం ప్రభుత్వానికి రివాజు అయిపోయింది. హిమాచల్ పంచాయితీ ఎన్నికలప్పుడు కూడా ఇలాగే ఈ బాబాను బయటకు వదిలారు. అక్కడ అపుడు కాంగ్రెస్ గెలవాల్సింది. ఈ బేతాళ మాంత్రికుడు చేత బిజెపి వారి ప్రచారం చేయించుకున్నారు. అక్కడ బిజెపి గెలిచింది. ఈ బాబాను అరెస్ట్ చేసినపుడే నాలుగు రాష్ట్రాలలో భక్తులు హంగామా చెశారు. పైకి నీతివాక్యాలు పలికే బిజెపి వారు ఇలా ఎన్నికలలో దొంగ బాబాలను ఉపయోగించుకోవటం సిగ్గు చేటు. ఈ ఒక్కడే కాదు దొంగ బాబాలందరికి ప్రభుత్వం కొమ్ముకాస్తుంది. రవిశంకర్ అనే బాబా యమునా నదిని, అందులోని జల సంపదను, అటవీ సంపదను నాశనం చేస్తే, పర్యావరణ పరిరక్షణ సంస్థ వారు రూ.100 కోట్ల జరిమానా వేసింది. ఆయనను అరెస్టు చెయ్యలేదు. జరిమానా కట్టలేదు. అలాగె రామదేవ్ బాబా ఉత్పత్తులు ఎందుకూ పనికిరావని నేపాల్ ప్రభుత్వం నిషేధించింది. మన దేశంలో కూడా కొన్ని ఉత్పత్తులను నిషేధించారు. అయినా బాబాపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. రాజకీయ నాయకులు జీవిత శిక్షలు పడిన, పడవలసిన బాబాల వద్దకు వెళ్లడం, వారిని పెరోల్ మీద విడుదల చెయ్యటం ప్రభుత్వాలకు, పాలకులకు తగని పని.

- నార్నె వెంకట సుబ్బయ్య

కంకషన్ సబ్‌స్టిట్యూట్‌పై దుమారం

● దూబే స్థానంలో హర్షిత్ రాణాకు చోటుపై విమర్శలు

టీమిండియా పేసర్ హర్షిత్ రాణా అంతర్జాతీయ టి20ల్లో అరంగేట్రం పలు వివాదాలకు తెరలేపే విధంగా జరిగింది. ఇంగ్లండ్‌తో శుక్రవారం నాల్గో టి20లో శివమ్ దూబే స్థానంలో ప్రత్యామ్నాయంగా 'కంకషన్ సబ్‌స్టిట్యూట్ ప్లేయర్'గా హర్షిత్ రాణా మైదానంలోకి వచ్చాడు. పేసర్ అయిన హర్షిత్ నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసి కీలకమైన మూడు వికెట్లు తీసి టీమిండియా గెలుపులో ప్రధాన పాత్ర పోషించాడు. బ్యాటర్ స్థానంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్ ఆటగాడిగా బౌలర్ మైదానంలోకి దిగడం నాలుగు ఓవర్లు బౌలింగ్ చేయడం పలు విమర్శలకు దారితీసింది. మ్యాచ్ అనంతరం హర్షిత్ మాట్లాడుతూ.. దూబేకు ప్రత్యామ్నాయంగా రెండు ఓవర్ల తర్వాత కాంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా మైదానంలోకి దిగాల్సి ఉంటుందని మాత్రమే తెలియజేయబడిందని చెప్పుకొచ్చాడు.

నిబంధనలు ఏం చెబుతున్నాయంటే..

క్రికెట్‌లో సబ్‌స్టిట్యూట్ విధానం ఎప్పటినుంచో అమలులో ఉంది. ఎవరైనా ఆటగాడు గాయపడితే అతడి స్థానంలో ఫీల్డింగ్ చేసేందుకు మాత్రమే ఛాన్స్ ఉండేది. ఆస్ట్రేలియా క్రికెటర్ ఫిలిప్ హ్యూస్ మరణం లాంటి ఉదంతాలు పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో ఐసిసి కంకషన్ రూల్‌ను తీసుకొచ్చింది. బ్యాటర్ హెల్మెట్, తల, మెడ భాగంలో బంతి తాకినప్పుడు తప్పనిసరిగా ఫిజియోలు వచ్చి పరిశీలించాలి. కంకషన్ గాయానికి గురైన ప్లేయర్ ఆడలేని పరిస్థితి ఉంటే సబ్‌స్టిట్యూట్‌గా మరొకరిని తుది జట్టులోకి తీసుకునే వెసులుబాటు కల్పించింది. అప్పటికే సదరు కంకషన్‌కు గురైన ప్లేయర్ బ్యాటింగ్ లేదా బౌలింగ్ చేసి ఉన్నా సరే కొత్తగా వచ్చే ఆటగాడు మొదటినుంచి మళ్లీ మొదలుపెట్టే వెసులుబాటు దక్కుతుంది. కానీ, కంకషన్‌కు గురైన సమయంలో సదరు బౌలర్‌పై నిషేధం ఉంటే మాత్రం కొత్తగా వచ్చేవారు బౌలింగ్ చేయడానికి అనర్హులు. ఈ రూల్‌ను పలు జట్లు ఇప్పటికీ వినియోగించుకుంటున్నాయి.

దూబె తలనొప్పిగా ఉందన్నాడు: మోర్నీ మోర్కెల్

శివమ్ దూబె స్థానంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన హర్షిత్ రాణా బౌలింగ్‌పై భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ వివరణ ఇచ్చాడు. శివమ్ దూబే బ్యాటింగ్ చేసే సమయంలో హెల్మెట్‌కు బంతి బలంగా తాకింది. ఇన్నింగ్స్ బ్రేక్ సమయంలో కాస్త తలనొప్పి లక్షణాలు మొదలైనట్లు తెలిపాడు. దీంతో అతడికి బదులు మరొకరి పేరును మ్యాచ్ రిఫరీకి తెలియజేశాం. సరైన సబ్‌స్టిట్యూట్ పేరును ఇచ్చాం. ఆ తర్వాత రిఫరీ నిర్ణయం తీసుకున్నారు. ఎవరిని ఆడించే అధికారం మాకు లేదు. మేం కేవలం పేరు ఇవ్వడం వరకే. ఆ తర్వాత మ్యాచ్ రిఫరీ నిర్ణయం తీసుకుంటారు. అది మా చేతుల్లో ఉండదు. రిఫరీ నుంచి అనుమతి రావడంతోనే ఆ ఛాన్స్‌ను సద్వినియోగం చేసుకున్నాం" అని మోర్కెల్ తెలిపాడు.

ఐసిసి కంకషన్ రూల్..

ఐసిసి టి20 కంకషన్ నియమం 1.2.7 ప్రకారం ప్రత్యామ్నాయ ఆటగాడిని మైదానంలోకి దించే అధికారం ఉంది. నిబంధనల ప్రకారం మ్యాచ్ రిఫరీ కంకషన్ రీప్లేస్‌మెంట్‌కు ఆమోదం తెలపాలి. ఐసిసి రూల్ 1.2.7.4 మరియు 1.2.7.5 ప్రకారం గాయపడ్డ ఆటగాడు బ్యాటర్ అయితే బ్యాటర్.. రెగ్యులర్ బౌలర్ అయితే రెగ్యులర్ బౌలర్‌ను మాత్రమే మైదానంలోకి అనుమతించాల్సి ఉంది. భారత్-ఇంగ్లండ్ టి20 మ్యాచ్ రిఫరీ జవగళ్ శ్రీనాథ్.. గాయపడ్డ బ్యాటర్ దూబె స్థానంలో బౌలర్‌క హర్షిత్ రాణాకు ఎలా అనుమతించారని అందరి వాదన. 'లైక్-ఫర్-లైక్-రీప్లేస్‌మెంట్' అనే పదాన్ని శ్రీనాథ్ సూచించినట్లు మరికొందరి వాదన.

ఇదేమీ కొత్త కాదు..

భారత్ కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌ను వాడుకోవడం ఇదేమీ కొత్త కాదు. 2020లో ఆస్ట్రేలియాతో జరిగిన టి20లో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా స్థానంలో స్పిన్నర్ చాహల్‌ను కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌గా భారత్ బరిలోకి దించింది. ఆ మ్యాచ్‌లో చాహల్ మూడు వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అప్పుడు కూడా జడేజా స్పిన్ ఆల్‌రౌండర్ కాగా.. చాహల్ స్పెషలిస్ట్ స్పిన్నర్. జడ్డూకు బదులు చాహల్ వచ్చి మ్యాచ్‌ను గెలిపించాడు. కానీ, హర్షిత్ మాత్రం ఇలా అరంగేట్రం చేయడమే విశేషం.

ఇక ఆస్ట్రేలియా ఆటగాడు మార్నస్ లబుషేన్ మాత్రం ఇలా కంకషన్ సబ్‌గా వచ్చి జట్టులో కీలక సభ్యుడిగా మారిపోయాడు. 2019 యాషెస్ సిరీస్‌లో రెండో టెస్టులో ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో స్టీవ్ స్మిత్ తలకు బంతి తాకడంతో బ్యాటింగ్ చేయలేకపోయాడు. ఆ పరిస్థితుల్లో వచ్చిన లబుషేన్ 59 పరుగులు చేసి జట్టును ఓటమి నుంచి తప్పించాడు. అప్పటికి లబుషేన్ పూర్తిస్థాయి బ్యాటర్ కాకపోవడం గమనార్హం. ఇప్పుడు మిడిలార్డర్‌లో అత్యంత కీలకంగా మారిపోయాడు.

ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో తొలిసారి పాకిస్తాన్ ఈ కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌ను వినియోగించుకుంది. భారత్ వేదికగా జరిగిన 2023 వన్డే వరల్డ్ కప్‌లో పాక్ ఆల్‌రౌండర్ షాదాబ్ ఖాన్‌ను రనౌట్ చేసే క్రమంలో తలకు గాయమైంది. అతడికి బదులు ఉసామా మిర్‌ను కంకషన్‌గా తీసుకుంది. తన తొలి ఓవర్‌లోనే దక్షిణాఫ్రికా బ్యాటర్ వాన్‌డర్‌ను ఎల్బీ చేశాడు. షాదాబ్, మిర్ ఇద్దరూ లెగ్ బ్రేక్ స్పిన్నర్లే.

భారత్ తరఫున తొలి అరంగేట్రం..

అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఏడుగురు ఆటగాళ్లు కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌తో అరంగేట్రం చేశారు. వీరిలో హర్షిత్ భారత్ తరఫున తొలి ప్లేయర్‌గా నిలిచాడు. ఇంగ్లండ్‌తో నాలుగో టి20లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. శివమ్ దూబె హాఫ్ సెంచరీ సాధించాడు. కానీ, ఇన్నింగ్స్ 20వ ఓవర్‌లో ఓవర్టన్ వేసిన బంతి దూబె హెల్మెట్‌ను తాకింది. దీంతో అతడి స్థానంలో రాణాకు కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా అవకాశం దక్కింది. ఐసీసీ రూల్ ప్రకారం కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌పై మ్యాచ్ రిఫరీదే తుది నిర్ణయం. ఈ నిర్ణయంపై అప్పీల్ చేసే హక్కు ప్రత్యర్థి జట్టుకు ఉండదు.

- స్పోర్ట్స్ డెస్క్

సచిన్‌కు సికె నాయుడు లైఫ్‌టైమ్ అవార్డు ప్రదానం

● అట్టహాసంగా బిసిసిఐ అవార్డుల వేడుక

ముంబయి: క్రికెట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లకు అందజేసే సికె నాయుడు లైఫ్‌టైమ్ అవార్డును దిగ్గజ క్రికెట్ సచిన్ టెండూల్కర్ అందుకున్నాడు. ముంబయిలో శనివారం జరిగిన బిసిసిఐ వార్షిక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల్లో ఉత్తమ క్రికెటర్లకు పురస్కారాలు అందజేశారు. క్రికెట్ దిగ్గజం సచిన్‌ను జీవిత సాఫల్య పురస్కారంతో బిసిసిఐ గౌరవించింది. ఈ అవార్డును ఐసిసి అధ్యక్షులు జై షా చేతుల మీదుగా సచిన్ అందుకున్నాడు. సికె నాయుడు పేరుతో ఇస్తున్న ఈ పురస్కారానికి ఈసారి సచిన్ ఎంపికైన విషయం తెలిసిందే. 2023-24 సీజన్‌కు గాను ఉత్తమ అంతర్జాతీయ పురుష క్రికెటర్‌గా టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాను బిసిసిఐ ఎంపిక చేసింది.

బిసిసిఐ అవార్డులు అందుకున్న కొందరు..

సికె నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు : సచిన్ టెండూల్కర్
పాలి ఉమ్రిగర్ అవార్డు (ఉత్తమ అంతర్జాతీయ పురుష క్రికెటర్) : బుమ్రా
ఉత్తమ అంతర్జాతీయ మహిళా క్రికెటర్: స్మృతి మంధాన
ఉత్తమ అంతర్జాతీయ అరంగేట్రం (పురుషులు) : సర్ఫరాజ్ ఖాన్
ఉత్తమ అంతర్జాతీయ అరంగేట్రం (మహిళలు) : ఆశా శోభనా
బిసిసిఐ స్పెషల్ అవార్డు : రవిచంద్రన్ అశ్విన్
వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన మహిళా క్రికెటర్ : స్మృతి మంధాన
వన్డేల్లో అత్యధిక వికెట్లు తీసిన మహిళా క్రికెటర్ : దీప్తి శర్మ
మాధవ్‌రావ్ సింధియా అవార్డు : రంజీ ట్రోఫీ(ఎలైట్ గ్రూప్): అత్యధిక వికెట్లు తీసిన క్రికెటర్: ఆర్. సాయి కిశోర్
మాధవ్‌రావ్ సింధియా అవార్డు : రంజీ ట్రోఫీ(ఎలైట్ గ్రూప్): అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్ : రికీ భూయ్
లాలా అమర్‌నాథ్ అవార్డు : బెస్ట్ ఆల్‌రౌండర్ (డొమెస్టిక్ లిమిటెడ్ ఓవర్స్ కాంపిటీషన్)-శశాంక్‌సింగ్
లాలా అమర్‌నాథ్ అవార్డు : బెస్ట్ ఆల్‌రౌండర్ (రంజీ ట్రోఫీ):తనుశ్ కోటియన్
బెస్ట్ పెర్ఫామెన్స్ ఇన్ బిసిసిఐ డొమెస్టిక్ టోర్నమెంట్స్: ముంబయి

పెట్టుబడులకు ఊతమిచ్చే బడ్జెట్

● బడ్జెట్‌పై పారిశ్రామిక వర్గాలు

ప్రజాశక్తి - హైదరాబాద్

సాహసోపేత సంస్కరణలతో మోడీ సర్కార్ నూతన బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని పారిశ్రామిక వర్గాలు, సంఘాలు పేర్కొన్నాయి. ఇది పెట్టుబడులకు మరింత ఊతం ఇవ్వనుందని ప్రశంసించాయి. మధ్యతరగతి ప్రజల వినిమయ శక్తిని పెంచనుందని తెలిపాయి. తాజా బడ్జెట్ ఆదాయ పన్ను చెల్లించే లక్షలాది మందిపై భారం తగ్గించనుందని సిఐఐ అధ్యక్షుడు సంజీవ్ పురి పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి పన్ను వ్యవస్థకు తీసుకెళ్లేందుకు నిర్ణయాత్మక అడుగు అని తెలిపారు.

● వ్యవసాయం, ఎంఎస్‌ఎంఇ, యువత, మహిళల్ని దృష్టిలో పెట్టుకొని 2025-26 బడ్జెట్‌ను రూపొందించారని ఫిక్కీ అధ్యక్షుడు హర్షవర్ధన్ అగర్వాల్ పేర్కొన్నారు. సమగ్ర, సమ్మిళిత వృద్ధి లక్ష్యంతో ఉందన్నారు.

● ఇది అందరికి స్నేహపూర్వక, సానుకూల, ప్రగతిశీల, అభివృద్ధి ఆధారిత బడ్జెట్ అని ఎఫ్‌టిసిసిఐ అధ్యక్షుడు సురేష్ సింఘాల్ అభిప్రాయపడ్డారు పరిశ్రమలకు, సామాన్యులకు, వ్యాపారులకు, రోగులకు అనుకూలమైందన్నారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను పరిమితిని రూ.9 లక్షలకు పెంచాలన్న తమ సిఫార్సును ఏకంగా రూ.12 లక్షలకు చేర్చడం తమను ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు.

● మధ్యతరగతి కుటుంబాల వినియోగాన్ని పెంచడానికి రూపొందించిన సవాల్‌తో కూడిన బడ్జెట్‌గా అసోచామ్ అధ్యక్షుడు సంజయ్ నాయర్ అభివర్ణించారు. జిడిపి ద్రవ్యలోటు 4.4శాతంగా కొనసాగిస్తూనే వ్యక్తిగత ఆదాయ పన్నుదారులకు భారీ ఉపశమనం కలిగించారన్నారు.

● వ్యవసాయ రంగాన్ని ఈ బడ్జెట్ మరింత బలోపేతం చేయనుందని ఎమెరిటస్, ధనుకా అగ్రిటెక్ లిమిటెడ్ ఛైర్మన్ ఆర్‌జి అగర్వాల్ తెలిపారు. వంద తక్కువ ఉత్పాదకత కలిగిన జిల్లాల్లో 1.7 కోట్ల మంది రైతులకు 'ధన ధన్య కషి యోజన' అమలు చేయడం గ్రామీణ అభివృద్ధికి ముందడుగు అన్నారు. పెరుగుతున్న వినియోగానికి అనుగుణంగా కూరగాయల ఉత్పత్తిని పెంచే ప్రతిపాదనను సంతోషంగా స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.

● పన్ను విధానంలో మార్పులు తీసుకురావడం, వినియోగదారుడి చేతుల్లో ఆదాయాన్ని ఉంచడం వంటి చర్యలు బలమైన వృద్ధికి దోహదం చేస్తాయని మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూప్ సిఇఒ అనీశ్ షా పేర్కొన్నారు.

సీలేరు కాంప్లెక్స్‌కు ఉత్తమ పురస్కారం

ప్రజాశక్తి-సీలేరు

ఉత్తమ పురస్కారం చూపుతున్న జెన్‌కో అధికారులు

సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని జల విద్యుత్ కేంద్రాల్లో 2023- 24 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాన్ని మించి విద్యుత్ ఉత్పత్తి చేయడంతో ఉత్తమ పురస్కారం అవార్డు సాధించినట్లు ఏపీ జెన్కో ఈఈ రాజేంద్రప్రసాద్ వెల్లడించారు. ఈ మేరకు స్థానిక జల విద్యుత్ కేంద్రంలో శనివారం ఇంజనీర్లు, కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారి ఆధ్వర్యంలో అవార్డును జల విద్యుత్ కేంద్రంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఈఈ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని మాచ్‌ఖండ్, సీలేరు, డొంకరాయి, పొల్లూరు జలవిద్యుత్ కేంద్రాలలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో సమస్యలు అధిగమించి అవార్డుని సాధించామని చెప్పారు. సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఇంజనీర్లు, చీఫ్ ఇంజనీర్ వరకు సమిష్టి కృషి వలన ఈ అవార్డు సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెన్కో ఏడిఇలు అప్పారావు, శ్రీధర్, కుమార్, సత్యనారాయణ, సుమన్, ఎఈఈలు నాగబాబు, బాషా, జూనియర్ ఇంజనీర్ శ్రీధర్, విజిలెన్స్ సిబ్బంది సుధాకర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో క్రీడలకు కంటితుడుపే..

● ఖేలో ఇండియాకు రూ.200కోట్ల పెంపు మాత్రమే

న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ప్రకటించిన బడ్జెట్‌లో క్రీడలకు కంటితుడుపు పెంపు మాత్రమే కనిపించింది. గత ఏడాదితో పోల్చిచూస్తే కేవలం రూ.351.98కోట్ల పెంపు మాత్రమే జరిగింది. అలాగే 2024-25 ఏడాదిలో ఖేలో ఇండియా క్రీడలకు రూ.800 కోట్లు ప్రకటిస్తే.. ఈసారి రూ.1000కోట్లు మాత్రమే కేటాయిస్తున్నట్లు ఆర్థికమంత్రి వెల్లడించారు. అలాగే క్రీడల బడ్జెట్‌లోనూ అత్యధిక శాతం 'ఖేలో ఇండియా' క్రీడలకు వినియోగించాలంటూ సూచించారు. ఈ క్రమంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3,794.30కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. ఇది గత ఏడాదితో పోల్చిచూస్తే రూ.351.98కోట్లు అధికం. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వడమే లక్ష్యం అని ఊదరగొడుతున్న ప్రధాని మోడీ.. బడ్జెట్‌లో ఈ పెంపు ఏ మేరకు సరిపోతుందో అధికారులకే ఎరుక. గత ఏడాది ఖేలో ఇండియాకు రూ.800కోట్లు కేటాయిస్తే.. ఈసారి ఆ మొత్తాన్ని రూ.1000కోట్లకు పెంపుదల చేసింది. దీంతో జాతీయ క్రీడా సమాఖ్యలు రూ.340కోట్ల నుండి రూ.400కోట్ల సహాయాన్ని అందుకోనున్నాయి. ఇక స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మరియు జాతీయ యాంటీ డోపింగ్ ఏజెన్సీ సహా స్వయం ప్రతిపత్తి క్రీడా సంస్థలకు రూ.1,558కోట్లు కేటాయిస్తున్నట్లు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

పతకాల పట్టిక

రాష్ట్రం	స్వ	ర	కా	మొ
1. సర్వీసెస్	14	7	5	26
2. కర్ణాటక	13	5	5	23
3. మహారాష్ట్ర	11	18	12	41
4. మణిపూర్	11	9	4	24
5. మధ్యప్రదేశ్	9	5	4	18
6. హర్యానా	5	8	13	26
7. కేరళ	5	1	3	9
7. ఢిల్లీ	4	7	4	15
9. తమిళనాడు	4	6	8	18
10. ఒడిషా	4	3	7	14
17. ఆంధ్రప్రదేశ్	2	0	0	2
23. తెలంగాణ	0	0	1	1

ఆంధ్రకు రెండు స్వర్ణాలు

38వ జాతీయ క్రీడలు

డెహ్రాడూన్: 38వ జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు బోణీ కొట్టింది. వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో రెండు స్వర్ణ పతకాలను కైవసం చేసుకుంది. వెయిట్ లిఫ్టర్ కె. నీలమ్ రాజు శుక్రవారం రాత్రి తొలి స్వర్ణ పతక కాన్ని ఖాయం చేయగా.. శనివారం విజయనగరానికి చెందిన ఎస్. పల్లవి మరో బంగారు పతకాన్ని చేజిక్కించుకుంది. మహిళల 71కిలోల విభాగంలో పల్లవి పతకాన్ని సాధించింది. స్వర్ణ పతకం సాధించిన పల్లవికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ట్విటర్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

వాల్తేరు రైల్వే డివిజన్‌కు 6 బెస్ట్ ఎఫిషియన్సీ అవార్డులు

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ (విశాఖ): ఈస్ట్ కోస్ట్ రైల్వే (ఇసిఒఆర్) తన ఉద్యోగుల సేవలు, అంకితభావాన్ని గౌరవిస్తూ భువనేశ్వర్‌లో నిర్వహించిన విశిష్ట్ రైల్ సేవా పురస్కార్ -2024 వేడుకల్లో వాల్తేరు రైల్వే డివిజన్ వివిధ విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు 6 బెస్ట్ ఎఫిషియెన్సీ షీల్డ్స్‌ను గెలుచుకుంది. ఈ కార్యక్రమంలో ఈస్ట్ కోస్ట్ రైల్వే మహిళా సంక్షేమ సంస్థ అధ్యక్షులు కవితా ఫంక్వాల్, అదనపు జనరల్ మేనేజర్ మోహెస్ కుమార్ బెహెరా, సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ బికె.మిశ్రా డిప్యూటీ జనరల్ మేనేజర్ కెకె.ఖదంగా ఇసిఒఆర్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
Piramal Capital & Housing Finance
సిఐఎన్ : L65910MH1984PLC032639
నమోదిత కార్యలయం : యూనిట్ నం.601, 6వ అంతస్తు, పిరమల్ అమితి భవనం, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, కమని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురు, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400070-టి+91 22 3802 4000
శాఖా కార్యాలయం : డో.నం.7-1-615, 616 మరియు 617/ఎ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500016. తెలంగాణ
సంప్రదించాల్సిన వ్యక్తి : 1. దుర్గ విజయప్రసాద్ వనచర్ల-9493330003, 2. రమణారావు-9849271633, 3. రోహన్ సావంత్-9833143013.

ఇ-వేలం విక్రయ నోటీసు - తదుపరి విక్రయం

పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2022 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద రుణగ్రహీత/ల నుండి బకాయిల రికవరీ కొరకు స్వాధీనం చేసుకోవడం జరిగినది. 'ఎక్కడ ఉందో అక్కడే", "ఆధారం ఏమిటి" మరియు "ఏది ఉందో అదే" ప్రాతిపదికన స్థిరాస్తి కొనుగోలు ఏదైతే భౌతిక స్వాధీనంచేసుకొన్న దిగువసంతకందారు ద్వారా ఆఫర్లు ఆహ్వానించబడుచున్నవి. వివరాలు దిగువ విధంగా ఉన్నవి :

లోన్ కోడ్ / శాఖ / రుణగ్రహీత(లు) / సహ రుణగ్రహీత(లు) / హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ఆస్తి చిరునామా - ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు డిపాజిట్ మొత్తం (ఇఎమ్‌డి) 10 శాతం ఆర్‌పి)	బకాయి మొత్తం (28.01.2025)
1. లోన్ కోడ్ నం.: 02400006984 విజయవాడ (శాఖ), మోహన్ చింతాడ (రుణగ్రహీత) అంజన చింతాడ (సహ రుణగ్రహీత 1)	తేది : 04.11.2022, రూ. 8,51,452/- (ఎనిమిది లక్షల యాభై ఒక్క వేల నాలుగు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్-521181, కృష్ణ (పాత) నరసింహరావు, కంచికచెర్ల ఎమ్ఐసి కాలేజీ వద్ద నరసింహారావుపాలెం, ఎల్.పి.నం.1168/5364/ఎల్‌పి/విఆర్‌ఎల్‌యుపిడియు/ నరసింహపాలెం/2018 క్యాపిటల్ సిటీ, ప్లాట్ నం.14 ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ విస్తీర్ణం. సరిహద్దులు: ఉత్తరం : 40 వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నం.13, తూర్పు : 40 వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నం.5.	రూ.11,35,800/- (పదకొండు లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే)	రూ.1,13,580/- (ఒక లక్షా పదమూడు వేల ఐదు వందల ఎనభై రూపాయలు మాత్రమే)	రూ.11,32,796/- (పదకొండు లక్షల ముప్పై రెండు వేల ఏడు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది : 18.02.2025, ఉ॥11.00 గం.ల నుండి మ॥1.00 గం.ల వరకు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో), బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది : 17.02.2025, సా॥ 4.00 గం.లకు ముందు.
అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు, దయచేసి అందించిన లింక్ **www.piramalfinance.com/e-Auction.html** లేదా మా ఇ మెయిల్ **piramal.auction@piramal.com** ను చూడవచ్చును.

రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు సర్ఫేసీ యాక్ట్ క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకపు ప్రకటన

పై పేర్కొన్న రుణగ్రహీత/హామీదారును ఇందుమూలంగా పేర్కొనుట ఏమనగా, వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతో పూర్తిగా సెక్షన్ 13(2)లో పేర్కొన్నట్లుగా మొత్తాలను చెల్లించవలెను, విఫలం చెందిన ఏదైతే ఆస్తిని వేలం/అమ్మకం జరుపబడుతుంది మరియు మిగతా బకాయిలను రుణగ్రహీత/హామీదారు నుండి వడ్డీ & ఖర్చులతో రికవర్‌చేయబడుతుంది.
తేది : 02.02.2025, ప్రదేశం : కృష్ణ - ఎ.పి. సం/- (అధీకృత అధికారి), పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
IDBI BANK
డి.నెం.46-22-11, కర్రి సూరి రెడ్డి ప్లాజా, దానవాయిపేట పార్క్‌రోడ్డు, రాజమండ్రి - 533103, ఆంధ్రప్రదేశ్. వెబ్‌సైట్: www.idbibank.in.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) ప్రకారం అమ్మకం ప్రకటన

వీరికి, ఋణగ్రహీత & హామీదారు చిరునామా : 1. శ్రీ గణేశుల రామాంజనేయులు, తండ్రి : వెంకటరావు, డి.నెం.4-222/1, దొడ్డిపట్ల, ఎలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. 2. శ్రీ పెన్మెత్స సత్యనారాయణ రాజు, తండ్రి : గోపాలరాజు, డి.నెం. 3-1, మెయిన్ రోడ్డు, లంకల కోడేరు, పాలకొల్లు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. 3. శ్రీ కుడక ప్రసాదరావు, తండ్రి : బాబురావు, డి.నెం.3-132/2, ఇల్లపకుర్రు, ఎలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. 4. శ్రీ బండారు కనకారావు, తండ్రి : వెంకన్న, డి.నెం.3-124, ఇల్లపకుర్రు, ఎలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. 5. శ్రీ నేదునూరి శ్రీనివాసరావు, తండ్రి : సూర్యనారాయణ, డి.నెం. 4-158, దొడ్డిపట్ల, ఎలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. 6. శ్రీ తాడి వెంకటేశ్వరరావు, తండ్రి : పెద వీరాస్వామి, డి.నెం. 1-21, బూరుగుపల్లి గ్రామం, ఎలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. 7. శ్రీ రావులపాటి భాస్కరరావు, తండ్రి : రామచంద్రరావు, డి.నెం. 1-80, కాకరవాడ, ముదినేపల్లి మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. 8. శ్రీ లావేటి మురళి, తండ్రి : వీరభద్రయ్య, డి.నెం. 3-187, భుజబలపట్నం, కైకలూరు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. 9. శ్రీ చినిమిల్లి రాజేష్ కుమార్, తండ్రి : పుల్లారావు, డి.నెం. 6-9-15, జోస్యుల వారి వీధి, వార్డు నెం.11, నరసాపురం, పశ్చిమ గోదావరి జిల్లా. 10. శ్రీ శివనాగరాజు ముత్తిరెడ్డి, తండ్రి : సత్యనారాయణ, డి.నెం. 3-46/2, సాయిబాబా వీధి, గుమ్ములూరు, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా. 11. శ్రీ అల్లూరి విజయ రామరాజు, తండ్రి : సత్యనారాయణ, నెం.105, శాంతి అపార్ట్‌మెంట్, భాగ్యనగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్. 12. శ్రీ కె వి సత్యనారాయణ, తండ్రి : చినసత్యం, డి.నెం.3-144, ఇల్లపకుర్రు, ఎలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

విషయం : SARFAESI చట్టం, 2002 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం-534201 వద్ద ఆర్.నెం. 188/3 మరియు 188/4 లోని ప్లాట్ నెం.బి-1, డి.నెం.3-14-7 దగ్గర 542.86 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 22.3 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంతో "నందుల హోమ్స్" అను పేరు గల అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ మొదటి అంతస్తు నందు 600 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.బి-1 వద్ద గల శ్రీ అల్లూరి విజయరామరాజు గారి యొక్క స్థిర సెక్యూర్డు ఆస్తుల అమ్మకం ప్రకటన.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ది యాక్ట్) ప్రకారము **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ (ఐడిబిఐ బ్యాంక్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 (ది రూల్స్) నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో మీరు సంబంధిత లోన్లకు చెల్లించవలసిన బకాయి **నవంబరు 30, 2015** నాటికి **రూ.6,88,03,082/-** (అక్షరాల ఆరు కోట్ల ఎనభై ఎనిమిది లక్షల మూడు వేల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) మరియు **మే 01, 2015** నాటి నుండి వర్తించు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **డిసెంబరు 11, 2015**న డిమాండ్ నోటీసు జారీ చేసినారు (ప్రతి రుణ ఖాతాపై దిగువ సూచించిన విధంగా).

వ. సం.	ఋణగ్రహీత పేరు	SARFAESI చట్టం లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు జారీ చేసిన తేదీ.	SARFAESI చట్టం లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీ చేసిన నోటీసులోని చెల్లించవలసిన బకాయి మొత్తం (రూ.)
1	గణేశుల రామాంజనేయులు	11-12-2015	68,83,214
2	పెన్మెత్స సత్యనారాయణ రాజు	11-12-2015	69,19,305
3	కుడక ప్రసాద్‌రావు	11-12-2015	68,64,631
4	బండారు కనకారావు	11-12-2015	68,86,078
5	నేదునూరి శ్రీనివాసరావు	11-12-2015	68,85,658
6	తాడి వెంకటేశ్వరరావు	11-12-2015	68,85,712
7	రావులపాటి భాస్కరరావు	11-12-2015	68,85,006
8	లావేటి మురళి	11-12-2015	68,64,734
9	చినిమిల్లి రాజేష్ కుమార్	11-12-2015	68,64,734
10	శివనాగరాజు ముత్తిరెడ్డి	11-12-2015	68,64,010
		మొత్తం	6,88,03,082

మీరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున అధీకృత అధికారి సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి రూలు 8(1) ప్రకారము **మార్చి 01, 2018**న స్థిర సెక్యూర్డ్ ఆస్తులను **భౌతికంగా స్వాధీనత** తీసుకున్నారు. స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు దిగువ తెలుపబడినవి. దిగువ సంతకందారు రూల్స్ లోని రూల్ 8 (1) మరియు రూల్ 8 (2) ప్రకారం **సెప్టెంబరు 13, 2017**న స్వాదీనత నోటీసు జారీ చేసినారు. సదరు నోటీసును **సెప్టెంబరు 17, 2017**న **"సాక్షి" (తూర్పు గోదావరి ఎడిషన్) మరియు " ఇండియన్ ఎక్స్‌ప్రెస్" (తాడేపల్లిగూడెం ఎడిషన్)** దినపత్రికలలో ప్రచురించబడినది.

సెక్యూర్డు ఆస్తుల స్వాధీనం చేసుకున్నప్పటికీ మీరు డిమాండ్ చేసిన బకాయి చెల్లించుటలో విఫలమైనారు. దీని ప్రకారం, రూల్స్ లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) క్రింద మీకు ముందస్తు అమ్మకం ప్రకటన ఇవ్వబడినది, దిగువ తెలిపిన స్థిర/చర సెక్యూర్డ్ ఆస్తులను ఈ తేది నుండి 30 రోజుల తరువాత విక్రయించబడతాయి. రూల్స్ లోని రూల్ 8(5) & రూల్ 6(1)లో పేర్కొన్న ఈ క్రింది ఏదైనా పద్ధతుల ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

అయితే, **డిసెంబరు 11, 2015** నాటి సెక్షన్ 13(2) నోటీసులో డిమాండ్ చేసిన మొత్తం బకాయిలను తదుపరి వడ్డీ, ఛార్జీలు, కాస్ట్ మరియు ఖర్చులతో కలిపి చట్టంలోని సెక్షన్ 13(8) లోని నిబంధనల ప్రకారం, ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు / బహిరంగ అమ్మకం నోటీసు ద్వారా లేదా కొటేషన్లు ఆహ్వానించడం ద్వారా లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం జరగడానికి ముందు చెల్లించవచ్చు మరియు ప్రశ్నార్థకమైన స్థిర/చర సెక్యూర్డు ఆస్తుల స్వాధీనాన్ని తిరిగి తీసుకోవచ్చు. ఈ నోటీసు రూల్స్ లోని రూల్ 3(3) ప్రకారం ప్రచురించబడినది.

స్థిరాస్తి వివరములు

"నందుల హోమ్స్" అను పేరుగల అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ 1వ అంతస్తులో 600 చ॥అ॥లు బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాతో సహా కలిపి) నెం.బి.1 గా గల ఫ్లాటు యావదాస్థినకు **హద్దులు : తూర్పు** : ఫ్లాటు నెం.బి1 మరియు బి-2ల ఉమ్మడి గోడ, **పడమర** : మున్సిపల్ రోడ్డు, **దక్షిణం** : ముస్తీ వెంకట సుబ్బారావు గారికి చెందిన స్థలము, **ఉత్తరం** : అనపర్తి చలపతిరావు గారికి చెందిన స్థలము.
ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం వద్ద ఆర్.ఎస్.నెం.188/3 మరియు 188/4లలోని ప్లాటు నెం.బి-1, సమీప డి.నెం.3-14-7 లో 542.86 చ॥గ॥లు మొత్తం విస్తీర్ణంలో 22.3 చ॥గ॥లు అవిభాజ్యపు వాటా శ్రీ అల్లూరి విజయరామరాజు గారి పేరున కలదు. **హద్దులు: ఉత్తరం** : అనపతి చలపతిరావు గారికి చెందిన స్థలము, **దక్షిణం** : ముస్తి వెంకట సుబ్బారావు గారికి చెందిన స్థలం, **తూర్పు** : నందుల అలివేలు మంగతాయారు గారి స్థలము & ఇతరులు, **పడమర** : మున్సిపల్ రోడ్డు.
అందలి గల ప్రస్తుత మరియు భవిష్యత్తు నందలి ఏర్పాటు చేసుకోబడు అన్ని మరియు విడిగా ఉన్న నిర్మాణాలతో సహా.,

స్థలం : రాజమండ్రి
తేది : 01-02-2025
సం/- అధీకృత అధికారి
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
THE GANDHI CO-OP URBAN BANK LTD. Estd.,1928 VIJAYAWADA
హెడ్ ఆఫీసు : నం. హెచ్.948, మ్యూజియం రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520002. ఫోన్ : 0866-2433379, 2436365.

స్వాధీనతా ప్రకటన
అనుబంధం-4- స్థిరాస్తి కొరకు

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద రూపొందించిన, సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్-8(1) క్రింద.

ఏదైతే, క్రింది సంతకందారు **ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్.,** విజయవాడ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసు జారీచేసి, సార్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద, రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ రుణగ్రహీతల చట్టబద్ధ వారసులును సదరు నోటీసులో పేర్కొనబడిన మొత్తాలును పూర్తిగా చెల్లించు వరకు తదుపరి వడ్డీ& చార్జీలు మొ॥వాటితోసహా తిరిగి చెల్లించవలసిందిగా కోరినారు.
ఇందు దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ప్రత్యేకించి పై పేర్కొన్న రుణగ్రహీతలను మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్ యొక్క రూల్ 9తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.**
ప్రత్యేకించి ఇందు దిగువ పేర్కొన్న రుణగ్రహీతలును మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, తదుపరి వడ్డీలు, చార్జీలు మొ॥వాటితోపాటు లోన్ రీకాల్ నోటీసులో పేర్కొన్న మొత్తాలను బ్యాంకుకు చెల్లించుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, సార్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)యొక్క నియమాల పై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

1 **రుణగ్రహీతల వివరాలు : కాకుల రామకృష్ణ తండ్రి రంగారావు, డిమాండ్ నోటీసు తేది: 15.05.2023, బకాయి మొత్తాలు:** 31.01.2025 నాటికి **రూ.40,42,978/-** మరియు పూర్తిగా చెల్లించు వరకు తదుపరి వడ్డీ& చార్జీలు మొ॥నవి **అజిత్ సింగ్ నగర్ బ్రాంచి యొక్క లోన్ నం. 04-2213-003692లో.**
ఆస్తి వివరణ: ఆస్తి యజమాని: కాకుల రామకృష్ణ, డోర్ నం.77-83-9, ప్లాట్ నం.2146 & 2147, అసెస్మెంట్ నం.1073073912, రాధానగర్, పాయకపురం, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎస్‌ఆర్‌ఓ విజయవాడ యొక్క డాక్యుమెంట్ నం. 9063/2018 ఆధారంగా బ్యాకు తాకట్టు క్రింది ఆస్తి విస్తీర్ణం 72+72చ.గ.లు అనగా.,, 144చ.గ.లుతో భవన నిర్మాణము, విజయవాడ సబ్-రిజిస్ట్రీ, సర్వే నం.6పి, 8పి, 9, 10పి, 11పి, 12పి, 45పి, 46పి, 80పి, 81పి, బ్లాక్ నం.83. **ఎస్‌ఆర్‌ఓ విజయవాడ యొక్క డాక్యుమెంట్ నం.5639/2006 లో ప్లాట్ నం. 2146 యొక్క 72చ.గ.ల సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నం.2145, **దక్షిణం:** మున్సిపల్ రోడ్, **పడమర:** ప్లాట్ నం.2147, **ఉత్తరం:** ప్లాట్ నం.2135. **ఎస్‌ఆర్‌ఓ విజయవాడ యొక్క డాక్యుమెంట్ నం.5643/2006 లో ప్లాట్ నం.2147 యొక్క 72 చ.గ.ల సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నం.2146, **దక్షిణం:** మున్సిపల్ రోడ్, **పడమర:** ప్లాట్ నం.2148, **ఉత్తరం:** ప్లాట్ నం.2134. **స్వాధీనతా తేది: 01.02.2025.**

2 **రుణగ్రహీతల వివరాలు : 1. అసలు రుణగ్రహీత : నట్ట జయ కుమారి, భర్త బసవ రావు,** సంబంధిత డాక్యుమెంట్ నం.ల ఆధారంగా నట్టా జయ కుమారి యొక్క గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ ప్రకారం తాకట్టు ఆస్తి లో ఎవరైతే ఆసక్తిగలిగియున్న నట్టా జయ కుమారి యొక్క కుటుంబ సభ్యులు, బ్యాంక్ బకాయిల రికవరీకు తగినట్లు, **2. అసలు రుణగ్రహీత కుమారుడు: నట్టా దాసు బాబు,** ఎస్‌ఆర్‌ఓ పటమట, తేది 26.05.2025నాటి డాక్యుమెంట్ నం.3320/2015 ఆధారంగా, అందరి నివాసం : డోర్ నం.32-10-10సి, గుమ్మడి వారి వీధి, మొగల్‌రాజ్‌పురం, విజయవాడ-520010., **డిమాండ్ నోటీసు తేది : 01.11.2024, బకాయి మొత్తాలు :** 31.10.2025 నాటికి **రూ.13,44,096/-** మరియు పూర్తిగా చెల్లించు వరకు తదుపరి వడ్డీ & చార్జీలు మొ॥నవి **మెయిన్ బ్రాంచి యొక్క లోన్ నం. 01-2213-006561లో.**
ఆస్తి వివరణ : ఆస్తి యజమాని: నట్టా జయ కుమారి, డోర్ నం.32-10-10సి, గుమ్మడి వారి వీధి, మొగల్‌రాజ్‌పురం, విజయవాడ-520010, డాక్యుమెంట్ నం.2676/2004తో సబ్-రిజిస్ట్రీ పటమట పరిధిలో సర్వే నం.1/1ఎ, అసెస్మెంట్ నం.208223 లో 369చ.గ.ల విస్తీర్ణంతో ఆర్‌సిసి భవనము. **ఆస్తికి సరిహద్దులు: తూర్పు:** ఎల్. ముని రత్నం, **దక్షిణం:** గోపాల రావు, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** రోడ్డు. **స్వాధీనతా తేది : 01.02.2025.**

3 **రుణగ్రహీతల వివరాలు : 1. అసలు రుణగ్రహీత : రాజపుత్ర నాగేంద్ర బాబు, తండ్రి ఆర్. సాగర్ సింగ్, డిమాండ్ నోటీసు తేది : 15.05.2023, బకాయి మొత్తాలు :** 31.01.2025 నాటికి **రూ.61,84,929/-** మరియు పూర్తిగా చెల్లించు వరకు తదుపరి వడ్డీ& చార్జీలు మొ॥నవి **భవానిపురం బ్రాంచి యొక్క లోన్ నం. 052213000557లో.**
ఆస్తి వివరణ : ఆస్తి యజమాని : రాజపుత్ర నాగేంద్ర బాబు, డోర్ నం.76-8/9-11, అసెస్మెంట్ నం.93617, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ పద్మజా టవర్స్, ఎం.పి.దాసు వీధి, స్వాతీ థియేటర్, భవానిపురం, విజయవాడ, ఆర్.ఎస్.నం.72/2, విజయవాడ సబ్-రిజిస్ట్రీ, 88.77 చ.గ.ల విడదీయలేని భాగంతో ఆర్‌సిసి భవనము యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో 799 చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో షాప్స్. **ఎ-షెడ్యూలు ఆస్తి సరిహద్దులు : అనగా., ఎస్‌ఆర్‌ఓ విజయవాడ యొక్క డాక్యుమెంట్ నం.7100/2015 ఆధారంగా 88.77 చ.గ.ల విడదీయలేని భాగం కలిగియున్న 517 చ.గ.లు. తూర్పు** : పిసిపాటి శ్రీమన్నారాయణ (55-10అ.లు), **దక్షిణం:** మంగలగిరి పరంకూస్‌దాస్ మున్సిపల్ రోడ్ 30 అ.ల రోడ్డు (82-8అ.లు), **పడమర:** క్రోంబ్వే రోడ్, **ఉత్తరం:** షేక్ అలి సాహెబ్ (82.8 అ.లు), **బి-షెడ్యూలు ఆస్తి సరిహద్దులు : అనగా., డాక్యుమెంట్ నం.9052/2015 క్రింద షాపులు & తాకట్టు : తూర్పు:** మెట్లు & ఉమ్మడి కారిడార్, **దక్షిణం:** మంగలగిరి పరంకుస్‌దాస్ మున్సిపల్ రోడ్ 30 అ.ల రోడ్డు (82.8 అ.లు), **పడమర:** వంటిపెంట బ్రహ్మారెడ్డి, అంగలూరి సత్యనారాయణ, అయ్యదేవర సుబ్రమణ్యేశ్వర రావు, అంగులూరి సుబ్బారావు తో ఉమ్మడి గోడ, **ఉత్తరం:** ఒపెన్ టు స్కై. **స్వాధీనతా తేది : 01.02.2025.**

4 **రుణగ్రహీతల వివరాలు : మరణించిన అసలు రుణగ్రహీత, రాజగిరి దుర్గాంబ, భర్త వెంకట రావు యొక్క కుటుంబ సభ్యులు: 1. కూతురు: బేవర కన్న తల్లి,** నివాసం: 24-29-223/డి గులాబ్ తోట, 4వ క్రాస్ రోడ్, విజయవాడ-3. **2. సహ-రుణగ్రహీత: రాయన తవెతేశ్వరి, నివాసం: కేరాఫ్ రాయణ శ్రీనవాస రావు,** రాయనపేట-531163, పెద్దిపాలెం (పోస్టు), భీమునిపట్నం, విశాఖపట్నం, తేది: 23.10.2019న గౌరవ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, విజయవాడ వారి ఓఎస్ నం. 210/2009లో తీర్పు ప్రకారం తాకట్టు ఆస్తిలో ఆసక్తిగల ఇతరులు, బ్యాంకు బకాయి రికవరికి, **3. పాక్షిక ఆస్తిలో ఆసక్తిగలిగియున్న మరణించిన వారి ఒక కుటుంబ సభ్యుడు, బయాన గురు ప్రసాద్, తండ్రి గురుమూర్తి: 1. భార్య: బయాన వెంకట లక్ష్మి, 2. కూతురు: రూపా సంతోషి, 4. బయాన శ్రీనివాస రావు, తండ్రి గురుమూర్తి, పాక్షిక ఆస్తిలో ఆసక్తిగలిగియున్నారు, 5. బయాన శివ కుమార్, తండ్రి గురుమూర్తి, పాక్షిక ఆస్తిలో ఆసక్తిగలిగియున్నారు, 6. బయాన కృష్ణ ప్రభాకర్, తండ్రి గురుమూర్తి, పాక్షిక ఆస్తిలో ఆసక్తిగలిగియున్నారు, 7. బంక లక్ష్మి పూర్ణ చంద్రవతి, భర్త కనకయ్య పాత్రుడు, పాక్షిక ఆస్తిలో ఆసక్తిగలిగియున్నారు.** 3 నుండి 7పార్టీల నివాసం: శ్రీ కళ్యాణి ఫార్మాసీటికల్స్, చిప్పడ వారి వీధి, దుర్గా కొ-ఆప. అర్బన్ బ్యాంక్ దగ్గర, కొత్తపేట, విజయవాడ-1. పై అందరి నివాసం: డోర్ నం.9-70-4, పోతిన పాపయ్య వీధి, ఫిష్ మార్కెట్ రోడ్ దగ్గర, కొత్తపేట, విజయవాడ-1. **డిమాండ్ నోటీసు తేది: 31.05.2024, బకాయి మొత్తాలు:** 31.01.2025 నాటికి **రూ.35,46,769/-** మరియు పూర్తిగా చెల్లించు వరకు తదుపరి వడ్డీ& చార్జీలు మొ॥నవి **మెయిన్ బ్రాంచి యొక్క లోన్ నం. 01-2212-002089లో.**
ఆస్తి వివరణ : డోర్ నం.9-70-4, పోతిన పాపయ్య వీధి, ఫిష్ మార్కెట్ రోడ్ దగ్గర, కొత్తపేట, విజయవాడ-1, విజయవాడ సబ్-రిజిస్ట్రీ పరిధిలో అసెస్మెంట్ నం. 1073022115 (పాత అసెస్మెంట్ నం. 51435) కలిగియున్న టౌన్ ప్లానింగ్ సర్వే ఎన్‌టిఎస్ నం.422 లో 68.86చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి. **ఆస్తి సరిహద్దులు : తూర్పు:** తట్టడి నీలయ్య, **దక్షిణం:** మున్సిపల్ రోడ్, **పడమర:** కొంటి సన్యాసి, **ఉత్తరం:** జోనాబాతుల వీరరాజు **స్వాధీనతా తేది : 01.02.2025.**

5 **రుణగ్రహీతల వివరాలు : 1. అసలు రుణగ్రహీత : షేక్ సులేమాన్, తండ్రి మస్తాన్, డిమాండ్ నోటీసు తేది : 15.12.2023, బకాయి మొత్తాలు :** 31.01.2025 నాటికి **రూ.63,50,151/-** మరియు పూర్తిగా చెల్లించు వరకు తదుపరి వడ్డీ & చార్జీలు మొ॥నవి **మెయిన్ బ్రాంచి యొక్క లోన్ నం. 01-2204-021699లో.**
ఆస్తి వివరణ : ఆస్తి యజమాని : షేక్ సులేమాన్, డోర్ నం.34-4-23బి, ప్లాట్ నం.107, బెల్లపు శ్రీరాములు వీధి, కస్తూరిభాయిపేట, విజయవాడ-520010. తహసిల్దార్, విజయవాడ వారిచేత జారీచేయబడిన టిఎస్‌పి నం.2090లో అసెస్మెంట్ నం. 23223బి & పట్టా, కొత్త టౌన్ సర్వే నం.797/6లో ఆర్‌సిసి భవనయు కలిగియున్న 44 చ.గ.ల విస్తీర్ణం ఆస్తి.. **ఆస్తి సరిహద్దులు : తూర్పు:** ప్లాట్ నం.106, **దక్షిణం:** షేక్ ఫక్రుద్దీన్ యొక్క ప్లాట్ నం.102, **పడమర:** బడే జాని యొక్క ప్లాట్ నం.108, **ఉత్తరం:** పఠాన్ సాహిబ్ యొక్క ప్లాట్ నం.110 & రోడ్డు. **స్వాధీనతా తేది : 01.02.2025.**

తేది : 01.02.2025,
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి,
ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లెలో మహిళా కానిస్టేబుల్ శనివారం ఆత్మహత్య చేసుకుంది. రెండో పట్టణ సిఐ కథనం మేరకు.. నిమ్మనపల్లె రోడ్డు, విద్యోదయ స్కూల్ సమీపంలో నివాసముంటున్న రెడ్డిరోజా (35) కలికిరి మండలం పారపట్లలో మహిళా కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. పెళ్లి అయి 15 సంవత్సరాలు కావస్తున్నా పిల్లలు పుట్టలేదని తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులు స్టెమ్ కోర్సులపై పట్టు సాధించాలి

- నిట్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ సందీప్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం (పశ్చిమగోదావరి జిల్లా)

విద్యార్థులు స్టెమ్ కోర్సులపై(సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం) పట్టు సాధించాలని ఎపి నిట్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ వి.సందీప్ సూచించారు. ఎపి నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్, ప్రొఫెసర్ డాక్టర్ ఎన్‌వి.రమణారావు ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఏలూరులోని కేంద్రీయ విద్యాలయానికి చెందిన 91 మంది విద్యార్థులు శనివారం నిట్ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాల కోసం ఎదురు చూడకుండా ఉద్యోగాలను సృష్టించే స్థాయికి ఎదగాలన్నారు. దేశపురోగతిలో టెక్నాలజీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, దీనిని సమర్థవంతంగా వినియోగించుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్ వంటి నూతన సాంకేతికతలపై అవగాహనను పెంచుకోవాలని చెప్పారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు నిరంతరం శ్రమించాలని వివరించారు. విద్యార్థులు ఇండోర్ స్టేడియం, ప్రయోగశాలలు, వర్క్‌షాపులు, గ్రంథాలయాన్ని పరిశీలించి యంత్రాల పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ అధ్యాపకులు రామ్మూర్తి, రామ, శృతి, రేఖాకుమారి, శ్రీలత పాల్గొన్నారు.

కందులు కొనుగోలు చేసిన వారం రోజుల్లోనే నగదు

- రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

ప్రజాశక్తి-రొద్దం (సత్యసాయి జిల్లా)

ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్న కందులకు సంబంధించి వారం రోజుల్లో సంబంధిత రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తామని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలిపారు. శనివారం రొద్దం మండల పరిధిలోని చోలేమర్రి గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను మంత్రి సవిత అందజేశారు. అనంతరం నిర్వహించిన సభనుద్దేశించి ఆమె మాట్లాడారు. పింఛన్లను రూ.నాలుగు వేలకు పెంచి 1వ తేదీనే లబ్ధిదారుల ఇళ్ల వద్దకెళ్లి పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి మండలంలో దాదాపు రూ.6 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైయినేజీల నిర్మాణం చేపట్టామన్నారు. మండలంలో 20 గోకులం షెడ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. త్వరలో మరిన్ని గోకులాలు నిర్మించబోతున్నామన్నారు. ఒక్కో మండలానికి ఒక్కో డ్రోన్ కేటాయింపు చేపట్టామన్నారు. సచివాలయాల ద్వారా కందులు కొనుగోలు చేపట్టామన్నారు. క్వింటాళ్లకు రూ.7,550 ఇస్తున్నట్లు చెప్పారు. కందులు కొనుగోలు చేసిన వారం రోజుల్లో నేరుగా రైతుల ఖాతాల్లోనే నగదు జమచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి స్వయంప్రభ, ఎఒ నివేదిత, ఎంపిడిఒ రామ్ కుమార్, ఈఓఆర్‌డి గోవిందప్ప, టిడిపి నాయకులు మాధవ నాయుడు, కన్వీనర్ నరహరి, వెంకటరామిరెడ్డి, చిన్నప్పయ్య, టైలర్ ఆంజనేయులు, నరసింహులు, చోలే మర్రి సర్పంచి జనార్ధన్, కంబాలపల్లి సర్పంచి మంచు, శ్రీనాథ్ చౌదరి, రాగి మేకలపల్లి బాషా, కందులు కొనుగోలు ఏజెన్సీ రామకృష్ణ, వెంకటేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

'పోలవరం' పనులు పరిశీలించిన నిపుణుల బృందం

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం ప్రాజెక్టును విదేశీ నిపుణుల బృందం శనివారం పరిశీలించింది. ఈ బృందంలో అమెరికాకు చెందిన అంతర్జాతీయ నిపుణులు డియాన్ ఫ్రాన్కోడి కికో, డేవిడ్ పాల్ ఉన్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న బృందం ప్రత్యేక వాహనాల్లో పోలవరం ప్రాజెక్టు కార్యాలయానికి చేరుకున్నారు. భోజన విరామానంతరం పోలవరం ప్రాజెక్టు డయాఫ్రంవాల్ నిర్మాణ ప్రాంతానికి చేరుకుని అక్కడ డయాఫ్రంవాల్ ప్లాస్టిక్ కాంక్రీటు పనులు, డయాఫ్రంవాల్ ట్రెంచ్ కట్టింగ్ పనులు, బెంటోనైట్ మిక్సింగ్ ట్యాంకుల వద్ద డిశాండింగ్ పనులు పరిశీలించారు. అనంతరం బెంటోనైట్ మిక్సింగ్, ప్లాస్టిక్ కాంక్రీటు మిక్సింగ్ జరుగుతున్న బ్లాచింగ్ ప్లాంటులను పరిశీలించారు. ప్లాస్టిక్ కాంక్రీటు పనుల తీరు, డిశాండింగ్‌లో వస్తున్న మట్టి రాతి నమూనాలను డయాఫ్రంవాల్ ప్రాంతంలో ఉన్న ల్యాబ్‌లో పరిశీలించారు. ఆ ప్రాంతంలో అధికారులు ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. సంబంధిత వివరాలను సిఇ నరసింహమూర్తి, ఎస్‌ఇ రామచంద్రరావు బావర్ కంపెనీ ప్రతినిధి హసన్ మెగా కంపెనీ ప్రతినిధి అంగర సతీష్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాజెక్టు అతిథి గృహంలో పోలవరం ప్రాజెక్టు అథారిటీ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో గంటసేపు సమావేశం నిర్వహించారు. అనంతరం రాజమహేంద్రవరం తరలివెళ్లారు. ఈ బృందం ఆదివారం కూడా పోలవరం ప్రాజెక్టు పరిశీలన కార్యక్రమంలో పాల్గొననున్నట్లు ఇంజినీరింగు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అథారిటీ చీఫ్ ఇంజినీర్ రాజేష్ కుమార్, ఇఇలు సుధాకర్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న విదేశీ నిపుణుల బృందం

విద్యా రంగాన్ని పరిరక్షించాలి

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

ప్రభుత్వ విద్యా రంగాన్ని సరిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం పెనుకొండ పట్టణంలోని మౌర్య రెసిడెన్సీలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ ఆధ్వర్యంలో పెనుకొండ డివిజన్ కార్యవర్గ సమావేశంలో ఎమ్మెల్సీ వెంకటేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం అమలు పరిచిన 117 జీవో ఫలితంగా విద్యారంగం అస్తవ్యస్తంగా, గందరగోళంగా మారిందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం విద్యా రంగాన్ని వెంటనే సరిదిద్దాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం కూడా ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయకుండా, బోధనా సమయాన్ని యాప్‌ల పనిభారంతో, ఆన్‌లైన్ వర్క్‌తో వృథా చేస్తున్నారన్నారు. 3,4,5, ప్రాథమిక పాఠశాలలో కొనసాగాలని అందుకోసం రెండు రకాల పాఠశాలలను 1 నుంచి 5, 6 నుంచి 10 వరకూ ఉండేలా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం యుటిఎఫ్ ఎంతో పోరాటం చేసిందని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడు నెలలు కావస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక పరమైన విషయంలో ఎటువంటి పురోగతి లేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు దాదాపు 25 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సింది ఉందని తెలిపారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు భూతన్న, జిల్లా కార్యదర్శి ఈ.నారాయణ స్వామి, జిల్లా మహిళా కమిటీ కన్వీనర్ హసీనా బేగం, కష్ణ నాయక్, జి.రమేష్, రవీంద్రనాథ్, ఎంకె.నబీ, ఉపేంద్ర, మారుతీ, నరసింహుడు, రామాంజినేయులు, వెంకటా నాయక్, సునీత, నాగమణి, రాధా మణి తదితరులు పాల్గొన్నారు.

టూరిజం హబ్‌గా ఎపి

- మంత్రి కందుల

ప్రజాశక్తి - సామర్లకోట (కాకినాడ జిల్లా)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రాష్ట్ర సినిమా ట్రోఫీ, టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. శనివారం ఆయన భీమేశ్వర ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయం వద్ద విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గుర్తింపు పొందిన ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలను సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌లతో చర్చించి రూపొందిస్తున్నట్లు చెప్పారు. స్థానిక భీమేశ్వర ఆలయం అతి ప్రాచీనమైనదని, అయితే పర్యాటకులకు వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. స్థానికంగా సౌకర్యాలను మెరుగుపరిచితే పరిసర ప్రాంతాల సందర్శన కోసం రెండు మూడు రోజులు స్థానికంగా ఉండే అవకాశం ఉందన్నారు. ఆ దిశగా భీమేశ్వరాలయ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. విశాఖపట్నం బీచ్ మాత్రమే రూప్ లాక్ బీచ్‌గా గుర్తింపు పొందిందని, మిగిలిన కాకినాడ వంటి ఇతర బీచ్‌లు కాలుష్య కోరల్లో నిండుకుని ఉన్నందున వాటిని శుభ్రపరిచేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. 2014-19మధ్యలో నాటి టిడిపి ప్రభుత్వం ఋషికొండ వద్ద చక్కని రిసార్ట్స్ నిర్మించిందని, అయితే గత వైసిపి ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేసిందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని కేరళలో ఉండే అందాల మాదిరిగా మార్పు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు.

సినిమా ట్రోఫీకి ప్రోత్సాహం అవసరం

ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ రాష్ట్రం మాదిరిగా సినీ రంగానికి ప్రోత్సాహం అవసరమని మంత్రి దుర్గేష్ అభిప్రాయపడ్డారు. స్టూడియోలు, రికార్డింగ్ థియేటర్లు సదుపాయాలు అందుబాటులోకి వస్తే ప్రభుత్వానికి ఆదాయంతో పాటు ప్రజలకు అవసరమైన వినోదం లభిస్తుందన్నారు. ఈ ఆలోచన కూడా రాష్ట్ర ముఖ్యమంత్రితో ఇప్పటికే చర్చించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో చలనచిత్ర రంగం అభివృద్ధికి చలనచిత్ర మండలికి లేఖ రాసినట్టు ఆయన వివరించారు. రానున్న ఎంఎల్‌సి ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి, కూటమి నాయకులు విత్తనాల వెంకటరమణ, రాజా సూరిబాబు రాజు, నిమ్మకాయల రంగనాగ్, అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, బలుసు వాసు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్‌ను కూడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త చోడిశెట్టి పద్మారావు కుటుంబం నూతనంగా నిర్మించిన సూర్య ఫంక్షన్ హాలును మంత్రి ప్రారంభించారు.

చురుగ్గా విమానాశ్రయ రహదారి పనులు

- ప్రస్తుతం 6కిలోమీటర్ల వరకే భూములు లభ్యం
- వాహనాలు వెళ్లేలా పలుచోట్ల అండర్ పాస్‌లు
- 200 అడుగుల వెడల్పుతో నాలుగు లైన్ల రహదారి

ప్రజాశక్తి - భోగాపురం

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్ళేందుకు అవసరమైన అప్రోచ్ రోడ్డు రహదారి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రస్తుతానికి 6కిలో మీటర్ల వరకు ఎటువంటి ఇబ్బందులూ లేకపోవడంతో చురుగ్గా సాగుతున్నాయి. మిగతా రహదారికి సంబంధించి పరిహారం విషయంలో విశాఖ భూసేకరణ ట్రిబ్యునల్ కోర్టులో కేసులు కొనసాగుతున్నాయి. విమానాశ్రయానికి జాతీయ రహదారి నుంచి వెళ్ళేందుకు ఉప్పాడపేట జంక్షను వద్ద నిర్మించనున్న ట్రంపెట్ నుంచి వెళ్లాలి. కానీ ఏ.రావివలస రెవెన్యూ పరిధిలో ఉన్న ఈ ట్రంపెట్ సమీపంలో ఇంకా రైతులకు పరిహారం ఇవ్వకపోవడంతో దీనికి 500 మీటర్లు దూరం నుంచి ప్రస్తుతం రోడ్డు పనులు సాగుతున్నాయి. అక్కడ నుంచి ఆరు కిలో మీటర్లు వరకు ఎటువంటి ఇబ్బందులూ లేకపోవడంతో ఇటీవలి ఈ రహదారి నిర్మాణ పనులు ప్రారంభించారు.

200 అడుగుల వెడల్పుతో రహదారి

జాతీయరహదారి నుంచి 500 మీటర్లు దూరం విడిచిపెట్టి అక్కడ నుంచి విమానాశ్రయానికి వెళ్ళేందుకు ప్రస్తుతం రహదారి పనులు జరుగుతున్నాయి. కెపిసి అనే నిర్మాణ సంస్థ ఈ పనులను చేపడుతోంది. 22 మీటర్లు అంటే 200 అడుగుల వెడల్పుతో నాలుగులైన్లతో ఈ రహదారి పనులు జరుగుతున్నాయి. స్థానికుల వాహనాలు అటూ ఇటూ వెళ్ళే విధంగా అక్కడక్కడ అండర్‌పాస్‌లను సైతం నిర్మిస్తున్నారు. ఏ.రావివలస జగనన్న కాలనీ, గూడెపువలస మూడుగుళ్ళు సమీపంలో, పలుచోట్ల అండరర్ పాస్‌లు నిర్మాణం జరుగుతున్నాయి. ప్రస్తుతం మట్టి పనులు జోరందుకున్నాయి. అవసరమైన చోట కల్వర్టులను సైతం నిర్మిస్తున్నారు. ఇదే రహదారికి గూడెపువలస రెవెన్యూ పరిధిలో 20 ఎకరాలకు రైతుల నుంచి అనుమతి లభించింది.

ఇటీవలి ఈ 20 ఎకరాలకు అవార్డ్ కూడా పాస్ చేశారు. విశాఖ ట్రిబ్యునల్ కోర్టులో కేసు పరిష్కారం కావడంతో త్వరలో రైతుల ఖాతాలోకి పరిహారం పడుతుందని గూడెపువలస గ్రామ సర్పంచ్ మట్టా ఆయ్యప్పరెడ్డి సమక్షంలో రైతులకు ఆర్‌డిఒ దాట్ల కీర్తి చెప్పడంతో రైతులు సమ్మతించారు. ఈ 20 ఎకరాల్లో కూడా అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. కంచేరు రెవెన్యూ పరిధిలోని బైరెడ్డిపాలెం, ఏరావివలస రెవెన్యూ పరిధిలో ఇంకా కోర్టు కేసులు తేలకపోవడంతో రైతులు రహదారి నిర్మాణానికి అనుమతించడం లేదని, ఇవి కూడా త్వరలో తేలిపోతాయని అధికారులు చెబుతున్నారు.

సంక్షేమం,అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : పయ్యావుల

ప్రజాశక్తి-ఉరవకొండ

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యంత్రి చంద్రబాబు నాయుడులోని టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పాలన సాగిస్తోందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం విడపనకల్లు మండలంలోని పాల్తూరు గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా కింద సామాజిక భద్రత పింఛన్లను కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్‌తో కలిసి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి నెలా ఒకటో తారీఖున రూ.నాలుగు వేల పింఛన్‌ను లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేస్తున్నామన్నారు. రాబోయే కాలంలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు.

IN THE HONOURABLE COURT OF THE DEBTS RECOVERY TRIBUNAL : AT VISAKHAPATNAM

O.A. No: 284 OF 2021

Between:
INDIAN BANK, Rep by its Manager,
Brodipet Branch, Guntur ... Applicant
And
1. Kum Kurganti chiristina Anand Grace Daughter and Legal heir of late Kuruganti Jayraju AND ANOTHER ..Defendants

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

D1 . Kum Kurganti chiristina Anand Grace Daughter and Legal heir of late Kuruganti Jayraju, Hindu aged 15 years, resident at door No. 38/1,J8, Venkateswarapuram, Near Police quarters, Labbipet, Viajayawad-520010.

Whereas the applicant has instituted an application under section19 of the Recovery of debts due to banks and Financial institutions Act, 1993 against you for recovery of loan amount together with current and future interest and other relief's. You are hereby summoned to appear and file written statement before this Tribunal on **19.03.2025 at 10.30 a.m.** or at such time immediately thereafter accordingly to the convenience of Tribunal to answered the claim.

2.A copy of the application is enclosed herewith. The copies of the annexure are also enclosed. You are directed to collect the annexure on your appearance before the Tribunal.

3.If you intended to file any documents you may file the same with a list along with the written statement.

4.you should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal in person or by a pleader/Advocate duly instructed.

5.Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.

Given under my hand and the seal of the Tribunal on this the 28th day of January 2025 at Visakhapatnam

Assistant Registrar,
Debts Recovery Tribunal,
Visakhapatnam

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయము, విజయవాడ

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించిచుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారు నగలు **ది.07-02-2025, శుక్రవారం, సాయంత్రం 04.00 గ॥లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.07-02-2025 మధ్యాహ్నం 02.00 గం॥లలోపు తమ గుర్తింపు కార్డును చూపి రూ.5,000/-** లు ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడో బకాయి రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చులు కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలీన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్రమ. సం	లోన్ ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	మొత్తం తూకం గ్రాముల్లో
రెడ్డిగూడెం బ్రాంచ్. ఫోన్: 9848435500			
1.	443706540048059	పెదగమళ్ళ స్రవంతి	19.8
2.	443706540055920	గుడిపూడి నాగ లక్ష్మి	21.5
అజిత్‌సింగ్ నగర్ బ్రాంచ్. ఫోన్: 8978643637			
1.	022316630000763	చల్లగురుగుల పద్మావత్	19.0
ఎనికేపాడు విజయవాడ బ్రాంచ్. ఫోన్: 9703397666			
1.	329806540067010	సర్నాల సాయమ్మ	4.6
సత్యనారాయణపురం బ్రాంచ్. ఫోన్: 9984432820			
1.	050416630000776	పిల్లుట్ల రూపేష్ కుమార్	35.2
2.	050416630000855	పిల్లుట్ల రూపేష్ కుమార్	48.0
3.	050416540000374	పిల్లుట్ల రూపేష్ కుమార్	127.0
నిడమానూరు బ్రాంచ్. ఫోన్: 9000978100			
1.	087716630000041	కొమ్మినేని భారతి	39.0
2.	087716540001139	కొమ్మినేని భారతి	31.0

తేదీ.01-02-2025, స్థలం: విజయవాడ. సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,రీజనల్ ఆఫీస్, విజయవాడ

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
విజయవాడ మెయిన్ బ్రాంచ్ (13340), విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
✆ 0866-2567779, 9440905155

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇక మీదట "చట్టం"గా రిఫర్‌చేయబడును) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: M/s శ్రీ శ్రీనివాస పాలిమర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ నందం శ్రీనివాస కుమార్ (ఇక మీదట "ఋణగ్రహీత"గా సూచిస్తారు)** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము అకౌంట్‌నెం.125002278427 క్రింద **రూ.20,86,634.00 (అక్షరాల ఇరవై లక్షల ఎనభై ఆరు వేల ఆరు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు అకౌంట్‌నెం.170005148091 క్రింద **రూ.3,53,073.00 (అక్షరాల మూడు లక్షల యాభై మూడు వేల డబ్బై మూడు రూపాయలు మాత్రమే)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **28.11.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **01-02-2025వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్, విజయవాడ మెయిన్ బ్రాంచ్** వారికి తేది: 31.01.2025 నాటికి చెల్లించవలసిన బకాయి అకౌంట్ నెం. 125002278427 క్రింద **రూ. 21,14,800.00** మరియు అకౌంట్ నెం.170005148091 క్రింద **రూ. 3,62,270.00** + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడి వుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

కృష్ణా జిల్లా, పెడన సబ్ రిజిస్ట్రీ, పెడన మున్సిపల్ ఏరియా, పెడన, ఆర్.యస్.నెం.586, డి.నెం.13/132-14, అసెస్‌మెంట్‌నెం.1072001830, **241 ½ చ॥గ॥ లేదా 202.35 చ॥మీ॥ విస్తీర్ణంలోని ఆర్‌సిసి బిల్డింగ్ మరియు ఎసిసి షీట్ ఇల్లు. హద్దులు: తూర్పు:** ఉమ్మడి మార్గం – 42.00 అ॥లు, **దక్షిణం:** నందం వెంకటేశ్వరరావు యొక్క ఇల్లు – 50.00 అ॥లు, **పడమర:** రైల్వే మార్జిన్ – 42.00 అ॥లు, **ఉత్తరం:** కొలుకుల విద్యాధరుడు యొక్క స్థలం – 53.06 అ॥లు.

తేది: **01.02.2025,** ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ట్రిపుల్‌ఐటిల అభివృద్ధికి రూ.300 కోట్లతో ప్రతిపాదనలు

ప్రజాశక్తి-వేంపల్లె

రాష్ట్రంలో రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయ పరిధి లోని నాలుగు ట్రిపుల్‌ఐటిలకు నిధులు అంతంత మాత్రంగానే ఉన్నాయని ఆర్‌జెయుకెటి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్‌ఐటిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని నాలుగు ట్రిపుల్‌ఐటిలు నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళంలోని ట్రిపుల్‌ఐటిలకు నూతన భవనాలు, ఇన్‌ఫ్రాస్టక్చర్, కంప్యూటర్లు, మౌలిక వసతులు, తదితర వాటికి రూ.300 కోట్లు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. గతంలో రూ.100 కోట్లు అడగగా రూ.50 కోట్లు జీతాలకే సరిపోయిందన్నారు. ప్రస్తుతానికి ఒంగోలు ట్రిపుల్‌ఐటికి సంబంధించి నూతన భవనాలు రూ.200 కోట్లు, శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటికి సంబంధించి రూ.50 కోట్లు, ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ, ఒంగోలు ట్రిపుల్‌ఐటిలకు సంబంధించి రూ.50 కోట్లు అవసరం ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం పియుసి, ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించి 660 రెగ్యులర్ పోస్టులను భర్తీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. అయితే కొందరు కోర్టుకు వెళ్లడంతో పోస్టుల భర్తీ ఆగిపోయిందని తెలిపారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
ప్రత్తిపాడు బ్రాంచి, చిరునామా: ప్రత్తిపాడు గ్రామము మరియు మండలం, గుంటూరు జిల్లా, ఎపి-522019. ఫోన్: 0863-2280224

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారునగలు **ది.07.02.2025, శుక్రవారం, సా॥ 4-00 గం॥లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకోబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.07.02.2025, మధ్యాహ్నం 2-00 గం॥లకు లోపు తమ గుర్తింపు కార్డును చూపి రూ.10,000/-** ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

ఖాతాదారుని పేరు మరియు చిరునామా	ఖాతా నెంబరు	స్థూల బరువు గ్రాముల్లో	నికర బరువు గ్రాముల్లో
సాహిం తిరుపతమ్మ, భర్త: గల్లయ్య, మెయిన్ రోడ్డు, లైబ్రరీ బజారు, గనికపూడి (గ్రా), ప్రత్తిపాడు (మం), గుంటూరు జిల్లా	043616540006552	24.00 గ్రా.	20.00 గ్రా.

తేది: 01.02.2025, ప్రదేశం: ప్రత్తిపాడు సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అధికార లాంఛనాలతో ఎస్‌ఐ అంత్యక్రియలు

ప్రజాశక్తి - కె.గంగవరం (కోనసీమ జిల్లా)

పశ్చిమగోదావరి జిల్లాలో తణుకులో ఆత్మహత్యకు పాల్పడిన ఎస్‌ఐ ఆదుర్తి గంగాధర సత్యనారాయణమూర్తి (39) అంత్యక్రియలు కోనసీమ జిల్లా కె.గంగవరంలో శనివారం జరిగాయి. అంత్యక్రియల్లో జిల్లా అదనపు ఎస్‌పి ప్రసాద్, రామ చంద్రపురం సిఐ శంకర్ నారాయణ, పశ్చిమగోదావరి జిల్లా సిఐలు కొండలరావు విజయ్, ఆయన బ్యాచ్ ఎస్‌ఐలు జానీ బాషా, లక్ష్మణ్, నరేష్ కాశి, చరణ్, శ్రీహరి కిరణ్ పాల్గొని నివాళులర్పించారు. ముందుగా పోలీసులు గౌరవ వందనం చేసి గంగాధర మృత దేహాన్ని ఊరేగింపుగా స్మశాన వాటిక తరలించారు అనంతరం మూడు రౌండ్లు గాలిలో కాల్పులు జరిపారు. మృతి చెందిన ఎస్‌ఐ గంగాధర సత్యనారాయణమూర్తికి భార్య విజయలక్ష్మి, నాలుగేళ్ల కుమారుడు చంద్ర, 15 నెలల కూతురు హిమాన్స్ ఉన్నారు. గ్రామస్తులు బంధువులు పెద్ద ఎత్తున ఎస్‌ఐ అంతిమయాత్రలో పాల్గొన్నారు.

ఎస్‌ఐ మూర్తి మృతికి మంత్రి సుభాష్ సంతాపం

తణుకులో ఎస్‌ఐ గంగాధర సత్యనారాయణ మూర్తి మృతిపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. పేద కుటుంబం నుంచి పోలీస్ శాఖలో ఉన్నత స్థాయి అధికారిగా ఎదిగిన ఎస్‌ఐ గంగాధర సత్య నారాయణమూర్తి అకాల మరణం బాధాకరమన్నారు.

విద్యార్థులు స్టెమ్ కోర్సులపై పట్టు సాధించాలి

- నిట్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ డీన్ సందీప్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం (పశ్చిమగోదావరి జిల్లా)

విద్యార్థులు స్టెమ్ కోర్సులపై(సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం) పట్టు సాధించాలని ఎపి నిట్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ వి.సందీప్ సూచించారు. ఎపి నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్, ప్రొఫెసర్ డాక్టర్ ఎన్‌వి.రమణారావు ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఏలూరులోని కేంద్రీయ విద్యాలయానికి చెందిన 91 మంది విద్యార్థులు శనివారం నిట్ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాల కోసం ఎదురు చూడకుండా ఉద్యోగాలను సృష్టించే స్థాయికి ఎదగాలన్నారు. దేశపురోగతిలో టెక్నాలజీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, దీనిని సమర్థవంతంగా వినియోగించుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్ వంటి నూతన సాంకేతికతలపై అవగాహనను పెంచుకోవాలని చెప్పారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు నిరంతరం శ్రమించాలని వివరించారు. విద్యార్థులు ఇండోర్ స్టేడియం, ప్రయోగశాలలు, వర్క్‌షాపులు, గ్రంథాలయాన్ని పరిశీలించి యంత్రాల పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ అధ్యాపకులు రామ్మూర్తి, రామ, శృతి, రేఖాకుమారి, శ్రీలత పాల్గొన్నారు.

ప్రకటన

ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, మాచవరం కార్మికనగర్, డోర్ నెం.32-40/1-156బి/1, కాపురస్థులు, నా క్లయింటు పిన్నింటి అప్పారావు గారి భార్య, పిన్నింటి రామలక్ష్మి గారు ఇచ్చిన సంజాయిషీ పై తెలియజేయునది ఏమనగా!

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింటు పిన్నింటి రామలక్ష్మి గారు ది. 14-10-2022వ తేదీన సారేపల్లి మణికుమారి గారి వద్ద నుండి క్రయం పొంది డాక్యుమెంట్ నెం. 13690/2022 గా శ్రీ పటమట సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసు నందు రిజిష్టరీ కాబడి వారి సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో నిర్వివాద ఆస్తిగా అనుభవిస్తూయున్నారు.

సదరు సారేపల్లి మణికుమారి గారికి షెడ్యూలు ఆస్తిని నలజాల కోటేశ్వరమ్మ వగైరాల నుండి ది. 22-10-2014 వ తేదీన క్రయంపొంది డాక్యుమెంట్ నెం. 8191/2014 గా రిజిష్టరీ కాబడిన రీత్యా వారి సర్వ స్వాధీన హక్కు భుక్తములతో నిర్వివాద ఆస్తిగా అనుభవిస్తూ విక్రయ పరచినారు. సదరు క్రింది షెడ్యూలు ఆస్తిని సదరు నలజాల కోటేశ్వరమ్మ గారి భర్త గారైన నలజాల వెంకటప్పయ్య గారికి వారి సోదరీమణి మొవ్వా సుబ్బమ్మ గారు ది. 16-12-1967 వ తేదీన షెడ్యూలు ఆస్తిని దఖలు పరచి డాక్యుమెంట్ నెం.4375/1967 గా రిజిష్టరు కాబడి వెంకటప్పయ్య గారి సర్వ సంపూర్ణ హక్కు స్వాధీన హక్కు భుక్తములతో అనుభవిస్తూ ది.20-05-1990వ తేదీన ఇంటెస్టేట్ గా మరణించినారు. వారి మరణానంతరము హిందూ వార సత్వ చట్ట రీత్యా వారికి ముఖ్యసన్నిహిత వారసులైన వారి భార్య నలజాల కోటేశ్వరమ్మ గారు, వారి కుమారుడు నలజాల వెంకటేశ్వరరావు, వీరి సంతతి అయిన నలజాల కార్తిక్, నలజాల వెంకట సాయిరామ్, మరియు నలజాల సాంబశివరావు తండ్రి (లేటు) నలజాల వెంకటప్పయ్య గారలు ఏకస్తులై సారేపల్లి మణికుమారి గార్కి ది. 20-10-2014 న తేదీన విక్రయించి డాక్యుమెంట్ నెం. 8191/2014 గా పటమట సబ్జిష్టారు వారి ఆఫీసులో రిజిష్టరీ చేయించి స్వాధీనపరచియున్నారు. సదరు విక్రయ సమయమందు నలజాల కోటేశ్వరమ్మ, నలజాల వెంకటేశ్వరరావు, కార్తిక్, వెంకటసాయిరామ్ మరియు సాంబశివరావులు, సారేపల్లి మణికుమారి గార్కి నలజాల వెంకటప్పయ్య గార్కి మరణ ధృవీకరణ పత్రము మాత్రమే ఇచ్చియున్నారని, కుటుంబ సభ్యులు ధృవీకరణ పత్రము ఇచ్చియుండలేదని నా క్లయింటు అయిన పిన్నింటి రామలక్ష్మి గారు తెలియపరచినారు. సదరు ఆస్తి పై ఎవరికైనా ఏవిధమైన తనఖా, లీజు, క్రయము, దఖలు, విక్రయ అగ్రిమెంట్లు, వగైరా అన్యక్రాంతములు, మనోవర్తి డిక్రీలు, హామీలు, భాగలబ్ధి తగాయిదాలు, కోర్టుజప్తులు హామీలు ఎవరికైనా ఏమైనా వుండి వున్నట్లయితే ఈ ప్రకటన తేదీ లగాయితు వారం రోజుల లోపు లిఖిత పూర్వక తిరుగు రశీదుతో సహా తెలియపరచగలరు. అటుల ఆక్షేపణలు ఏమిరాని ఎడల షెడ్యూలు ఆస్తి నిర్వివాద ఆస్తి అని పరిగణించెదరు.

షెడ్యూలు

ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి పరిధిలోని శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సివల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ, పటమట, రీ సర్వే నం.63/3, 63/4, 63/5, 63/6, 63/7, 63/8, 63/9, 63/10 ర్లు దాఖలా చ.గ.127 లు స్థిరాస్తి నివేశన స్థలమున్నూ, సదరు స్థలములో అసెస్మెంటు నెం. 1073208094రు, డోరు నెం.63-3-14/1రు దాఖలా గ్రౌండు ఫ్లోరుగా గల ఆర్.సి.సి.డాబా యింటికి హద్దులు:

తూర్పు : నలజాల కోటేశ్వరమ్మ వగైరాల తాలూకు మిగితా దిగుబాటు ఆస్థి అ. 31.0లు
దక్షిణం : బండ్లమూడి సత్యనారాయణ గారి స్వంత బజారు ఆస్థి అ. 36.0లు
పడమర : పరసా లతాదేవి గారి ఆస్థి అ. 32.6 అం.లు.
ఉత్తరం : యీ రోజున నేను కోట రామకృష్ణారావు గారికి విక్రయించిన ఆస్తి కొంత వరకున్నూ, అ. 6లు వెడల్పు గల జాయింటు బజారు కొంత వరకు అ.35.9 అం.లు.

యీ నాలుగు హద్దుల మధ్య చ.గ.127లు లేక చ.మీ.106.188ర్లు స్థిరాస్తి నివేశన స్థలమున్నూ, సదరు స్థలములో చ.ట.400లు ప్లింతేరియా గల గ్రౌండు ఫ్లోరుగా గల ఆర్.సి.సి. డాబా యిల్లున్నూ.

ఇట్లు
ఎల్.వి.వి.ఎన్. భానుప్రియ,
ఎస్.వి. సుబ్బారావు,
ఎస్.ఆర్.వి.ఎస్.ఎస్ లక్ష్మి
అడ్వకేట్స్,జి-3,3వ అంతస్తు,
క్లాసిక్ టవర్స్, మొగల్రాజపురం,
ఫోన్ నం.: 9441463180, 9985663743

ది.31-01-2025,
విజయవాడ.

కార్పొరేట్లకు మూటలు - సామాన్యులకు మాటలు

- రూ.50,65,345 కోట్ల బడ్జెట్
- రూ.12 లక్షల వరకు ఐటి మినహాయింపు
- రూ.47,000 కోట్ల డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యం
- విపక్షాల నిరసన.. వాకౌట్

న్యూఢిల్లీ : పేద, సామాన్యులకు మాటలు చెప్పి.. కార్పొరేట్లు, పారిశ్రామికవేత్తలకు మూటలు కట్టబెట్టే మోడీ ప్రభుత్వం తాజా బడ్జెట్‌లోనూ అదే పరంపరను కొనసాగించింది. ఎన్నో ఏళ్ల నుంచి ఆదాయపు పన్ను పరిమితులను పెంచాలనే ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజల డిమాండ్ వస్తుండడంతో తాజాగా రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపును ఇచ్చింది. ఆర్థిక సంవత్సరం 2025-26కు గాను రూ.50,65,345 కోట్లతో వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఇందులో అధిక భాగం పారిశ్రామిక వర్గాలకే దక్కింది. "దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్" అన్న గురజాడ సూక్తితో బడ్జెట్‌ను ప్రారంభించారు. పేదలు, యువత, రైతులు, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నామని మాటలు చెప్పారు గానీ.. వారికి ఇచ్చే కేటయింపుల్లో భారీగా కోత పడ్డాయి. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థల్లోని రూ.47,000 కోట్ల విలువ చేసే వాటాలను ప్రయివేటు, కార్పొరేట్ శక్తులకు విక్రయించాలని నిర్ణయించింది. భారత బీమా రంగంలోకి 100 శాతం ఎఫ్‌డిఐలను అనుమతిస్తూ. దేశీయ బీమా సంస్థల ఉనికిని ప్రమాదంలో పడేసింది. మరోవైపు అణు విద్యుత్, మౌలిక వసతుల కంపెనీలు, మెడికల్ టూరిజం, సోలార్, విద్యుత్ వాహనాలు, షిప్‌ల తయారీ, టెలికం రంగాల్లోని పారిశ్రామిక వర్గాలకు భారీ మద్దతును ప్రకటించి.. కార్పొరేట్ల పట్ల తన ప్రేమను ప్రదర్శించింది. మరోవైపు సున్నా శాతం పేదరికం లక్ష్యమంటూనే పేదల కోసం తీసుకున్న చర్యలను మాత్రం వెల్లడించలేదు.

ఉదయం 11 గంటలకు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగానే విపక్షాలు ఆందోళనకు దిగాయి. ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళా తొక్కిసలాట, మృతుల ఘటనపై తొలుత చర్చించాలని నినాదాలు చేశారు. సభ్యుల ఆందోళన మధ్యనే మంత్రి బడ్జెట్ ప్రసంగాను ప్రారంభించారు. తమ డిమాండ్‌ను అంగీకరించకపోవడంతో కాసేపటికే ప్రతిపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. దాదాపు గంట పావు పాటు చేసిన ప్రసంగంలో అత్యధిక సమయం పరిశ్రమలు, వాటికి ప్రోత్సాహాలపైనే మాట్లాడారు. సంస్కరణల పదాలను 30 సార్లు, పన్ను పదాన్ని 87 సార్లు, ఎంఎస్‌ఎంఇ పదాన్ని 15 సార్లు, ఎగుమతులు పదాన్ని 11 సార్లు వాడారు.

సీతారామన్ తన 8వ బడ్జెట్ ప్రసంగంలో.. పేదలు, యువత, రైతులు, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే అత్యధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటని అన్నారు. సున్నా శాతం పేదరికమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

ఎట్టకేలకు మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగుల డిమాండ్‌ను మోడీ సర్కార్ పరిగణలోకి తీసుకుంది. గత పదేళ్ల నుంచి ఆదాయపు పన్ను పరిమితులను పెంచాలనే డిమాండ్ ఉండగా.. తాజాగా రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపును ఇస్తున్నట్లు బడ్జెట్‌లో సీతారామన్ ప్రకటించారు. దీనికి సంబంధించి మరో వారం తరువాత ఓ బిల్లును తీసుకురానున్నట్లు ప్రకటించారు.

ప్రపంచ వ్యాప్తంగా వృద్ధి మందగించిన భారత్ మెరుగైన పనితీరు కనబర్చుతుందన్నారు. దేశంలో వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఇస్తామన్నారు. 1.7 కోట్ల గ్రామీణ రైతులకు లబ్ధి చేకూర్చుతామన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని రూ.3 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతామన్నారు. పత్తి ఉత్పాదకత పెంచేందుకు జాతీయ స్థాయిలో కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. యూరియా ఉత్పత్తిని పెంచుకోవడానికి ఈశాన్య రాష్ట్రాల్లో కొత్త కర్మాగారాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

'ఎస్‌ఎంఇలకు ఇచ్చే రుణాలు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచుతున్నాం. స్టార్టప్‌లకు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెంపు. బొమ్మల తయారీకి ప్రత్యేక పాలసీని రూపొందిస్తాం. ఎంఎస్‌ఎఇలకు రూ.10వేల కోట్లతో ఫండ్ ఏర్పాటు. సూక్ష్మ, చిన్న సంస్థలకు తొలి ఏడాది 10 లక్షల వరకు క్రెడిట్ కార్డులు జారీ చేస్తాం. వచ్చే ఐదేళ్లలో ఎంఎస్‌ఎంఇలకు రూ.1.5 లక్షల కోట్ల నిధులు కేటాయిస్తాం. ఎగుమతులు పెంచేలా ఎంఎస్‌ఎంఇ, వాణిజ్య శాఖల ద్వారా ప్రత్యేక ఏర్పాటు చేయనున్నాం. క్లీన్‌టెక్ మిషన్ కింద సోలార్, ఇవి, బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహాన్ని కల్పిస్తాం. నేషనల్ మానుఫాక్చరింగ్ మిషన్ కింద పరిశ్రమలకు మద్దతును అందిస్తాం. బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని 74 శాతం నుంచి 100 శాతానికి పెంచాలని నిర్ణయించాం. చిన్న స్థాయి అణు రియాక్టర్ల కోసం జాతీయ అణుశక్తి మిషన్ ద్వారా 2030 నాటికి నాలుగు చిన్న, మధ్యస్థాయి రియాక్టర్ల ఏర్పాటు చేయనున్నాం. రూ.20వేల కోట్లతో నేషనల్ న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా 2047 నాటికి 100 గిగావాట్ల అణువిద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నాము. ప్రయివేటు భాగస్వామ్యంతో మెడికల్ టూరిజంను ప్రోత్సహిస్తాం" అని సీతారామన్ తన బడ్జెట్‌లో పేర్కొన్నారు.

"అన్ని స్కూళ్లకు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించనున్నాం పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపు. విద్యా రంగంలో ఎఐ వినియోగం. కోటి మంది గిగ్ వర్కర్లకు పిఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా పథకం కల్పించనున్నాము. రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి 22 పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేస్తాం. బిహార్‌లో మఖనా రైతుల కోసం ప్రత్యేక బోర్డు చేస్తాము" అని సీతారామన్ తెలిపారు.

బడ్జెట్‌లోని ప్రధాన గణాంకాలు..

రెవెన్యూ వసూళ్లు రూ.34,20,409 కోట్లుగా ఉండొచ్చని అంచనా. పన్ను వసూళ్లు రూ.28,37,409 కోట్లు, పన్నేతర వసూళ్లు రూ.5,83,000 కోట్లు, మూలధన వసూళ్లు రూ.16,44,936 కోట్లు. మొత్తం ఆదాయం రూ.50,65,345 కోట్లుగా చూపగా.. మొత్తం వ్యయం రూ.50,65,345 కోట్లుగా తెలిపింది.

కేటాయింపులు..

రక్షణ శాఖకు రూ.4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ.2,66,817 కోట్లు, హోంశాఖకు రూ.2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.1,71,437 కోట్లు, విద్యకు రూ.1,28,650 కోట్లు, ఆరోగ్యానికి రూ.98,311 కోట్లు, పట్టణాభివృద్ధికి రూ.96,777 కోట్లు, ఐటి టెలికంకు రూ.95,298 కోట్లు, విద్యుత్‌కు రూ.81,174 కోట్లు, వాణిజ్యం, పరిశ్రమలకు రూ.65,553 కోట్లు, సామాజిక సంక్షేమానికి రూ.60,052 కోట్లు, వైజ్ఞానిక విభాగాలకు రూ.55,679 కోట్లు చొప్పున కేటాయింపులు జరిపారు.

బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డిఐలు

న్యూఢిల్లీ : దేశీయ బీమా కంపెనీలను విదేశీ కార్పొరేట్లకు కట్టబెట్టడానికి మోడీ సర్కార్ కీలక సంస్కరణలు చేపట్టింది. ఇందుకోసం బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డిఐ) పరిమితిని 74 శాతం నుంచి 100 శాతానికి పెంచుతూ మంత్రి సీతారామన్ బడ్జెట్‌లో ప్రకటన చేశారు. ఈ మార్పు చాలా బీమా రంగంలో అవసరమైన మూలధనం సమకూరుతుందని, పోటీని పెంచుతుందని ప్రభుత్వ వర్గాలు భావన. ఇందుకోసం విదేశీ పెట్టుబడులకు సంబంధించిన ప్రస్తుత నిబంధనలు, షరతులను సమీక్షించి కేంద్రం వాటిని సరళీకృతం చేయనుంది. ఎఫ్‌డిఐ పరిమితిని పెంచడం వల్ల మరిన్ని విదేశీ కంపెనీలకు రెడ్ కార్పెట్ వేయడం ద్వారా ఎన్ని భారత కంపెనీలు ఆర్థిక ఒత్తిడి ఎదుర్కొనున్నాయో వేచి చూడాలి. మంత్రి ప్రకటనలో స్టాక్ మార్కెట్లలో హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఎస్‌బిఐ లైఫ్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ తదితర ప్రధాన బీమా కంపెనీల షేర్లు భారీగా లాభపడ్డాయి.

గిగ్ వర్కర్లకు ఐడీ కార్డులు... వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డులు

న్యూఢిల్లీ : దేశంలోని కోటి మంది గిగ్ వర్కర్ల కోసం ఆన్‌లైన్ వేదికల ద్వారా గుర్తింపు కార్డులు జారీ చేస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. వారిని ఈ-శ్రమ్ పోర్టల్‌లో కూడా నమోదు చేస్తామని, సామాజిక భద్రతా పథకం ద్వారా ఆరోగ్య రక్షణ కల్పిస్తామని ఆమె చెప్పారు. వీధి వ్యాపారుల కోసం రూ.30,000 పరిమితితో యూపీఐతో అనుసంధానించిన క్రెడిట్ కార్డులు మంజూరు చేస్తామని కూడా ఆమె తెలిపారు. పీఎం స్వానిధి ద్వారా ఇప్పటికే 68 లక్షల మంది వీధి వ్యాపారులు లబ్ది పొందారని అంటూ దీనిని విస్తరిస్తామని ఆర్థిక మంత్రి చెప్పారు.

వ్యవసాయానికి ప్రాధాన్యత : అచ్చెన్న

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి తగిన ప్రాధాన్యత ఇచ్చినట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రూ.50.65 లక్షల కోట్ల బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.1.71 లక్షల కోట్లు కేటాయించడంపై శనివారం విడుదల చేసి ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కిసాన్ క్రెడిట్ కార్డు రుణ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచడం, మఖానా బోర్డు, నేషనల్ కాటన్ మిషన్, జాతీయ విత్తన మిషన్ ఏర్పాటు, యూరియా కొరత తగ్గించేందుకు చర్యలు, పరోక్షంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలకు బడ్జెట్ కేటాయించడంతో ప్రధాని వికసిత్ భారత్ సాధన లక్ష్యానికి మరింత దగ్గరైనట్లయ్యిందని పేర్కొన్నారు.

సబ్సిడీలపై కోతల వాతలు

- గ్యాస్, ఎరువులకు నిధులు తగ్గింపు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో సబ్సిడీలపై కోతలు కనిపించాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం కన్నా తాజా బడ్జెట్‌లో కోతల పర్వం స్పష్టంగా కనిపించింది. ఒక్క ఆహార సబ్సిడీకి గతంలో చేసిన వ్యయం కన్నా ఈసారి స్వల్పంగా పెంపుదల కనిపించింది. ఇది మినహాయిస్తే మిగిలిన రంగాల్లో నిధులు తగ్గించి ప్రతిపాదించారు. ప్రధానంగా గ్యాస్ సబ్సిడీ నిధులపైనా కేటాయింపులు తగ్గడం గమనార్హం. ఆహార సబ్సిడీకి గత ఆర్థిక సంవత్సరంలో రూ.20.52 లక్షల కోట్లు కేటాయించగా, చివరికి రూ.19.74 లక్షల కోట్లు ఖర్చు చేశారు. ఈసారి బడ్జెట్‌లో రూ.20.34 లక్షల కోట్లు కేటాయించారు. అంటే గత కేటాయింపుల కన్నా ఈసారి తగ్గుదలే కనిపించింది. ఇక ఎల్‌పిజి సబ్సిడీకి కోతలు పడ్డాయి. గతేడాది రూ.14,700 కోట్లు ఖర్చు చేయగా, ఈసారి కేవలం రూ.12,100 కోట్లు కేటాయింపులు చేశారు. అలాగే పౌష్టికాహారం, ఎరువుల సబ్సిడీలపైనా తగ్గుదల స్పష్టంగా కనిపించింది. ఈ రెండు రంగాలకు కలిపి గతేడాది రూ.1,71,298 కోట్లు ఖర్చు చేయగా, ఈసారి బడ్జెట్‌లో రూ.1,67887 కోట్లే కేటాయించారు.



అలాగే పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ఇచ్చే వడ్డీ రాయితీలు కూడా ఈసారి బడ్జెట్‌లో కుదించారు. అలాగే మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్, నార్త్, ఈస్ట్ రాష్ట్రాల్లో పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహకాలపైనా వేటు పడింది.

ధరల నియంత్రణలో వెనుకంజ

దేశ వ్యాప్తంగా ధరలను నియంత్రించేందుకు కావాల్సిన నిధులపైనా భారీగా కోతలు విధించింది. గతేడాది ఏడు వేల కోట్లు ఖర్చు చేయగా, ఈసారి కేవలం రూ.4,019 కోట్లు కేటాయించడం గమనార్హం. ఇప్పటికే ధరల పెరుగుదలపై పేద వర్గాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో నిధులు పెంచడంపోయి తగ్గించడం చర్చనీయాంశమైంది.

ప్రజాభిప్రాయాన్ని పెడచెవిన పెట్టిన బడ్జెట్ : ఐద్వా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జండర్ బడ్జెట్‌తోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్న ప్రజాభిప్రాయాన్ని, ఐరాస సూచనలను బడ్జెట్‌లో పెడచెవిన పెట్టడం శోచనీయమని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి ప్రభావతి, డి రమాదేవి పేర్కొన్నారు. గ్రామీణ మహిళలకు ఎంతో కొంత ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకానికి అవసరమైన నిధులను కేటాయించలేదని శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ సర్వేలో మహిళల అప్పులు విపరీతంగా పెరిగాయన్న నివేదికలున్నాయని తెలిపారు. పొదుపు మహిళలకు తక్కువ వడ్డీతో రుణాల పెంపునకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. హింస, అత్యాచారాలు విపరీతంగా పెరుగుతున్నాయని, కానీ నిర్భయకు నిధుల కేటాయింపు లేదన్నారు. జండర్ బడ్జెట్‌గా చూపిన నిధులతో 75 శాతం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద చూపడంతో మిగిలిన మహిళా పథకాలన్నీ అటకెక్కించారని తెలిపారు. మహిళా, శిశు సంక్షేమ శాఖకు కేటాయించింది రూ.26,889 కోట్లు మాత్రమేనని ఇది బడ్జెట్‌లో కేవలం 0.53 శాతమన్నారు. గతేడాది కంటే తక్కువ వాటా కేటాయించారని తెలిపారు. ఐసిడిఎస్‌కు రూ.21,960 కోట్లు మాత్రమే కేటాయించారని చెప్పారు. వ్యాపారం చేసుకునే 5 లక్షల మంది మహిళలకు అప్పులిస్తామని ప్రకటించారని, గతంలో ఎంఎస్‌ఎంఇ పథకం కింద 48 యూనిట్లు మూత పడ్డాయన్నారు. చిన్న తరహా వ్యాపారాలు, తయారీ పరిశ్రమలకు రక్షణ లేకుండా ప్రకటించే చర్యలు కంటి తుడుపు మాత్రమేనన్నారు.

రైతుల జీవనోపాధులపై దెబ్బ కొట్టిన బడ్జెట్

- వ్యవసాయానికి అన్నీ కోతలే
- ఎరువుల సబ్సిడీకి రూ.17 వేల కోట్లు తగ్గింపు
- పీఎమ్ కిసాన్ సమ్మాన్ యోజన ఊసేలేని వైనం

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ. 50,65,345 కోట్లుగా ఉన్నప్పటికీ వ్యవసాయ రంగానికి ఆశించిన స్థాయిలో కేటాయింపులు జరగలేదు. రూ.1,71,437 కోట్లు వ్యవసాయానికి ఇచ్చినట్లే ఇచ్చి అందులో మత్స్య శాఖను కూడా కలిపింది. వాస్తవానికి రూ.1,27,290 కోట్లు మాత్రమే పూర్తి వ్యవసాయ రంగానికి కేటాయించింది. గత బడ్జెట్‌కు ఇప్పుడు పెంచింది రూ.5 వేల కోట్లు మాత్రమే. మొత్తం బడ్జెట్‌లో కేవలం 2.51 శాతమే కేటాయింపులు చేసింది. పప్పులు, వంట నూనెలు, చక్కర, మసాల దినుసులన్నీ దిగుమతి చేసుకునే పరిస్థితి. చివరికి పసుపు కూడా పక్కదేశాల నుండి దిగుమతి అవుతున్నది. ఎరువుల సబ్సిడీ కూడా రూ. 3,412 వేల కోట్లకు తగ్గించింది. వాటి ధరలు పెరిగి రైతులపై భారం పెరగనుంది. ఈ బడ్జెట్‌లో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి కొత్త ఆలోచన ఏమీ లేదు. భారత దేశంలోనే తెలంగాణలో ఒకే ఒక్క ఎన్ఐఆర్‌డీ ఉన్నది. దాని కోసం రూ. 77 కోట్ల నిధులు కేటాయించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినప్పటికీ పైసా కూడా కేటాయించలేదు. ప్రకృతి వ్యవసాయం వైపు కోటి మంది రైతులను మళ్లిస్తామంటూ గొప్పలు చెప్పిన కేంద్రం...బడ్జెట్‌లో మాత్రం రూ.616 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ఊసేత్తలేదు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచింది. గత బడ్జెట్‌తో పోల్చితే రూ. 100 కోట్లు మాత్రమే పెంచింది. మార్కెట్ ప్రకృతి పంటకు డిమాండ్ ఉన్నది. కానీ కేంద్ర సర్కార్ బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వలేదు. గ్రామాలల్లో వ్యవసాయ కూలీల కొరత నివారణ కోసం ఏ విధమైన ప్రతిపాదన బడ్జెట్‌లో లేదు. వెనుకబడ్డ 100 జిల్లాలను గుర్తించి పప్పు దినుసులను పండించేందుకు ప్రోత్సహిస్తామని చెప్పిన కేటాయింపులు తక్కువగా ఉన్నాయి. మద్దతు ధరలపై స్పష్టత ఇవ్వలేదు. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు సాగు చట్టాలు తీసుకొచ్చి, ప్రయివేట్ మార్కెట్‌కు ఊతం ఇచ్చేలా ఉన్నది. రైతు, ఉత్పత్తి వ్యవస్థను ప్రోత్సహిస్తామంటూ చెబుతూ నిధులు కేటాయించలేదు. మిర్చి, సోయా, పసుపు, వరి ధాన్యం, తదితర పంటలకు తగిన నాణ్యమైన విత్తనాలు దొరకడం లేదు. విత్తనాల ఖర్చు కూడా ఆయా రైతులకు పెరుగుతున్నది. ఈ ప్రధాన సమస్యకు తగిన నిధులు, పథకాలు లేవు. కేంద్ర బడ్జెట్‌లో నిధులు ఇవ్వలేదు. విత్తన రైతులు, విత్తనాలు కొనే రైతుల మీద విత్తన కంపెనీల దాష్టీకం పెరుగుతున్నది.

5న బడ్జెట్ ప్రతులు దగ్ధం : కిసాన్ సభ

రైతులు, కార్మికులు, నిరుపేదల జీవనోపాధులపై కేంద్ర బడ్జెట్ దెబ్బ కొట్టిందని అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) విమర్శించింది. ఈ నెల 5న బడ్జెట్ ప్రతులు దగ్ధం చేయాలని అన్నదాతలకు పిలుపునిచ్చింది. సంపన్నులను, కార్పొరేట్ సంస్థలను మరింత కుబేరులుగా మార్చేందుకే ఈ బడ్జెట్ ఉపయోగపడుతుందని వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. వ్యవసాయ అనుబంధ రంగాలు అందించే వాటా జిడిపిలో 16 శాతానికి పెరిగినప్పటికీ ఆ రంగాలకు ఇచ్చిన కేటాయింపులు గతేడాది సవరించిన అంచనాల కన్నా తక్కువగా వున్నాయని పేర్కొంది. 2024-25లో సవరించిన అంచనాలు రూ.3,76,720.41 కోట్లు వుండగా, 2025-26లో కేటాయింపులు కేవలం రూ.3,71,687.35 కోట్లుగా వున్నాయి. ద్రవ్యోల్బణాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే ఈ కేటాయింపుల విలువ ఇంకా తగ్గిపోతుందని పేర్కొంది. రైతులు ఈ ప్రభుత్వానికి ప్రాధాన్యత కాదనే అంశం ఈ బడ్జెట్‌తో తేటతెల్లమైందని విమర్శించింది.

ఈ నేపథ్యంలో బడ్జెట్ కాపీలను ఈ నెల 5న దగ్ధం చేయాలని దేశవ్యాప్తంగా గల శాఖలకు ఎఐకెఎస్ పిలుపునిచ్చింది. ఎస్‌కెఎం-జెపిసిటియుల నిరసనలను విజయవంతం చేయాల్సిందిగా కోరింది.

వైద్యారోగ్య రంగానికి అరకొర కేటాయింపులు

- నిపుణుల సూచనలు బేఖాతరు
- జీడీపీలో 5 నుంచి 10 శాతం కేటాయించాలని డిమాండ్
- 1.8 శాతంతో సరిపెట్టిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ : పేదల ఆరోగ్యాన్ని మరోసారి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. వైద్యం పేరుతో కార్పొరేట్, ప్రయివేటు దోపిడీ పెరిగిన నేపథ్యంలో ...దాన్నుంచి పేదలకు, మధ్యతరగతి ప్రజలకు భరోసా కల్పించాల్సిన సర్కారు ఆ దిశగా ప్రాధాన్యతనివ్వలేదు. కనీసం 5 నుంచి 10 శాతం వైద్యారోగ్య రంగానికి కేటాయింపులు జరపాలని ప్రజారోగ్య ఉద్యమకారులు, సంఘాలు అనేక సంవత్సరాలుగా చేస్తున్న డిమాండ్‌ను ఈ సారి కూడా పెడచెవిన పెట్టింది. రూ.50 లక్షల కోట్లకుపైగా బడ్జెట్ ప్రవేశపెడితే అత్యంత కీలకమైన ప్రజల ఆరోగ్య రంగానికి రూ.98 వేల కోట్లు (1.8 శాతం)తో సరిపెట్టింది. డిమాండ్‌కు, చేసిన కేటాయింపులకు మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉంది. దీంతో పేదల ఆరోగ్యానికి పెద్దగా మేలు కలిగేది ఏమి లేదని నిపుణులు చెబుతున్నారు.

కేటాయింపుల్లో ఎక్కువ శాతం ఉద్యోగుల జీతభత్యాలు, నిర్వహణకే సరిపోయేలా ఉన్నాయి. డిజిటల్ హెల్త్, ఆయుష్మాన్ భారత్ వంటి వాటికి కేటాయింపులు చేసినా వీటితో కార్పొరేట్లకే ప్రయోజనం కలుగనున్నది. దీంతో ఈ కేటాయింపులతో కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తదితర ఆస్పత్రులను కొత్తగా మంజూరు, నిర్మాణాలకు ఉపయోగపడేది సందేహాస్పదమే. వైద్య సీట్లను ఐదేళ్లలో 75 వేలకు పెంచనున్నట్టు ప్రతిపాదించినా, దీంతో ఇప్పటికిప్పుడు పేద రోగులకు ఒనగూరే ప్రయోజనం కనిపించడం లేదు. దీంతో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి కూడా ఆరోగ్య రంగంలో కొత్తగా ప్రాజెక్టులు చేపట్టే పరిస్థితి కనిపించడం లేదు. జీడీపీలో 6 శాతం,, బడ్జెట్‌కనీసం 10 శాతం తగ్గకుండా కేటాయిస్తే తప్ప ప్రజారోగ్య రంగం గాడిన పడే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో 1.8 శాతంతో ఏదో కేటాయించామా అంటే కేటాయించామన్నట్టుగా కేంద్ర బడ్జెట్ లో పేదల ఆరోగ్యాన్ని చిన్నచూపు చూశారు.

ప్రయివేటీకరణకే ఉపయోగం : భూపాల్

కేంద్ర బడ్జెట్‌లో వైద్యారోగ్యానికి అతి తక్కువ బడ్జెట్ కేటాయించారని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ) గౌరవాధ్యక్షులు భూపాల్ విమర్శించారు. రూ.1.23 లక్షల కోట్లు అంటూనే రికవరీ పేరుతో రూ.27 వేల కోట్లు తీసి నెట్ కేటాయింపులుగా రూ.98 వేల కోట్లు చూపించారని తెలిపారు. అంకెల గారడీని ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించే క్షేత్రస్థాయి సిబ్బంది ఆశావర్కర్లు తదితరుల జీతాలు పెంచాల్సిన అవసరముందనీ, అయితే అందుకు తగినట్టు ఈ బడ్జెట్‌లో కేటాయింపులు కనిపించడం లేదన్నారు. డిజిటల్ హెల్త్, ఆయుష్మాన్ భారత్ వంటి వాటికి కేటాయించిన కేటాయింపులు కార్పొరేట్లు, ప్రయివేటు రంగానికే ఉపయోగమని చెప్పారు. ప్రభుత్వ ఆరోగ్య రంగాన్ని నిర్లక్ష్యం చేసి ప్రయివేటీకరణను ప్రోత్సహించేలా కేంద్ర బడ్జెట్ ఉందని విమర్శించారు.

మందుల ధరల తగ్గింపును పట్టించుకోలేదు -ఏ.వీ.నాగేశ్వర్ రావు

పేద రోగులకు మందుల ధరలు భారంగా మారిన నేపథ్యంలో వాటి ధరలను తగ్గించే దిశగా కేంద్ర బడ్జెట్ లేదని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ సంయుక్త ప్రధాన కార్యదర్శి ఏ.వీ.నాగేశ్వర్ రావు విమర్శించారు. క్యాన్సర్‌కు సంబంధించి 35 రకాల మందులపై ఎక్సైజ్ డ్యూటీ తగ్గించారనీ, దీంతో దిగుమతి చేసుకున్న కొన్ని మందులకే తప్ప మెజారిటీ మందుల కొనుగోలుదారులకు ఒరికేది ఏమి ఉండదని చెప్పారు. దేశంలో డయాబెటికీ, హైపర్ టెన్షన్, కార్డియో వాస్క్యులర్ తదితర దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల బాధలను పట్టించుచకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మందులపై జీఎస్టీని పూర్తిగా ఎత్తేయకుండా, డ్రగ్ ప్రైస్ కంట్రోల్ ఆర్డర్‌ను పునరుద్ధరించి ధరల నియంత్రణను ప్రభుత్వ అధీనంలో పెట్టుకోకుండా కార్పొరేట్ కు అప్పగించిందని చెప్పారు. ప్రాజెక్ట్ లింక్‌డ్ ఇంటెన్సివ్‌తో కార్పొరేట్లకే ఉపయోగమని చెప్పారు. ఎన్ఆర్ ప్రజారంజకంగా లేని బడ్జెట్ ఆరోగ్యరంగానికి మొండిచేయి చూపించిందని విమర్శించారు.

ఇన్ఫెక్షన్ల నివారణపై దృష్టి ఏది? -డాక్టర్ రంగారెడ్డి బుర్రి

దేశవ్యాప్తంగా ప్రమాదకరంగా మారిన ఇన్ఫెక్షన్లను నివారించడంపై కేంద్ర బడ్జెట్ దృష్టి సారించలేదని ఇన్ఫెక్షన్స్ కంట్రోల్ అకాడమీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ రంగారెడ్డి బుర్రి తెలిపారు. క్యాన్సర్‌కు సంబంధించి స్క్రీనింగ్, ప్రివెన్షన్‌పై మరింత శ్రద్ధ పెట్టాల్సిందని అభిప్రాయపడ్డారు. ఆరోగ్యానికి పెను ప్రమాదంగా మారి ఎప్పుడైనా ఒక బాంబులా పేలే ప్రమాదమున్న యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) వ్యూహం కనిపించలేదని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్యసంరక్షణను నిర్లక్ష్యం చేశారనీ, కోట్లాది మంది అణగారిన వర్గాల వైద్యఖర్చులను తగ్గించేందుకు తగిన పరిష్కారాలు చూపలేదన్నారు. పౌష్టికాహారాన్ని ప్రోత్సహించడం, ఆరోగ్యసంరక్షణను డిజిటల్ తో అనుసంధానించడం, క్యాన్సర్ కేర్‌ను అందుబాటులోకి తేవడం బాగుందని కొనియాడారు. బోధనా సిబ్బంది, మౌలిక సదుపాయాల కల్పనను బలోపేతం చేయకుండా 10 వేల మెడికల్ సీట్లను పెంచడం వైద్యవిద్య నాణ్యతను దెబ్బతీస్తుందని హెచ్చరించారు. నాణ్యత లేకుండా విద్యాసంస్థల సంఖ్య పెంచితే భవిష్యత్తులో దేశ ఆరోగ్య సంరక్షణకు ఇబ్బంది అని చెప్పారు.

రూ.12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు

న్యూఢిల్లీ : నూతన పన్ను విధానం కింద రూ.12 లక్షల లోపు వార్షికాదాయం కలిగిన వారికి పన్ను మినహాయింపును ఇస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. దీని వెనుక అసలు ఉద్దేశ్యం వేరేగా ఉందని తెలుస్తోంది. దేశంలోని హెచ్చు ద్రవ్యోల్బణం నేపథ్యంలో ప్రజల కొనుగోలు శక్తి పడిపోయింది. మధ్యతరగతి, వేతన జీవుల ఆదాయాలు తగ్గిపోయాయి. దీంతో వస్తువులకు డిమాండ్ తగ్గింది. ఈ క్రమంలో ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడింది. అమ్మకాలు, ఉత్పత్తి లేక కార్పొరేట్ల ఆదాయాలు తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం అనివార్యంగా పన్ను శ్లాబుల్లో మార్పులు చేయాల్సి వచ్చిందనేది సుస్పష్టం.

పన్ను వ్యవస్థను సరళతరం చేయడానికి, పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగించడానికి పన్ను శ్లాబును పెంచామని మంత్రి సీతారామన్ పేర్కొన్నారు. కొత్త పన్ను విధానం ఆకర్షణీయమైన పన్ను రేట్లను అందిస్తుందన్నారు. నూతన పన్ను విధానం ప్రకారం.. ఏడాదికి రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్న వ్యక్తులు ఎలాంటి ఆదాయపు పన్ను నుంచి మినహాయింపును పొందవచ్చు. పాత విధానంతో పోలిస్తే కొత్త విధానంలో తక్కువ పన్ను రేట్లు విధిస్తారు. ఇప్పటి వరకు రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల మధ్య ఆదాయంపై 15 శాతం, రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షల మధ్య ఆదాయంపై 20 శాతం పన్ను రేట్లు అమల్లో ఉన్నాయి. కొత్త విధానం ప్రకారం రూ.12 లక్షల ఆదాయం ఉన్నవారికి పన్ను రూపంలో రూ.80 వేలు ఆదా అవుతుంది. ఇతర శ్లాబుల్లో కూడా మార్పులు ఉంటాయి. రూ.25 లక్షల ఆదాయం ఉన్నవారికి రూ.1.10 లక్షలు ఆదా అవుతుందని మంత్రి తన ప్రసంగంలో తెలిపారు. దీనికి సంబంధించి ఫిబ్రవరి రెండో వారంలో నూతన పన్ను విధానంపై బిల్లును తీసుకురానున్నట్లు వెల్లడించారు. నూతన విధానంలో కొత్త శ్లాబుల ప్రకారం మొదటి రూ.4లక్షల్లోపు ఆదాయం ఉంటే పన్ను పరిధిలోకి రారు. నూతన పన్ను విధానంలో లక్షలాది పన్ను చెల్లింపులకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. పన్ను భారాన్ని తగ్గించడం, పన్ను ఫైలింగ్ ప్రక్రియను సరళతరం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందన్నారు.

కొత్త పన్ను శ్లాబు వివరాలు..

రూ.0-4 లక్షలు	- సున్నా
రూ.4-8 లక్షలు	- 5 శాతం
రూ.8-12 లక్షలు	- 10 శాతం
రూ.12-16 లక్షలు	- 15 శాతం
రూ.16-20 లక్షలు	- 20 శాతం
రూ.20-24 లక్షలు	- 25 శాతం
రూ.24 లక్షల పైన	30 శాతం

అద్దె ఆదాయంపై పరిమితి పెంపు

సీనియర్ సిటిజన్‌లకు, ఇళ్లు, భవనాలపై అద్దె ఆదాయాన్ని పొందేవారికి కేంద్రం కొంత ఊరట కల్పించింది. అద్దె ఆదాయంపై వార్షిక టిడిఎస్ మినహాయింపు పరిమితిని రూ.2.4 లక్షల నుండి రూ.6 లక్షలకు పెంచింది.

వీటి ధరల్లో మార్పులు

న్యూఢిల్లీ : కేంద్ర బడ్జెట్‌లో పలు ఉత్పత్తుల ధరల్లో మార్పులు జరగనున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన పన్ను మినహాయింపులు, ఎగుమతి, దిగుమతులపై సుంకాల మార్పులు పలు వస్తువుల ధరలపై ప్రభావం చూపనున్నాయి. 36 ఔషధాలపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగించడం ద్వారా ఈ ఔషధాల ధరలు తగ్గనున్నాయి. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ డిస్‌ప్లే మీదా పన్నును 10 శాతం నుంచి 20 శాతానికి పెంచారు. దీంతో టివిల రేట్లు పెరిగే అవకాశం ఉంది.

ధరలు తగ్గేవి..	పెరిగేవి..
● క్యాన్సర్ మందులు ● ప్రాణాలను రక్షించే మందులు ● ఎల్‌సిడి, ఎల్ఇడి టివిలు ● మొబైల్ ఫోన్లు ● తోలు వస్తువులు ● వైద్య పరికరాల ● ఫ్రోజెన్ చేపలు ● చేపల పేస్ట్ ● వెట్ బ్లూ లెదర్ ● క్యారియర్-గ్రేడ్ ఈథర్నెట్ స్విచ్‌లు ● 12 కీలకమైన ఖనిజాలు	● అల్లికల దుస్తులపై కస్టమ్స్ పన్ను 10 నుంచి 20 శాతానికి పెంపు ● దిగుమతి చేసుకునే కొవ్వొత్తులు ● దిగుమతి చేసుకునే విలాసవంతమైన పడవలు ● పాలీవినైల్ క్లోరైడ్ (పివిసి) ఉత్పత్తులు ● విదేశీ చెప్పులు ● స్మార్ట్ మీటర్లు, సోలార్ బ్యాటరీలు

బడ్జెట్ ప్రసంగం నుండి ప్రతిపక్షాలు వాకౌట్

న్యూఢిల్లీ : పార్లమెంట్ సమావేశాల నుండి శనివారం ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెడుతుండగా ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. మహాకుంభమేళా తొక్కిసలాట ఘటనపై చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌ను కేంద్రం ఆమోదించకపోవడంతో లోక్‌సభ నుండి వాకౌట్ చేశాయి. జనవరి 29న మహాకుంభమేళాలో జరిగిన తొక్కిసలాటలో సుమారు 30 మంది మరణించగా, 60 మంది గాయపడిన సంగతి తెలిసిందే.

రాజకీయ లబ్ధే లక్ష్యం

- ఎన్నికలు జరిగే ఢిల్లీ, బీహార్‌పై ప్రత్యేక ఫోకస్

న్యూఢిల్లీ : ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్‌లో ప్రధానంగా మూడు అంశాలపై దృష్టి సారించారు. అవన్నీ పాలక పక్షానికి రాజకీయ లబ్ధి చేకూర్చేవే. మధ్య తరగతి ప్రజలకు చేరువయ్యేందుకు ఆమె తన బడ్జెట్‌లో అనేక వరాలు ప్రకటించారు. ముఖ్యంగా ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో వేతన జీవుల ఓట్లు దండుకునేందుకు మునుపెన్నడూ లేని విధంగా వారికి ఆదాయపన్ను మినహాయింపులు ఇచ్చారు. తద్వారా ఎన్డీఏ ప్రభుత్వం పేదలు, మధ్య తరగతి ప్రజల పక్షానే ఉన్నదని చెప్పుకునే ప్రయత్నం చేశారు. ఈ ఏడాది చివర్లో బీహార్‌లో శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కీలక మిత్రపక్షమైన జేడీయూని ప్రసన్నం చేసుకునేందుకు ఆ రాష్ట్రంపై వరాల జల్లులు కురిపించారు. ఆమె తన బడ్జెట్ ప్రసంగంలో బీహార్ పేరును ఆరుసార్లు ప్రస్తావించారు. పనిలో పనిగా మిథిలాంచల్‌నూ (ఉత్తర బీహార్) గుర్తు చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్‌లో ఫుడ్ టెక్నాలజీ సంస్థను ఏర్పాటు చేస్తామని, రైతుల ఆదాయాన్ని పెంచుతామని, యువతకు నైపుణ్యాన్ని కల్పిస్తామని, మఖనా బోర్డును ఏర్పాటు చేస్తామని, గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని నిర్మిస్తామని, పాట్నా ఎయిర్‌పోర్టును విస్తరిస్తామని....ఇలా హామీలు ఇచ్చుకుంటూ పోయారు. మిథిలాంచల్‌లో పశ్చిమ కోసీ కెనాల్ ప్రాజెక్ట్, ఐఐటీ పాట్నాలో మౌలిక సదుపాయాల పెంపు వంటివి కూడా ఈ హామీల జాబితాలో ఉన్నాయి. దేశంలో వ్యావసాయకంగా వెనుకబడిన వంద జిల్లాలను గుర్తించి అక్కడ వ్యవసాయాభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటామని ఆర్థిక మంత్రి ప్రకటించారు. ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన పథకం 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుస్తుందని ఆమె చెప్పారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ పరిమితిని రూ. 5 లక్షల నుండి రూ.7 లక్షలకు పెంచుతామని కూడా తెలిపారు.

ఆర్థికశాఖ నివేదికలో వివిధ శాఖలకు కేటాయింపులు

శాఖ	పథకాలు	నిధులు (రూ.కోట్లలో)
వైద్యం, కుటుంబ సంక్షేమం	7	1,307
పాఠశాల విద్య	5	2,045
మున్సిపల్	3	1,569
మహిళా, శిశు సంక్షేమం	6	1,356
నీటిపారుదల	4	6,214
పంచాయతీరాజ్	10	20,314
ఉన్నత విద్య	1	108
నైపుణ్యాభివృద్ధి	4	415
గిరిజన సంక్షేమం	15	610
గృహ నిర్మాణశాఖ	4	5,327
హోంశాఖ	2	201
పశుసంవర్ధకశాఖ	8	1,428
పౌర సరఫరాలు	4	196
క్రీడలు	1	58
మొత్తం	**74**	**41,153**

కార్పొరేట్‌లకు అనుకూలమైన బడ్జెట్ : సిపిఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర బడ్జెట్.. కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. రాజధాని అమరావతి నిర్మాణం, కేంద్రీయ విద్యా సంస్థలకు నిధులు వంటి వాటిపై కనీసం నోరు మెదపలేదని శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న బీహార్‌కు మాత్రం మకాన్ బోర్డు, ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్‌స్టిట్యూట్, ఐఐటి పాట్నా, గ్రీన్ ఎయిర్ పోర్టులు, నీటి సరఫరా కోసం మిథిలాంచెల్లో కాలువ నిర్మాణం వంటి వరాలు ప్రకటించారని తెలిపారు. రైతుల పంటలకు సంబంధించి కనీస మద్దతు ధరపై ప్రస్తావన లేదన్నారు. వ్యవసాయంలో వెనుకబడిన జిల్లాలకు అమలు చేసే ధన, ధాన్య, కృషి యోజన పథకం కేవలం వంద జిల్లాలకే పరిమితం చేసినట్లు చెప్పారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు కేంద్రం ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించడం, ప్రభుత్వ రంగ సంస్థల్లోని పెట్టుబడులను రెండో విడతగా ఉపసంహరించాలనుకోవడం, ఆస్తుల విక్రయం, ప్రైవేటు భాగస్వామ్యంతో మారిటైమ్ మిషన్ వంటి నిర్ణయాలు కార్పొరేట్లకు అనుకూల అంశాలుగా ఉన్నాయని తెలిపారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచేందుకు తీసుకున్న చర్యలు శూన్యమన్నారు.

దళితులకు అన్యాయం : కెవిపిఎస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర బడ్జెట్‌లో దళితులకు అన్యాయం జరిగిందని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓ నల్లప్ప, అండ్ర మాల్యాద్రి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్‌సి కమిషన్‌కు గతంలో రూ.70.79 కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది కేవలం రూ.41 కోట్లు కేటాయించారని తెలిపారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీ మేరకు సబ్‌ప్లాన్ చట్టం ఏర్పాటుకు పదేళ్ల నుంచి అధికారంలో ఉండి కూడా అమలు చేయకపోవడం దారుణమన్నారు.

కేంద్రం అప్పు రూ.180 లక్షల కోట్లు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం అప్పు రూ.180 లక్షల కోట్లకు పెరగనుంది. శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్రం అప్పుల వివరాలను పేర్కొన్నారు. 2025-26 ఏడాదికి గాను రూ.180,78,254.08 కోట్లకు రుణాలు పెరగనున్నట్లు తెలిపారు. అందులో దేశీయ రుణాలు రూ.174,14,333.42 కోట్లకు, విదేశీ అప్పులు రూ.6,63,920.67 కోట్లకు పెరుగుతాయని ప్రభుత్వం అంచనా వేసింది. గతేడాది 2024-2025 బడ్జెట్‌లో రూ.165,50,553.49 కోట్లను అప్పుగా చూపించింది. అందులో దేశీయ అప్పు రూ.159,32,257.73 కోట్లు కాగా, విదేశీ అప్పు రూ.6,18,295.76 కోట్లు అని పేర్కొంది. అంటే ఏడాదిలో రూ.15,27,700.59 కోట్లు అప్పు పెరిగింది.

ఆదాయపు పన్ను తగ్గింపు మంచి పరిణామం

- బయో డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ విజయకుమార్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర బడ్జెట్‌లో ప్రజలెవరూ ఊహించని విధంగా ఆదాయపు పన్ను తగ్గిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడం మంచి పరిణామమని బయో డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయకుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్‌డిఎ ప్రభుత్వం ఆర్థిక వృద్ధి కోసం కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలన్నీ పెద్దగా ఫలితాలనివ్వని నేపథ్యంలో చివరి అస్త్రంగా ఆదాయపు పన్ను తగ్గించడం అనే చర్యను తప్పక చేపట్టిందని స్పష్టమవుతోందని అన్నారు.

కార్పొరేట్లకే ప్రయోజనం

- ప్రజల కొనుగోలు శక్తి పెంచే ఒక్క పథకమూ లేదు
- కేంద్ర బడ్జెట్‌పై సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

(ప్రజాశక్తి-సీతారాం ఏచూరి నగర్)

కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు ప్రయోజనం చేకూర్చేలా ఉందే తప్ప ప్రజలకు ఏమీ మేలు చేయదని సిపిఎం పోలిట్‌బ్యూరోసభ్యులు బి.వి. రాఘవులు వ్యాఖ్యానించారు. నెల్లూరులో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా ఇక్కడి మల్లు స్వరాజ్యం, రుదద్రరాజు సత్యనారాయణ ప్రాంగణంలో శనివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్థిక సర్వేచూసినా..పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ చూసినా తేడా ఏమీలేదన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మధ్యతరగతి ప్రజానీకాన్ని ఆకర్షించేందుకు ఆదాయపు పన్ను శ్లాబ్ రేట్లలో మార్పు వంటివి కొన్ని చేశారన్నారు. పెరిగిన ధరలను బట్టి చూస్తే దాని ప్రభావం కూడా పరిమితమేనన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఢిల్లీ అసెంబ్లీ, ఈ ఏడాది జరగబోయే బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి రాజకీయ లబ్ధిపొందేందుకు అరకొర రాయతీలు ప్రకటించిందన్నారు. ఆర్థిక వ్యవస్థ సమస్యల్లోనూ, సంక్షోభంలో ఉందని ఆర్థిక సర్వే చెప్పిన విషయాని ఆయన గుర్తు చేశారు. బడ్జెట్‌లో ప్రజల కొనుగోలు శక్తి పెంచే ఒక్క పదకం కూడా లేదన్నారు. అదానీ, అంబానీ వంటి బడా కార్పోరేట్లకు అధికలాభాలు కల్పించేలా ఉందన్నారు.ఆదాయపన్నుల రాయితీలు పెద్దగా లేవన్నారు.పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తే ఉద్యోగులకు లాభం జరిగేదని, ఆ పని కూడా ఈ బడ్జెట్‌లో చేయలేదన్నారు.గత బడ్జెట్‌లో ఉన్న ఇన్సెంటివ్స్ మాత్రమే ఇపుడూ చూపారన్నారు. అన్ని రాష్ట్రాలకు మద్దతుగా లేదన్నారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రాలను ఆదుకునేలా కనిపించడంలేదన్నారు. పన్నుల ఆదాయంలో ప్రస్తుతం రాష్ట్రాలకు ఇస్తున్నారని, దాన్ని 50శాతానికి పెంచాలన్న డిమాండ్‌ను ఆర్థిక మంత్రి పెడచెవిన పెట్టారని ఆయన విమర్శించారు. ప్రజల చేతికి డబ్బులు ఇవ్వకుండాకొనుగోలు శక్తి ఎలా పెరుగుతుందని ప్రశ్నించారు.మరో అంశం సంస్కరణలు వేగవంతం చేస్తామని చెప్పారని, ఇది చాలా ప్రమాదకరన్నారు.బీమా రంగంలోకి ఎఫ్‌డిఐని 100శాతం పెంచుతున్నామన్నారు. మైనింగ్, మెరైన్,విద్యుత్ రంగాలను ప్రవేటీకరణ చేయడానికి సిద్ధమయ్యారన్నారు.అప్పులు చేసేందుకు, అదానిని ప్రోత్సహించేందుకు ఈ చర్యలు ఉపయోగపడతాయన్నారు. అసెట్ మోనిటైజేషన్ ప్రక్రియతో రూ.10లక్షల కోట్లు రాబట్టుకోవాలనే ఆలోచన చేస్తున్నారన్నారు. ఇది ప్రజల ఆస్తులు అమ్మి కార్పోరేట్లకు దోచిపెట్టడం కాదా?అని ఆయన ప్రశ్నించారు. ఆస్తులు అమ్మకానికి పెడితే కారుచౌకగా కార్పోరేట్‌శక్తులు కొంటాయన్నారు.అపుడు ప్రజలకు ఏమీ మిగలదన్నారు.మరో అంశం చట్టాలను సరళీకరణ చేయడం మార్గంగా పెట్టుకున్నారన్నారు. కార్మికులు, ఉద్యోగులపై దాడులు చేసి వారిని ఇబ్బంది పెట్టకుండా ఇపుడు కొన్ని చట్టాలున్నాయన్నారు. వాటిని ఎత్తేస్తే అసలు నియంత్రణ లేకుండా పోతుందన్నారు. ప్రజలను స్వేచ్ఛగా దోచుకోవడానికి కార్పొరేట్లకు ఇది వీలు కల్పిస్తుందన్నారు. బడ్జెట్‌లో మంచి మాటలున్నాయే తప్ప కేటాయింపుల్లేవన్నారు. ఏఐ,స్కిల్డ్ వంటి మాటలు వినిపించాయే తప్ప అభివృద్ధికి ఎటువంటి కేటాయింపులూ లేవన్నారు. అందుకే కార్పోరేట్లకు మేలు చేసే ఈబడ్జెట్‌ను తాము వ్యతిరేకిస్తున్నామన్నారు.

రాష్ట్రానికి గుండు సున్నా

- కేంద్ర బడ్జెట్‌పై సిపిఎంరాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు వ్యాఖ్య

ప్రజాశక్తి- సీతారాం ఏచూరి నగర్)

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి గుండు సున్నా తప్ప ఏమీ లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి విశ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. నెల్లూరులో సీతారాం ఏచూరి నగర్‌లో జరుగుతున్న ఆ పార్టీ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడారు. త్వరలో జరగబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీహార్‌కు ఎక్కువ నిధులు చూపారన్నారు.రాష్ట్ర రాజధాని అమరావతికి నిధులు ఏమీలేవన్నారు. గతంలో చెప్పినవే మళ్లీ చెబుతున్నారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టుకూ నిధుల్లేవన్నారు. కడప ఉక్కు పరిశ్రమ ఊసే లేదన్నారు. దీన్ని పోర్టులకు అనుసంధానం చేస్తే ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధికి నిధులు ఏమీ లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సిఎం చంద్రబాబు కేంద్రం స్థితిని చూసి తలదించుకుంటారా?లేక కేంద్రంపై పోరాటం చేసి సంపాదించుకుంటారా?అనేది ఆయనే తేల్చుకోవాలన్నారు. కార్పోరేట్లకు మేలు చేసేలా ఉందే తప్ప సామాన్యులకు ఈ బడ్జెట్‌లో ఏమీలేదన్నారు.

ఈ ఏడాదీ అప్పుల తిప్పలే !

- రాష్ట్రానికి తప్పని కోతలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కేంద్రం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌ను గమనిస్తే రానున్న రోజుల్లో రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు తప్పవన్న భావన వ్యక్తమవుతోంది. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆదాయ వ్యయాల పట్టిక నుంచి ఈ మేరకు సంకేతాలు అందుతున్నట్లు వక్తలు భావిస్తున్నారు. కేంద్ర బడ్జెడ్‌లో ఆదాయం కన్నా వ్యయం భారీగా చూపించడం, భారీ లోటును అప్పుల ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించడం చూస్తే రాష్ట్రాలకు కావాల్సిన ఆర్థిక వనరులను భర్తీ చేయడం కష్టమేనన్న భావన వ్యక్తమవుతోంది.

ముగుస్తున్న ఆర్థిక సంవత్సరం మాదిరిగానే కొత్త ఆర్థిక సంవత్సరంలోనూ రాష్ట్రానికి కోతలు తప్పవని అధికారులు అంచనాలకు వస్తున్నారు.

ప్రస్తుత బడ్జెట్‌ను రూ.50.65 లక్షల కోట్లతో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. గత బడ్జెట్ కన్నా ఇది 2.44 లక్షల కోట్లు అధికంగా ఉంది. అయితే సవరణ బడ్జెట్‌తో పోల్చి చూస్తే ఏకంగా 3.49 లక్షల కోట్ల వరకు అధికంగా ఉంది. గతేడాది రూ.48.20 లక్షల కోట్లకు బడ్జెట్ ఆమోదించగా, చివరకు రూ.47.16 లక్షల కోట్లకు తగ్గించాల్సి వచ్చింది. ప్రస్తుతం ఆమోదించిన రూ.50.65 లక్షల కోట్ల బడ్జెట్‌లో ఆదాయాన్ని మాత్రం రూ.34.96 లక్షల కోట్లుగా అంచనా వేయగా, మిగిలిన రూ.15.69 లక్షల కోట్లను రుణాలుగా సేకరించనున్నట్లు కేంద్రం తన బడ్జెట్ ప్రతిపాదనల్లో పేర్కొంది.

గతేడాది కూడా రూ.15.69 లక్షల కోట్లనే రుణాలుగా సేకరించారు. దీంతో రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లకు గండిపడింది. డిసెంబర్ వరకు రూ.33 వేల కోట్లు రావాల్సి ఉండగా, నిధుల లేమితో కేవలం రూ.11 వేలు కోట్లు వచ్చాయి. ఆర్థిక కారణాల వల్లే పూర్తి స్థాయి నిధులు ఇవ్వలేకపోతున్నట్లు కేంద్రం చెబుతోందని రాష్ట్ర అధికారులు అంటున్నారు. ఇక కొత్త ఆర్థిక సంవత్సరంలోనూ ఇదే పరిస్థితి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

ఆస్తుల కల్పనకు నిధులేవీ..?

పెట్టుబడి వ్యయంపై బడ్జెట్ గణాంకాలను పరిశీలిస్తే.. ఆస్తుల కల్పన చేసేందుకు కేటాయిస్తున్న నిధులు కూడా అతి తక్కువగా ఉన్నట్లు తేలింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆస్తుల కల్పన పేరిట బడ్జెట్‌లో రూ.3,90,778 కోట్లు ప్రతిపాదించగా, చివరకు కేవలం రూ.2,99,891 కోట్లు మాత్రమే ఖర్చు చేయగలిగారు. ఇక కొత్త బడ్జెట్‌లోనూ పాత వ్యయాన్ని అధ్యయనం చేయకుండానే ఏకంగా రూ.4,27,192 కోట్లు ప్రతిపాదించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో చేసిన వ్యయం కన్నా ఈసారి ఏకంగా రూ.1,72,699 కోట్లు అధికంగా ప్రతిపాదించారు.

రూపాయి రాక...పోక

న్యూఢిల్లీ : ప్రభుత్వ ఖజానాకు చేరే ప్రతి రూపాయిలోనూ 66 పైసలు ప్రత్యక్ష, పరోక్ష పన్నుల ద్వారానే సమకూరుతున్నాయని కేంద్ర బడ్జెట్ పత్రాలు చెబుతున్నాయి. 24 పైసలు అప్పుల ద్వారా వస్తుండగా 9 పైసలు పెట్టుబడుల ఉపసంహరణ వంటి పన్నేతర ఆదాయం నుండి జమ అవుతున్నాయి. ఒక పైసా రుణేతర మూలధనపు వసూళ్ల ద్వారా సమకూరుతోంది. కార్పొరేట్, వ్యక్తిగత ఆదాయ పన్ను సహా ప్రత్యక్ష పన్నుల రూపంలో 39 పైసలు వస్తున్నాయి. ఆదాయపన్ను ద్వారా 22 పైసలు, కార్పొరేట్ పన్ను ద్వారా 17 పైసలు ఖజానాకు జమ అవుతున్నాయి.

పరోక్ష పన్నులకు సంబంధించి ప్రతి రూపాయి ఆదాయంలోనూ గరిష్టంగా 18 పైసలు వస్తు సేవల పన్ను (జీఎస్టీ) ద్వారా వస్తున్నవే. రూపాయిలో ఎక్సైజ్ సుంకం ద్వారా ఐదు పైసలు, కస్టమ్స్ సుంకం ద్వారా నాలుగు పైసలు ఆర్జించవచ్చునని ప్రభుత్వం భావిస్తోంది.

ఇక వ్యయం విషయానికి వస్తే ప్రతి రూపాయి రాబడిలోనూ 20 పైసలు వడ్డీ చెల్లింపులకే ఖర్చవుతున్నాయి. పన్నులు, సుంకాల్లో రాష్ట్రాల వాటా 22 పైసలు. రక్షణ రంగానికి ఎనిమిది పైసలు కేటాయించారు. ప్రతి రూపాయి రాబడిలోనూ కేంద్ర రంగ పథకాల అమలు కోసం 16 పైసలు ఖర్చు చేస్తారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల కోసం 8 పైసలు ఖర్చవుతాయి. 'ఆర్థిక కమిషన్, ఇతర బదిలీల' కోసం 8 పైసలు కేటాయించారు. సబ్సిడీలకు 6 పైసలు, పెన్షన్లకు 4 పైసలు ఖర్చు చేస్తారు. ఇతర ఖర్చుల కోసం ప్రతి రూపాయి ఆదాయంలోనూ 8

రక్షణ రంగానికి 6.81 లక్షల కోట్లు

న్యూఢిల్లీ : కేంద్ర బడ్జెట్‌లో రూ.1,92,387 కోట్లను మూలధనపు వ్యయం కోసం కేటాయించారు. ఇందులో ఎక్కువ భాగం నూతన ఆయుధాలు, యుద్ధ నౌకలు, ఇతర సైనిక హార్డ్‌వేర్ కొనుగోలుకు వెచ్చిస్తారు. 2025-26 బడ్జెట్‌లో రక్షణ రంగానికి రూ.6,81,210 కోట్ల కేటాయింపులు జరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు కేటాయింపులు రూ.6.22 లక్షల కోట్లతో పోలిస్తే ఇది స్వల్పంగా పెరిగింది. ప్రాంతీయ భద్రతకు సంబంధించి వేగంగా చోటుచేసుకుంటున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని సాయుధ దళాల ఆధునీకరణ కోసం కేటాయింపులు పెంచినట్లు కన్పిస్తోంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూలధనపు వ్యయం కోసం రూ.1.72 లక్షల కోట్ల కేటాయింపు జరిగింది. సవరించిన అంచనాల్లో దీనిని రూ.1,59,000 కోట్లుగా చూపారు. ఇందులో రూ.13,500 కోట్లను నేటికీ ఖర్చు చేయలేదు. కాగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో రోజువారీ నిర్వహణ ఖర్చులు, జీతాల కోసం రెవెన్యూ వ్యయం కింద రూ.4,88,822 కోట్లు కేటాయించారు. ఇందులో రూ.1,60,795 కోట్లు పెన్షన్ల చెల్లింపు కోసం ఖర్చు చేస్తారు. రక్షణ రంగానికి జరిపిన కేటాయింపును జీడీపీలో 1.91 శాతంగా అంచనా వేశారు. మూలధనపు వ్యయం కింద యుద్ధ విమానాలు, ఏరో ఇంజిన్ల కొనుగోలు కోసం రూ.48,614 కోట్లు కేటాయించారు. యుద్ధ నౌకల కోసం రూ. 24,390 కోట్ల కేటాయింపులు జరిగాయి. ఇతర సామగ్రి కోసం రూ.63,099 కోట్లు వ్యయం చేస్తారు. నౌకాదళ డాక్‌యార్డ్ ప్రాజెక్టుల కోసం ప్రత్యేకంగా రూ.4,500 కోట్లు కేటాయించారు. 2024-25 బడ్జెట్‌లో కేంద్రం రక్షణ రంగానికి రూ.6,21,940 కోట్లు కేటాయించింది.

ప్రజానుకూల ప్రగతిశీల బడ్జెట్

- సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా అనుకూలమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన మధ్యతరగతి ప్రజలకు పన్ను మినహాయింపు గొప్ప పరిణామం అని శనివారం ఎక్స్ (ట్విట్టర్)లో పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వికసిత భారత్ దార్శనికతను బడ్జెట్ ప్రతిబింబిస్తోందన్నారు. మహిళలు, పేదలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. రాబోయే ఐదేళ్లలో వృద్ధి ఆరు కీలక రంగాలను బడ్జెట్ గుర్తించిందని తెలిపారు. జాతీయ శ్రేయస్సు దిశగా ఈ బడ్జెట్ కీలక అడుగులు సూచిస్తోందని వివరించారు. దేశానికి సుసంపన్నమైన భవిష్యత్తును వాగ్దానం చేస్తూ సమగ్రమైన బ్లూప్రింట్ పనిచేస్తుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి, ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు అభినందనలు తెలియజేశారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సహకారం అందించేలా కేంద్ర బడ్జెట్

- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సంక్షేమం-సంస్కరణలు సమపాళ్లగా వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారని జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఎక్స్‌లో స్పందించారు. ఆదాయపు పన్ను మినహాయింపు రూ.12 లక్షలకు పెంచడం ద్వారా మధ్యతరగతి ఉద్యోగులకు భారీ ఊరటగా నిలుస్తుందన్నారు. పోలవరం ప్రాజెక్టు వ్యయ సవరణకు ఆమోదించడమే కాకుండా రూ.5,936 కోట్లను కేటాయించడం, నీటి నిల్వ సామర్థ్యాన్ని 41.15 మీటర్లకు అనుమతినివ్వడం, బ్యాలెన్స్ గ్రాంటు రూ.12,157 కోట్లుగా ప్రకటించడం మంచి పరిణామమన్నారు. పోలవరం అథారిటీకి అదనంగా మరో రూ.54 కోట్లు కేటాయించి పోలవరం నిర్మాణం వేగవంతమయ్యేందుకు సహకరించారని పేర్కొన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.3,295 కోట్లను కేటాయించడం ద్వారా స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ఎన్‌డిఎ ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి రుజువైందన్నారు. విశాఖ పోర్టు అభివృద్ధికి రూ.730 కోట్లు కేటాయింపు ద్వారా పోర్టు సామర్థ్యం పెంపుతోపాటు వాణిజ్యాభివృద్ధికి దోహదపడనున్నాయన్నారు. వ్యవసాయం, రైతాంగ, పారిశ్రామిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఔషధ, విమానయాన, మౌలిక రంగాల్లో సమూల మార్పులు చేస్తూ పేదరికం తగ్గించే దిశగా ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా బడ్జెట్ రూపొందించారన్నారు.

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే బడ్జెట్ : పురందేశ్వరి

దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. ఆర్థిక వృద్ధిని, దేశ అభివృద్ధిని ప్రోత్సహించే బడ్జెట్ అని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

చంద్రబాబు ఏం తీసుకొచ్చారో చెప్పాలి

- మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ మంచిగా ఉందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారని, అయితే రాష్ట్రానికి ఆయన ఏమి తీసుకొచ్చారో చెప్పాలని ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రశ్నించారు. కర్నూలులోని ఎస్‌వి కాంప్లెక్స్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 12 మంది ఎంపిలు ఉన్న బీహార్‌కు ఎక్కువ నిధులు ఇచ్చారని, 16 మంది ఎంపిలున్న టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి ఏం తెచ్చిందని ప్రశ్నించారు. విశాఖ ఉక్కుకు కావాల్సింది అప్పులు కాదని, సొంత గని అని తెలిపారు. అప్పు తెచ్చుకుని రాష్ట్ర ప్రభుత్వం పండగ చేసుకుంటోందని విమర్శించారు. చిత్తశుద్ధితో అభివృద్ధికి కృషి చేయాలని, రాజకీయాలు చేయొద్దని కోరారు. బీహార్ కోసం మకాన బోర్డు, నేషనల్ ఫుడ్, విమానాశ్రయాలు అభివృద్ధి, మిధునాల్ ప్రాంతానికి కెనాల్, ఐఐటి అభివృద్ధి చేస్తున్నారని, టిడిపి కూటమి ప్రభుత్వం ఏం అభివృద్ధి సాధించిందని ప్రశ్నించారు. 150 అడుగులు నిర్మించాల్సిన పోలవరం ప్రాజెక్టుకు కేవలం రూ. ఐదు వేల కోట్లు తీసుకొచ్చారని తెలిపారు. 2017 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వం తప్పిదం వల్లే ఈ సమస్య ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో నాలుగు పోర్టులను ప్రారంభిస్తే వాటి అభివృద్ధికి నిధులు ఎందుకు తేలేదో సమాధానం చెప్పాలని చంద్రబాబును డిమాండ్ చేశారు.

ఆదివాసులకు అశనిపాతం

- ఆదివాసీ గిరిజన సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ మేరకు కమిటీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు లోత రాంబాబు, కిల్లో సురేంద్ర శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వికసిత్ భారత్ అని అంటూ ప్రచారం చేసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం గిరిజనులను మరింత పేదరికంలోకి నెట్టే విధంగా బడ్జెట్ కేటాయింపులు చేసిందన్నారు. దేశం మొత్తం బడ్జెట్ కేటాయింపులు రూ.50,65,345 కోట్లు కాగా, దేశంలో గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగ బద్ధంగా 8.8 శాతం ప్రకారం గిరిజన సబ్‌ప్లాన్‌కు రూ.3,54,574 కోట్లు కేటాయించాల్సి ఉందన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో కేవలం రూ.1,29,249 కోట్లు కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేసిందన్నారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పొరేట్లు, బడా కాంట్రాక్టర్లు, ధనవంతుల ప్రయోజనాలకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేసిందన్నారు. ఉన్నత విద్యలో గిరిజన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం గతేడాది రూ.240 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది కేవలం రూ.2 కోట్లు కేటాయించడం దారుణమన్నారు.

చేనేతలకు తీవ్ర అన్యాయం

- ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

కేంద్ర బడ్జెట్లో చేనేతకు కేవలం రూ.200 కోట్లు కేటాయించడం ద్వారా ఆ రంగానికి తీవ్ర అన్యాయం చేశారని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ విమర్శించారు. ఏడాదికి రూ.5 వేల కోట్లు కేటాయిస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి ఇప్పుడు మోసం చేశారన్నారు. 45 లక్షల గ్రామీణ కుటుంబాలు ఆధారపడిన ఈ రంగానికి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు. చేనేత కుటుంబాలకు అవసరమైన విధానాలు కూడా రూపొందించకుండా కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని తెలిపారు.

బీహార్ ఎన్నికల బడ్జెట్ : షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినది భారత్ బడ్జెట్ కాదని, బీహార్ ఎన్నికల బడ్జెట్ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. బడ్జెట్‌లో నిధుల కేటాయింపు బీహార్‌కు ఫుల్..., ఎపికి నిల్ అన్న చందంగా ఉందని శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. రాష్ట్ర ప్రజల మద్దతుతో గద్దెనెక్కి రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రస్తావనే లేకుండా ప్రజల మనోభావాలను దెబ్బతీశారన్నారు. రాజధాని అమరావతికి గతంలో ఇచ్చిన రుణం తప్ప బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. పోలవరం అంచనాలకు ఆమోదం అన్నారే కాని ఆశించిన స్థాయిలో బడ్జెట్ కేటాయించలేదని తెలిపారు. విభజన హామీలను తుంగలో తొక్కారని, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు ఇవ్వలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకంగా పరిశ్రమలను కేటాయించలేదని తెలిపారు. మెట్రో రైల్ ప్రాజెక్టును పట్టించుకోలేదన్నారు. సిఎం చంద్రబాబు నిస్సహాయతకు ఈ బడ్జెట్ నిదర్శనమన్నారు.

ప్రజా వంచక బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే వున్న అసమానతలు ఇంకా పెరుగుతాయని పొలిట్‌బ్యూరో విమర్శించింది. సంపన్నులపై, బడా కార్పొరేట్ సంస్థలపై పన్నులు వేయడం, ఉపాధిని ఉత్పత్తి చేయడానికి దోహదపడేలా ప్రభుత్వ పెట్టుబడులను పెంచడం ద్వారా వనరులను సమీకరించడానికి, అలాగే మన ప్రజలకు కనీస వేతనాలకు హామీ కల్పించడానికి బదులు అందుకు భిన్నమైన చర్యలు చేపట్టడానికే మొగ్గుచూపింది. ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించడం ద్వారా సంపన్నుల వల్ల మరింత పెద్ద మొత్తంలో సంపద పోగుపడాలని కోరుకుంటోంది. ఇందుకోసం ప్రభుత్వ ఆస్తులు, ప్రభుత్వ వ్యయాలను కూడా వారి సేవలో వుంచుతోంది. బీమా రంగంలో వంద శాతం ఎఫ్‌డిఐని ప్రవేశపెట్టాలని ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రతిపాదించింది. అలాగే విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించాలని కూడా భావిస్తోంది. అందువల్ల ఇది సంపన్నుల కోసం సంపన్నులు రూపొందించిన బడ్జెట్.

జిడిపిలో వ్యయాన్ని శాతంగా చూసినట్లైతే మరోసారి కోతపడింది. 2020-21 నుండి ప్రతి ఏటా ఇలా జరుగుతునే వుంది. 2024-25లో వ్యయం 14.6శాతం వుండగా, 2025-26లో ఇది 14.2శాతానికి తగ్గింది. పైగా ప్రభుత్వం ఆర్భాటంగా చెబుతున్న దానికి పూర్తి భిన్నంగా జరుగుతోందని బడ్జెట్ పత్రాలను బట్టి చూస్తే తెలుస్తోంది. వాస్తవానికి బడ్జెట్‌లో ఖర్చు చేస్తామని హామీ ఇచ్చిన దాని కన్నా దాదాపు లక్ష కోట్ల రూపాయిలు తక్కువగా గతేడాది ఖర్చు పెట్టారు. మరో మాటలో చెప్పాలంటే, గత రికార్డును పరిశీలిస్తే, హామీలిచ్చిన మేరకు కూడా ప్రభుత్వం ఖర్చు పెట్టనందున ఆ అరకొర కేటాయింపులు కూడా పూర్తి స్థాయిలో అమలయ్యాయని చెప్పలేం. బడ్జెట్‌లో పేర్కొన్న గణాంకాలతో పోలిస్తే, గతేడాది, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు రూ.1,12,000కోట్ల మేరకు బదలాయింపు మొత్తాలను తగ్గించింది. కేంద్ర ప్రాయోజిత పథకాలకు ఇచ్చే నిధులను రూ.90వేల కోట్లు మేరకు తగ్గించగా, ఆర్థిక సంఘం, ఇతర బదలాయింపుల ద్వారా రావాల్సిన మొత్తాలను రూ.22వేల కోట్లు తగ్గించారు. ఆ రకంగా, సమాఖ్యవాదం సూత్రాలను నీరుగార్చడాన్ని, రాష్ట్రాల హక్కులపై దాడులు జరపడాన్ని బడ్జెట్ ప్రతిబింబించింది.

2024-25లో కోతలు పెట్టుబడుల వ్యయాలను కూడా దెబ్బ తీశాయి. బడ్జెట్‌లో పేర్కొన్న గణాంకాల కన్నా ఇవి దాదాపు 93వేల కోట్లు తక్కువగా వుండనున్నాయి. ఆహార సబ్సిడీలు, వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలు, విద్య, గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమం, పట్టణాభివృద్ధి ఇలా అన్ని రంగాలు ఈ కోతలను ఎదుర్కొన్నాయి. 2025-26 సంవత్సరానికి కూడా దాదాపు 2024-25 బడ్జెట్ గణాంకాలే వున్నాయి. వాస్తవానికి ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లైతే ఈ కేటాయింపులు స్తంభించాయి. జిడిపిలో శాతంగా చూస్తే గతేడాది కన్నా తగ్గాయి. గతేడాది బడ్జెట్‌లో ఆహార రంగానికి కేటాయింపులు రూ.2.05 లక్షల కోట్లుగా వున్నాయి. కానీ గతేడాది సవరించిన అంచనాల్లో వ్యయం రూ.7,830కోట్లు తగ్గింది. ఈసారి బడ్జెట్‌లో ప్రతిపాదిత మొత్తం రూ.2.03 లక్షల కోట్లుగా వుంది. అంటే ఇది గతేడాది బడ్జెట్‌లో ప్రతిపాదించిన మొత్తాల కన్నా తక్కువగానే వుంది. అలాగే, విద్యా రంగానికి కూడా గతేడాది బడ్జెట్‌లో కేటాయింపులు 1.26లక్షల కోట్లు కాగా సవరించిన అంచనాలు చూస్తే వారు 11,584కోట్లు తక్కువగా ఖర్చు పెట్టారని తెలుస్తోంది. ఈ ఏడాది బడ్జెట్‌లో విద్యా రంగ కేటాయింపులు గతేడాది బడ్జెట్ అంచనాల కన్నా కేవలం 14,596 కోట్లు మాత్రమే ఎక్కువ. సాధారణంగా చూసినట్లైతే ఈ కేటాయింపులు కేవలం 2.3శాతమే పెరిగాయి. అదే ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లైతే వాస్తవంగా ఎలాంటి పెరుగుదల లేదు. ఇక ఆరోగ్య రంగ కేటాయింపులకు సంబంధించి సవరించిన అంచనాలు గతేడాది బడ్జెట్ అంచనాల కన్నా తక్కువగానే వున్నాయి. వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాల రంగంలో బడ్జెట్ అంచనా 1.5లక్షల కోట్లుగా వుండగా, ప్రభుత్వం వ్యయం సవరించిన అంచనాల ప్రకారం 10,992కోట్లు తక్కువగా వుంది. గతేడాది సవరించిన అంచనాల ప్రకారం ఎల్‌పిజి సబ్సిడీని 14.7 వేల కోట్ల నుండి ఈ ఏడాది బడ్జెట్‌లో 12వేల కోట్లకు తగ్గించారు.

గ్రామీణ పేదలకు జీవనాడిగా వున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేటాయింపులు అరకొరగా వున్నాయంటేనే ఈ ప్రభుత్వ నయవంచన అర్ధమవుతోంది. డిమాండ్ పెరిగినప్పటికీ కేటాయింపులు మాత్రం 86వేల కోట్ల రూపాయల దగ్గరే స్తబ్ధుగా వున్నాయి. ఇది గ్రామీణ పేదలపై క్రూరంగా దాడి చేయడమే కాదు, వంద రోజులు పని కల్పించాలన్న చట్టబద్ధమైన హక్కుపై అత్యంత దారుణంగా దాడి చేయడమే. వ్యవసాయరంగ దుస్థితిని పరిష్కరించడానికి, రైతుల ఆత్మహత్యలను నివారించడానికి కీలకమైన అంశమైన రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) కల్పించాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం పెడచెవిన పెడుతోంది.

ఎస్‌సి, ఎస్‌టిలు, మహిళలపై పెట్టే వ్యయాలకు బడ్జెట్‌లో ప్రత్యేక పద్దులు వున్నాయి. ముఖ విలువ (ఫేస్ వాల్యూ) వద్దే పరిశీలించినా కూడా ప్రభుత్వ ఘోర నిర్లక్ష్యం ఎంతలా వుందో బడ్జెట్ పత్రాలు చూపిస్తున్నాయి. 2024-25లో ఎస్‌సిలకు కేటాయింపుల్లో రూ.27వేల కోట్లు కోత పడ్డాయి. ఎస్‌టిలకు కూడా ఇదే రీతిలో రూ.17వేల కోట్లు కోత పడింది. జనాభాలో ఆయా సామాజిక గ్రూపుల శాతం ఎలా వుందో ఆ దామాషా మేరకే వ్యయం కూడా వుండాలని మార్గదర్శకాలు నిర్దేశిస్తుండగా, మొత్తం వ్యయాల్లో ఇటువంటి వ్యయాల వాటాలు గణనీయమైన రీతిలో తగ్గుతున్నాయి. 2025-26 సంవత్సరానికి, ఎస్‌సి, ఎస్‌టిలకు వరుసగా మొత్తం వ్యయాల్లో కేవలం 3.4శాతం, 2.6శాతం మాత్రమే కేటాయింపులు వున్నాయి. ఈశాన్య ప్రాంతాలకు కేటాయింపులు కూడా బడ్జెట్ గణాంకాలతో పోలిస్తే రూ.13వేల కోట్లు తగ్గాయి. బాలల సంక్షేమంపై కూడా కేటాయింపుల్లో కోత పడింది. 2023-24 బడ్జెట్‌తో పోలిస్తే 2024-25 సంవత్సరానికి సాధారణ బడ్జెట్, కన్నా చిన్నదిగా వుంది. ఈ పద్దుల కింద కేటాయింపులు 2025-26లో కూడా తక్కువగానే కొనసాగుతున్నాయి.

పన్ను మినహాయింపు పరిమితిని 12లక్షల రూపాయలకు పెంచడం ద్వారా "మధ్య తరగతి ప్రజలకు సాయం చేస్తున్నాం" అన్న ప్రచారం చాలా జరుగుతోంది. వ్యక్తిగత ఆదాయపన్నులో తీసుకువచ్చిన ఈ మార్పుల వల్ల మధ్య తరగతి ప్రజలు పొందే ప్రయోజనం దేశ జనాభాలో ఒక శాతం కన్నా తక్కువమంది వుండే సంపన్న వర్గం పొందే ప్రయోజనాల కన్నా చాలా తక్కువగా వుండనుంది. ఆదాయపన్ను రాయితీల కారణంగా ప్రభుత్వానికి వచ్చే నష్టం రూ.లక్ష కోట్లలో ప్రధాన వాటా పొందేది కూడా వారే కానున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా, అధిక ఆదాయ పన్ను స్లాబ్ రేట్లను పెంచరాదని ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని దిగువ మధ్య తరగతి వర్గాల పన్ను భారం తగ్గింపుతో కలిపివుంటే బాగుండేది

మోడీ ప్రభుత్వ దివాళాకోరుతనాన్ని 2025-26 కేంద్ర బడ్జెట్ ప్రతిబింబిస్తోంది. సంపన్నులు, కార్పొరేట్ రంగ ప్రయోజనాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం కట్టుబడి వుందని రుజువైంది. ఆర్థిక వ్యవస్థలో మాంద్యాన్ని పరిష్కరించేందుకు కనీసం ఎలాంటి వాస్తవిక విధానాన్ని రూపొందించలేకపోయింది. భారతదేశంలో వేతనాలు కరోనా ముందు కాలం కన్నా తక్కువగా వున్న పరిస్థితి నెలకొందని, డిమాండ్ ఇబ్బందుల కారణంగా అభివృద్ధి కూడా మందగిస్తోందని ఆర్థిక సర్వే పేర్కొనగా ఈ సంక్షోభం తీవ్రత లేదా దాని స్వభావం ఈ ప్రభుత్వానికి, ఆర్థిక మంత్రికి కనిపించనట్లు వుంది. దేశ ఆర్థిక వ్యవస్థకు తమ సారథ్యం గొప్పగా వుందని వారు చెప్పుకోవడం దగ్గరే ఆగిపోయారు. ఖర్చులు తగ్గించడం, సంపన్నులపై పన్నులు తగ్గించడం, ప్రైవేటు కార్పొరేట్, విదేశీ పెట్టుబడిదారుల జంతు స్ఫూర్తిని వెలికితీసే చర్యలేవీ కూడా ఈ సమస్యను పరిష్కరించలేదు, పెట్టుబడులను సృష్టించలేదు, ఉపాధి వృద్ధిని తీసుకురాలేదు అనడానికి పెద్ద ఎత్తున సాక్ష్యాధారాలు కనిపిస్తున్నాయి. 2025-26 సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ అనేది ఘోరంగా విఫలమైన విధానానికి తాజా కొనసాగింపు మాత్రమే.

మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టడానికి ప్రజలను సమీకరించాల్సిందిగా అన్ని పార్టీ శాఖలకు పొలిట్‌బ్యూరో పిలుపునిస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా ఆర్‌పి ఠాగూర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా మాజీ డిజిపి ఆర్‌పి ఠాగూర్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం జిఓ ఆర్‌టి నెంబరు 232ను శనివారం విడుదల చేసింది. న్యూఢిల్లీ కేంద్రంగా ఎపి భవన్‌లో ఆయన విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఆయన బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి రెండేళ్లపాటు పదవిలో కొనసాగనున్నారు.

పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఎబి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎపిఎస్‌పిహెచ్‌సిఎల్) ఛైర్మన్‌గా మాజీ ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావును ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు జిఓఎంఎస్ నెంబరు 11ను హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్ శనివారం విడుదల చేశారు. ఈయన బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి రెండేళ్లపాటు పదవిలో కొనసాగనున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఎబి వెంకటేశ్వరరావు సస్పెన్షన్‌కు గురై న్యాయపోరాటం చేసి సర్వీస్ చివరి రోజు విధి నిర్వహణలో చేరిన విషయం తెలిసిందే. తాజాగా కూటమి ప్రభుత్వం ఆయన సస్పెన్షన్‌ను ఎత్తివేసి క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి పాఠకులకు విధితమే.

చిత్తడి నేలలు పరిరక్షణ

- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చిత్తడి నేలలను పరిరక్షించుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకృతిలో అత్యంత విలువైన పర్యావరణ వ్యవస్థలో చిత్తడి నేలలు ప్రధానమైనవని పేర్కొన్నారు. చిత్తడి భూముల ప్రాధాన్యాన్ని అందరూ గుర్తించాలని కోరారు. ఇవి సహజ నీటి శుద్ధి కేంద్రాలు కార్బన్ నిల్వ కేంద్రాలు, వర్షపు నీటిని భూగర్భానికి చేరుస్తూ పర్యావరణ సమతుల్యతను కాపాడే అసాధారణమైన ప్రదేశాలుగా వివరించారు. ఈ భూములు భూకంప ఉధృతిని తగ్గించడంలో, వాతావరణ మార్పులను నియంత్రించడంలో, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కొల్లేరు, పులికాట్ సరస్సులను రక్షించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. ఆక్రమణలను నివారించేందుకు, భౌగోళిక పరిమితులను కచ్చితంగా నిర్ధారించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

తిరుపతిలో ఉద్రిక్తత

- వైసిపి అభ్యర్థి భవనం కూల్చివేత
- అడ్డుకునే ప్రయత్నంలో భూమన, శిరీష అరెస్టు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

డిప్యూటీ మేయర్ పదవికి వైసిపి తరపున పోటీలో ఉన్న శేఖర్‌రెడ్డి తిరుపతి డిబిఆర్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న ఆరు అంతస్తుల భవనాన్ని మున్సిపల్ కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ అధికారులు కూలదోసేందుకు శనివారం సిద్ధమయ్యారు. దీంతో తిరుపతిలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న మేయర్ శిరీష, డిప్యూటీ మాజీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహించారు. భవన నిర్మాణాన్ని కార్పొరేషన్ అధికారులు కూల్చే ప్రయత్నం చేయడంతో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. కొంతమంది వైసిపి కార్యకర్తలను అరెస్టు చేసి ఎస్‌వి క్యాంపస్ పోలీసు స్టేషన్‌కు తరలించారు.

తరువాత మేయర్ శిరీష, అభినయ్‌రెడ్డిని అరెస్టు చేసి పోలీసు వాహనంలో తీసుకెళ్లారు. ప్రజాస్వామ్య విధానాలను తుంగలో తొక్కి, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం కుట్రలకు తెరదీస్తోందని ఎంపి గురుమూర్తి విమర్శించారు. శేఖర్‌రెడ్డి నిర్మిస్తున్న భవనానికి ఎటువంటి అనుమతులు లేవని డిప్యూటీ సిటీ ప్లానింగ్ ఆఫీసర్ మహాపాత్ర తెలిపారు. నిర్మాణంలో ఉన్న భవనం 22ఎ పరిధిలో ఉందని, అందులో కొంత భూమి టిటిడికి సంబంధించినదని తెలిపారు.

నదుల అనుసంధానానికి కేంద్రాన్ని ఒప్పిస్తాం

మొదటిపేజి తరువాయి

తెలిపారు. వాట్సప్ పాలన ద్వారా 161 సర్వీసులను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. స్వర్ణాంధ్ర 2047 నాటికి రూ.55 లక్షల మేరకు తలసరి ఆదాయం ఉండాలని, ఏటా 15 శాతం వృద్ధితో దేశంలో రాష్ట్రం నెంబర్‌వన్‌గా నిలవాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆహారోత్పత్తుల హబ్‌గా మార్చడానికి గల అవకాశాలను అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. ఆర్‌టిసి బస్సులన్నింటినీ ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చాలనుకుంటున్నానని తెలిపారు. రైతు భరోసా విడుదల చేయాలని చంద్రబాబును ఓ రైతు అడగగా.. అమ్మబడి, రైతు భరోసాకు కట్టుబడి ఉన్నామని, త్వరలో నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

బ్రాండిక్స్‌లో 1, 3 యూనిట్ల కార్మికుల సమ్మె

జీతాలు పెంచాలని, వేధింపులు, అరగంట సమయం పెంపు ఆపాలని డిమాండ్

ప్రజాశక్తి -అచ్యుతాపురం (అనకాపల్లి జిల్లా)

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలోని బ్రాండిక్స్ కంపెనీ 1, 3 యూనిట్లలో శనివారం ఉదయం ఎ షిఫ్ట్ మహిళా కార్మికులు సమ్మె చేశారు. జీతాలు పెంచాలని, వేధింపులు ఆపాలని, టార్గెట్ల ఒత్తిడి తగ్గించాలని, అరగంట పని పెంపును ఉపసంహరించుకోవాలని, సీనియర్లకు గోల్డ్ కాయిన్ ఇవ్వాలని, ఇంటర్, డిగ్రీ చదివే తమ పిల్లలకు ఉపకార వేతనాలు మంజూరు చేయాలని, డస్ట్ అలవెన్స్, పిఎఫ్ సమస్యలు పరిష్కరించాలని తదితర డిమాండ్లతో నినాదాలు చేస్తూ ప్రధాన గేటు ఆవరణలో నిరసన చేపట్టారు. ఎ షిఫ్ట్‌కు వచ్చిన మహిళా కార్మికులు ఎండలో సాయంత్రం 4 గంటల వరకు పోరాటం కొనసాగించారు. తర్వాత బి షిఫ్ట్‌కు వచ్చిన మహిళా కార్మికులు పోరాటంలో పాల్గొని ఆందోళనను కొనసాగించారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరితే నెల రోజులు సమయం పడుతుందని పరిశ్రమ ప్రతినిధులు చెప్పడం విచారకరమని కార్మికులు తెలిపారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సిఐటియు ప్రతినిధుల అరెస్టులు

బ్రాండిక్స్‌లో సమ్మె చేస్తున్న మహిళా కార్మికులు, మద్దతు తెలపడానికి వెళ్లిన సిఐటియు నాయకుడు సోమనాయుడును అరెస్టు చేసి బైక్‌పై తరలిస్తున్న పోలీసులు

బ్రాండిక్స్ ఆవరణలో డిమాండ్ల సాధనకు సమ్మె చేస్తున్న మహిళా కార్మికులకు మద్దతుగా వెళ్లిన సిఐటియు నాయకులు కె.సోమనాయుడు, చింతకాయల శివాజీ, చలపతిలను పోలీసులు అక్రమంగా అరెస్ట చేశారు. వీరి అరెస్టును సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్రావు, ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, జి.దేముడునాయుడు, కోశాధికారి వివి.శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గంటా శ్రీరామ్ వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు. సిఐటియు నేతల అరెస్టుపై రైతు ప్రజాసంఘాల ప్రతినిధులు నిరసన తెలిపారు.

నేటికీ అందని చేపల వేట నిషేధ భృతి

- మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

చేపల వేట నిషేధం గడువు ముగిసి 8 నెలలు దాటుతున్నా.. నేటికీ చేపల వేట నిషేధ భృతి ఇంతవరకు లబ్ధిదారుల ఖాతాల్లో జమకాలేదని ఎపి మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం పేర్కొంది. ఈ మేరకు శనివారం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు. సముద్రంలో ప్రమాదాలు జరగకుండా లైఫ్ జాకెట్లు, ఫైబర్ రింగులు, జిపిఎస్, ఎకో, అగ్ని ప్రమాదాలు జరగకుండా నత్రజని సిలిండర్లతోపాటు పరికరాలు ఇవ్వాలని, లబ్ధిదారుల ఖాతాల్లో నగదును తక్షణమే జమ చేయాలని డిమాండ్ చేశారు.

గవర్నర్‌తో డిజిపి హరీష్‌కుమార్ భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌తో డిజిపి హరీష్‌కుమార్‌గుప్తా శనివారం బేటీ అయ్యారు. డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో గవర్నర్‌ను ఆయన మర్యాద పూర్వకంగా రాజ్‌భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న శాంతి భద్రతలు, పోలీసింగ్‌లో తీసుకురానున్న మార్పులు, సైబర్‌క్రైమ్ నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు గురించి గవర్నర్‌కు డిజిపి వివరించినట్లు సమాచారం.

ఉత్సాహంగా అరకు చలి ఉత్సవ్

ప్రజాశక్తి-అరకులోయ (అల్లూరి జిల్లా)

సాంస్కృతిక ప్రదర్శనలిస్తున్న కళాకారులు

అరకులోయలో ప్రారంభమైన 'అరకు చలి ఉత్సవ్' కార్యక్రమం శనివారం రెండో రోజు అలరించింది. ఉత్సవ్ సందర్భంగా వివిధ రాష్ట్రాల కళాకారుల ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. వందేమాతరం శ్రీనివాస్ ఆలపించిన సినీ గీతాలు ఆకట్టుకున్నాయి. పరశురాం, కృష్ణమూర్తి థింసా నృత్యాలు, శ్రీకాకుళం తప్పెటగుళ్ళు, తమిళనాడు తోడ డాన్స్, మధ్యప్రదేశ్ బ్యాండ్, కొమ్ము డాన్స్, భరతనాట్యం, సుగల్ డాన్స్, వెస్ట్రన్ డాన్స్, బస్తార్ బ్యాండ్, గోండు డాన్స్, రంపచోడవరం కొమ్ము నృత్యం, విజయనగరం చెక్కభజన, మణిపూర్ డ్యాన్స్, జాంనాస్టిక్స్, ప్రకాశం జిల్లా సుభాని డాన్స్, మిరార్ డాన్స్ ఆకట్టుకున్నాయి. జబర్దస్త్ కమెడియన్లు అలరింపజేశారు. ఉత్సవ్‌లో భాగంగా అరకు ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో శనివారం మొక్కలు నాటారు. పార్కుకు విశుదగల్ అని నామకరణం చేశారు.

బొర్రా కేవ్ నుంచి చలి ఉత్సవ్ వేదిక వరకు సైక్లింగ్ పోటీని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎఎస్.దినేష్‌కుమార్ మాట్లాడుతూ.. అరకులోయ పూల బొకేలను రాష్ట్రానికి తొలి పరిచయం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

చండీగఢ్ విద్యుత్ సంస్థ ప్రైవేటీకరణను ఆపాలి

- సిపిఎం డిమాండ్

న్యూఢిల్లీ : చండీగఢ్ విద్యుత్ సంస్థ ప్రైవేటీకరణను ఆపాలని సిపిఎం కోరింది. అధికంగా లాభాలనార్జిస్తున్న, సమర్థవంతమైన రీతిలో పనిచేస్తున్న, తక్కువ టారిఫ్‌లు విధిస్తున్న ఈ విద్యుత్ సంస్థను చండీగఢ్ ప్రభుత్వం ప్రైవేటీకరించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోందని విమర్శించింది. గత అనేక సంవత్సరాలుగా దాదాపు రూ.250 కోట్లు చొప్పున లాభాలను ఆర్జిస్తున్న అధిక విలువ కలిగిన ఈ సంస్థను సరైన మదింపు లేకుండా కేవలం రూ.174.63 కోట్లు బేస్ ధరతో అత్యంత అసంబద్ధమైన రీతిలో వేలానికి పెట్టడాన్ని పార్టీ పొలిట్‌బ్యూరో విమర్శించింది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. చండీగఢ్ విద్యుత్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, వృద్ధులు, మహిళలు, పిల్లలనే తేడా లేకుండా అందరూ గత 50 రోజులుగా ఈ ప్రైవేటీకరణ చర్యకు వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్నారు. చండీగఢ్ ప్రజలు ప్రైవేటీకరణ వ్యతిరేక వేదికను రూపొందించారు.

ఇందులో అనేక గ్రామ కమిటీలు, ప్రజా సంక్షేమ సంఘాలు, స్వతంత్ర మహిళా సంఘాలు, గురుద్వారా కమిటీలు, రైతు, యువజన సంఘాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. సంబంధిత పక్షాల మాట వినడానికి బదులుగా చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతం వారిపై అత్యవసర సేవల నిర్వహణ చట్టం (ఎస్మా) అమలు చేసింది. నాయకత్వంపై ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేసింది. ఇక తమ పోరాటానికి చిట్టచివరి ప్రయత్నంగా విద్యుత్ ఉద్యోగులు సమ్మె నోటీసును అందజేశారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లలో కూడా విద్యుత్ రంగ ప్రైవేటీకరణకు ఇలాంటి ప్రయత్నాలే చేపట్టారు. దీనివల్ల ఇంధన సార్వభౌమాధికారం, భద్రత ప్రమాదంలో పడుతుందని పొలిట్‌బ్యూరో హెచ్చరించింది. ఈ ప్రైవేటీకరణ యత్నాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించాలని పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది. ఉద్యోగులపై చేపట్టిన అణచివేత చర్యలన్నింటినీ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించాలని, సంబంధిత పక్షాలతో అంటే విద్యుత్ ఉద్యోగులు, వినిమయదారుల ప్రతినిధులతో చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేసింది.

మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్

నవీన్ చావ్లా కన్నుమూత

న్యూఢిల్లీ : మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) నవీన్ చావ్లా (79) శనివారం మరణించారు. మెదడుకు శస్త్రచికిత్స కోసం ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో అడ్మిట్ అయిన చావ్లా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషయాన్ని మరో మాజీ సీఈసీ ఎస్‌వై ఖురైషి సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. నవీన్ చావ్లా 2005 నుంచి 2009 వరకు ఎన్నికల కమిషనర్ (ఈసీ)గా, ఆ తర్వాత 2009 ఏప్రిల్ నుంచి 2010 జూలై వరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)గా పనిచేశారు. కాగా, ఎన్నికల సంఘంలో ఉన్నప్పుడు నవీన్ చావ్లాను పలు వివాదాలు చుట్టుముట్టాయి. నాడు ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ ఆయన పక్షపాత వైఖరితో వ్యవహరించినట్లు ఆరోపించింది. 2006లో లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న ఎల్‌కే అద్వానీ, 204 మంది ఎంపీలు చావ్లాను ఎన్నికల కమిషనర్‌గా తొలగించాలని కోరుతూ అప్పటి రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంకు ఒక పిటిషన్ సమర్పించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టును కూడా బీజేపీ ఆశ్రయించింది.

మరోవైపు ఈ పరిణామాల నేపథ్యంలో 2009లో ఎన్నికల కమిషనర్‌గా ఉన్న చావ్లాను తొలగించాలని నాటి సీఈసీ గోపాలస్వామి ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా నవీన్ చావ్లాను సీఈసీగా ప్రమోట్ చేసింది. అనంతరం ఎన్నికల కమిషనర్లకు రక్షణ కోసం సంబంధిత చట్టాన్ని సవరించాలని కేంద్ర ప్రభుత్వానికి ఆయన సిఫార్సు చేశారు. అలాగే థర్డ్ జండర్‌ను 'ఇతరుల' కేటగిరీలో ఓటర్లుగా నమోదు కోసం అనుమతించాలని ఒత్తిడి తెచ్చారు.

విద్యకు ప్రాధాన్యత లేని బడ్జెట్ : ఎపిటిఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర బడ్జెట్‌లో విద్యకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని ఎపిటిఎఫ్ విమర్శించింది. బడ్జెట్‌లో విద్యకు కేవలం 2.5 శాతం నిధులు కేటాయించడం సబబుగా లేదని ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి హృదయరాజు, ఎస్ చిరంజీవి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదాయ పన్నుకు సంబంధించి రూ.12 లక్షలలోపు ఆదాయానికి కొంత రిబేటు కల్పించినా, పాత పన్ను విధానంలో 80సి కింద పొదుపులు ప్రామాణిక తగ్గింపులో ఎలాంటి మార్పులు చేయకపోవడం కొత్త పన్ను విధానాన్నే ఎంచుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

పొదుపును ప్రోత్సహించని బడ్జెట్ : ఎస్‌టియు

పొదుపును ప్రోత్సహించే విధంగా కేంద్ర బడ్జెట్‌లో నిర్ణయాలు లేవని ఎస్‌టియు పేర్కొంది. ఆదాయ పన్ను చెల్లించే వారందరినీ కొత్త పన్ను విధానంలోకి తెచ్చి పాత పన్ను విధానాన్ని రద్దు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్ సాయిశ్రీనివాస్, మల్లు రఘునాథరెడ్డి పేర్కొన్నారు.

ఉద్యోగులకు ఊరట లేదు : బిటిఎ

ఉద్యోగులకు పెద్దగా ఊరట లేదని బహుజన టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ తెలిపారు. రూ.12 లక్షల వరకు ఉన్న పన్ను మినహాయింపు వెనుక చాలా మతలబు ఉందన్నారు.

'ఉపాధి'కి నిధుల పెంపు శూన్యం

- ఏటా కేటాయింపుల్లో కోత
- రూ.10 వేల కోట్ల వరకూ బకాయిలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామీణ, గిరిజన ప్రాంత ప్రజలకు జీవనాధారంగా ఉన్న ఉపాధి హామీ పథకంపై కేంద్రం మరోసారి సీతకన్నేసింది. గత రెండేళ్లుగా ఈ పథకానికి కేటాయింపులు పెంచకుండా ఉండటమే ఇందుకు నిదర్శనం. 2024-25 బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.86 వేలకోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లోనూ అంతే మొత్తాన్ని కేటాయించింది. వాస్తవానికి గత ఐదేళ్లుగా ఉపాధి హామీ పథకం డిమాండ్ దేశ వ్యాప్తంగా పెరుగుతుంది. ఈ పథకంలో వేతనదారులు చేసిన పని దినాల సంఖ్యను పరిశీలిస్తే.. 2022-23లో 293.70 కోట్ల పని దినాలు, 2023-24లో 308.73 కోట్ల పని దినాలకు డిమాండ్ పెరిగింది. 2024 డిసెంబరు రెండో వారానికి 198.02 కోట్ల పని దినాలను పూర్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి అవసరమైన నిధులను పూర్తి స్థాయిలో కేటాయించకపోగా ఈ పథకం డిమాండ్ ఆధారిత పథకం అయినందున అవసరాన్ని బట్టి కేటాయిస్తామని సాకులు చెబుతుంది.

ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ వేతనాలకు, మెటీరియల్‌కు రూ.10 వేల కోట్ల మేర బకాయిలు చెల్లించాల్సి ఉండగా, నిధుల కొరత కారణంగానే చెల్లించడం లేదని తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రాల నుంచి కూడా ఈ పథకానికి నిధుల కోసం డిమాండ్ అధికంగా ఉంది. రాష్ట్రంలో ఈ పథకం కింద రూ.950 కోట్లు బకాయిలు ఉండగా, అదనపు నిధులు కోరుతూ కేంద్రానికి ఇటీవలే అధికారులు లేఖ రాశారు.

కోవిడ్ సమయంలో ఉపాధి పథకానికి డిమాండ్ దాదాపు రెట్టింపయ్యింది. అప్పటి నుంచి ఈ పథకానికి కేటాయించిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఏటా కోత వేస్తూ వస్తోంది. 2020-21లో రూ.1,11,170.86 కోట్లు కేటాయించగా, 2021-22లో రూ.98,467.84 కోట్లు, 2022-23లో రూ.90,810.99 కోట్లు, 2023-24లో రూ.89,268.30 కోట్లు, 2024-25 నవంబరు వరకూ రూ.74,976.84 కోట్లు కేటాయించారు. ఉపాధి పథకానికి కేటాయింపుల్లో కోత విషయంపై పార్లమెంట్‌లో పలు రాష్ట్రాల ఎంపిలు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉపాధి పథకానికి ఏటా నిధులు కేటాయింపులు తగ్గించడంపై వారు ఆందోళన వ్యక్తం చేయడంతోపాటు, వచ్చే బడ్జెట్ నుంచైనా పథకానికి తగినన్ని నిధులు కేటాయించాలని కోరారు, అయినప్పటికీ కేంద్ర ప్రభుతం ఈ అంశాన్ని పెడచెవిన పెట్టి గతేడాది కేటాయించిన రూ.86 వేల కోట్లను ఏ మాత్రం పెంచకుండా బడ్జెట్ రూపొందించడంపై పలు సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తికి చర్యలు చేపట్టాలి

- ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి -ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో పూర్తిస్థాయి ఉత్పత్తి చేసేందుకు వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 1451వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో స్టీల్‌ప్లాంట్‌లోని పలు విభాగాలకు చెందిన ఐఎన్‌టియుసి కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు ఎం. రాజశేఖర్, నీరుకొండ రామచంద్రరావు మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్మికులకు ఈ నెల కూడా 30 శాతం జీతాలే వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాగే కొనసాగితే స్టీల్‌ప్లాంట్ కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతాయన్నారు. కార్మికుల పరిస్థితిని అర్థం చేసుకొని వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థినిపై జరిగింది భౌతికదాడే

- శ్రీకాకుళం ఘటనపై హోంమంత్రి అనిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇటీవల శ్రీకాకుళం యువతిపై భౌతికదాడి జరిగిందని, లైంగిక దాడి కాదని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఈ అంశంపై వైసిపి నేత, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ విషప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి కార్యాలయంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆడబిడ్డలపై అనవసర నిందలేసి వీధిన పెట్టే ప్రయత్నం చేసిన వారిని జైల్లో పెడతామని హెచ్చరించారు. శ్రీకాకుళం ఘటనలో తప్పుడు సమాచారం అందించిన హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేశామన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో 10 శాతం నేరాలు తగ్గాయని చెప్పారు. ఆడపిల్లలు, మహిళల రక్షణకు ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. డ్రోన్లు, సిసి కెమెరాలు వినియోగించి నేర రహిత సమాజం దిశగా సంకల్పంతో అడుగులు వేస్తున్నామని తెలిపారు. సోషల్ మీడియాను మంచి జరగడానికి ఉపయోగించాలని సూచించారు.

గంజాయితో పట్టుబడ్డ నిందితులతో పోలీసులు

282 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి-సబ్బవరం (అనకాపల్లి జిల్లా), ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో రెండు వేర్వేరు చోట్ల నిర్వహించిన తనిఖీల్లో 282 కిలోల గంజాయి పట్టుబడింది. అనకాపల్లి 16వ నెంబర్ జాతీయ రహదారిలో మర్రిపాలెం టోల్‌గేటు వద్ద పోలీసులు వాహన తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో ఒడిశా నుంచి మహారాష్ట్రలోని కొల్లాపూర్‌కు ఐరన్‌లోడ్‌లో గంజాయి ప్యాకెట్లు తరలిస్తుండడాన్ని పోలీసులు గుర్తించారు. వాహనాన్ని స్వాధీనం చేసుకొని, ఐదుగురిని అరెస్టు చేసినట్టు పరవాడ డిఎస్‌పి వి.విష్ణుస్వరూప్ తెలిపారు. అరెస్టయిన వారిలో అల్లూరి జిల్లా జి.మాడుగుల మండలం నురమాహి గ్రామానికి చెందిన దుకేరి రమణమూర్తి (37), అదేమండలం సబిడిమామిడి గ్రామానికి చెందిన దుర్గ బాలరాజు (31), మహారాష్ట్ర ఔరంగాబాద్‌కు చెందిన అనిల్ సురేష్ మర్చరేకర్ (42), కొల్లాపూర్‌కు చెందిన రాహుల్ రాకేష్ (22), సుమిత్ అమిత్ బాటింగే (19) ఉన్నారు. నిందితుల నుంచి 108 గంజాయి ప్యాకెట్లుతో ఉన్న 224 కిలోల గంజాయి, ఐసర్ వాహనం, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని చెప్పారు. విశాఖపట్నం జిఆర్‌పి ఇన్‌స్పెక్టర్ సిహెచ్.ధనంజయనాయుడు ఆధ్వర్యాన ఆర్‌పిఎఫ్/ఐపిఎఫ్ సిబ్బందితో కలిసి విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు. ప్లాట్ ఫారం-1 సమీపంలో ఒడిశా రాష్ట్రానికి చెందిన ప్రసన్ రాజ్ కిషోర్ బలియార్సింగ్, రాహుల్ పానీ, పింటు దాస్‌లు ముంబయికి గంజాయిని అక్రమంగా తరలిస్తుండడాన్ని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 58 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వారిని కోర్టులో హాజరు పరిచి, రిమాండ్‌కు పంపినట్లు ధనంజయనాయుడు తెలిపారు.

ప్రజలకు అండగా నిలుస్తాం : వైవి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

ప్రజలను మభ్యపెట్టి టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపి గెలుపు తథ్యమని రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. శనివారం పులివెందులలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కష్టాలలో ఉన్న ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. 2024 ఎన్నికల్లో సంపద సృష్టిస్తామని మోసపూరిత హామీలను ఇచ్చి కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాయని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి ఈనెల ఐదున ధర్నాకు పిలుపునిచ్చామన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చిన్నప్ప, వైసిపి పట్టణ అధ్యక్షులు గంగాధర్‌రెడ్డి, రాగిమానిపల్లి సర్పంచ్ మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహబూబ్ నగర్‌లో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ ప్రారంభం

ప్రజాశక్తి - హైదరాబాద్

సంప్రదాయాన్నీ, ఆధునిక జీవనశ్కైలినీ మేళవించి, అన్ని తరాల అభిరుచులనూ ప్రతిబింబించే సరికొత్త వస్త్ర జగత్తు సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 39వ షోరూమ్‌ను శనివారం మహబూబ్ నగర్‌లో ప్రారంభించారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి , మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ సినీతార ఊర్వశి రౌతేలా (డాకు మహారాజ్ ఫేమ్) జ్యోతి ప్రజ్వలన చేసి, సరికొత్త షోరూమ్‌కు శుభారంభం చేశారు. ఈ విశేష కార్యక్రమం కలకాలం గుర్తుండిపోయేలా, వస్త్రప్రియులు ఆనందించేలా, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారు తమ ప్రత్యేకతను చాటి చెప్పారు. వివాహాది శుభకార్యాలను దృష్టిలో ఉంచుకుని అన్ని తరాలను, తరగతులను అలరించే లక్షలాది వైవిధ్యభరిత వస్త్రశ్రేణి ఇక్కడ అందుబాటులో ఉండటం విశేషం. ఈ శుభ సందర్భాన్ని ప్రతిబింబిస్తూ, స్థానికులకు సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ సంస్థ డ్కెరెక్టర్లు సురేష్ సీర్ణ, అభినయ్, రాకేష్ , కేశవ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సురేశ్ శీర్ణ మాట్లాడుతూ, "మహబూబ్‌నగర్‌లో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 39వ షోరూమ్‌ను శుభారంభం చేయడం మాకెంతో ఆనందదాయకం. మహబూబ్‌నగర్‌వాసులు కోరుకునే నాణ్యతకు, నవ్యత్వానికీ పెద్దపీట వేసి, వారి అభిరుచులను అడుగడుగునా ప్రతిబింబించే వైవిధ్యభరిత వస్త్రశ్రేణిని, షాపింగ్ అనుభూతిని ఒకేచోటకు తీసుకురావటం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాం" అన్నారు. అభినయ్ మాట్లాడుతూ, "రాబోయే వివాహాది శుభకార్యాలకు, భారతీయ సంప్రదాయ కలెక్షన్లకు తమ షోరూమ్ విశేషమైన కేంద్రంగా, ఆకర్షణీయ షాపింగ్ గమ్యస్థానంగా కొనుగోలుదారులు తప్పక అభిమానిస్తారని" అన్నారు. అదేవిధంగా ప్రారంభోత్సవ సందర్భంగా షోరూమ్ వారు ఇస్తున్న 'కాస్ట్-టు-కాస్ట్' అమ్మకాలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అన్నిరకాల ఆదాయవర్గాల వారికీ అందుబాటు ధరల్లో నచ్చిన డిజైన్లు అందుబాటులో ఉన్నాయని సంస్థ డైరెక్టర్లు రాకేష్, కేశవ్ అన్నారు.

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్టు) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 27వ మహాసభ

నెల్లూరులో శనివారం ఘనంగా ప్రారంభమైన సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ చిత్రమాలిక

సంతాప తీర్మానం ప్రవేశపెడుతున్న వి.వెంకటేశ్వర్లు

ఎర్రజెండాకు సెల్యూట్ చేస్తున్న పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ బేబీ

ఎంఎ గఫూర్ అధ్యక్షోపన్యాసం

ప్రారంభోపన్యాసం చేస్తున్న ఎంఎ బేబీ

నాయకులకు రూ.లక్ష విరాళం అందిస్తున్న మాజీ విద్యార్థి నాయకులు

'ప్రజాశక్తి'ని తిలకిస్తూ ... పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, ఎంఎ బేబీ సంభాషణ

పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న పి మధు

మినిట్స్ కమిటీ సభ్యులు

మహిళా ప్రతినిధుల గ్రూప్ చర్చలు

ప్రజానాట్యమండలి కళాకారుల గీతాలాపన

నివేదికపై చర్చలు జరుపుతున్న ప్రతినిధులు

తండేల్ ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా

అక్కినేని నాగచైతన్య, సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'తండేల్'. ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా పడింది. ఈ విషయాన్ని నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. చందు మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఈనెల ఏడోతేదీన విడుదల కానుంది. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఏర్పాటుచేశారు. ముఖ్య అతిథిగా అల్లు అర్జున్‌ను పిలిచారు. ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయి. అనివార్యకారణాలతో ప్రీ రిలీజ్ కార్యక్రమాన్ని వాయిదా వేశామనీ, 'ది ఐకానిక్ తండేల్ జాతర'ను ఆదివారం ఘనంగా జరుపుతామని ప్రకటించారు.

సాయి పల్లవికి అనారోగ్యం

ఈ చిత్ర కథానాయిక సాయిపల్లవి అనారోగ్యానికి గురయ్యారు. గత కొన్ని రోజులుగా ఆమె విపరీతమైన జ్వరం, జలుబుతో ఇబ్బంది పడుతున్నారు. రెండురోజులపాటు ఆమెకు విశ్రాంతి అవసరమని డాక్టర్లు సూచించారని దర్శకుడు చందూ మొండేటి తెలిపారు.

బాధ్యులను కఠినంగా శిక్షించాలి

ఇటీవల కేరళకు చెందిన ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనిపై సమంత స్పందించారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. 'ఇది 2025.. అయినప్పటికీ ద్వేషం, విషంతో నిండిన కొంతమంది వ్యక్తుల కారణంగా ఓ బాలుడు తన జీవితాన్ని కోల్పోయాడు. హేళనగా చూడటం, ర్యాగింగ్ వంటివి ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన తెలియజేస్తోంది. మన దగ్గర కఠినమైన ర్యాగింగ్ చట్టాలు ఉన్నాయి. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చెబితే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందోనని చాలామంది విద్యార్థులు మౌనంగా బాధపడుతున్నారు. మనం ఎక్కడ విఫలం అవుతున్నాం. ఈ ఘటనపై సంతాపం తెలియజేయడమే కాదు.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయాలి. అధికారులు ఈ ఘటన గురించి క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుకుంటున్నా. నిజానిజాలు బయటకు వస్తాయని ఆశిస్తున్నా. ఆ విద్యార్థికి న్యాయం జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే, ఎదుటి వారినుంచి బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే వాటి గురించి బయటకు మాట్లాడాలి. అలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి" అని సమంత తెలిపారు. ఈమేరకు ఆమె ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్ట్ పెట్టారు. కీర్తి సురేశ్ కూడా దీనిని ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. ఆ బాలుడికి న్యాయం జరగాలని కోరారు. బాధ్యులను వెంటనే గుర్తించి.. తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఫైనల్లోనూ అదే జోరు కొనసాగించాలి

- నేడు దక్షిణాఫ్రికాతో టైటిల్ పోరు
- మ. 12.00గం॥ల నుంచి

కౌలాలంపూర్: ఐసిసి మహిళల అండర్-19 టి20 ప్రపంచకప్ ఫైనల్లో భారతజట్టు దక్షిణాఫ్రికాతో తలపడనుంది. ఈ టోర్నీ ప్రారంభం నుండి సంచలన విజయాలతో ఫైనల్లోకి దూసుకొచ్చిన టీమిండియా.. అదే జోరును ఫైనల్లోనూ చూపితే వరుసగా రెండోసారి ఈ టైటిల్‌ను చేజిక్కించుకోంది. ఇంగ్లండ్‌తో శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో భారత్ ఘన విజయం సాధించగా.. మరో సెమీస్‌లో దక్షిణాఫ్రికా జట్టు ఆసీస్‌ను చిత్తుచేసి ఫైనల్‌కు చేరింది. సెమీస్‌లో వైష్ణవి(3/23), సిసోడియా(3/21) రాణించడంతో ఇంగ్లండ్‌ను 113పరుగులకే కట్టడి చేసి ఆ లక్ష్యాన్ని భారత్ మరో ఐదు ఓవర్లు మిగిలి ఉండగానే వికెట్ కోల్పోయి ఛేదించింది. ఇంగ్లండ్ నిర్దేశించిన లక్ష్యాన్ని సనిక(18), కమలిని(16) రాణించి మరో ఐదు ఓవర్లు మిగిలి ఉండగానే మ్యాచ్‌ను ముగించారు. లీగ్‌లో మలేషియాపై 10వికెట్ల తేడాతో, శ్రీలంకపై 60 పరుగుల తేడాతో, బంగ్లాదేశ్‌పై 8వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. సూపర్‌సిక్స్‌లో భాగంగా స్కాట్లాండ్‌ను ఏకంగా 150పరుగుల తేడాతో, సెమీస్‌లో ఇంగ్లండ్‌పై 9వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి ఫైనల్‌కు చేరింది.

జట్లు..

భారత్(అండర్-19) మహిళలు: నికి ప్రసాద్(కెప్టెన్), కమలిని(వికెట్ కీపర్), త్రిషా, సనికా, ఈశ్వరి, మిథిలా, ఆయుషీ, జోషితా, షబ్నమ్, సిసోడియా, వైష్ణవి, భవికా, ధృతి, ఆనందిత, సోనమ్.

దక్షిణాఫ్రికా (అండర్-19) మహిళలు: కైలా రెనెకె(కెప్టెన్), జెమ్మా బోథా, సిమోనే లారెన్స్, కౌలింగ్, కరబో మెసో(వికెట్ కీపర్), మిక్కీ వాన్, షేష్నీ, లుయాండా, వ్యార్క్, మోనాలిసా, నిహబెసింగ్, డిరా రామ్‌లకమ్, రెన్స్‌బర్గ్, చానెల్ వెంటెర్, ఫిలాండర్.

14 నుంచి 'డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్‌ఫైర్

'డ్యాన్స్ ఐకాన్ 1 ఎంత సక్సెస్ అయ్యిందో మీకు తెలుసు. ఇప్పుడు డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్‌ఫైర్‌ను మీ ముందుకు తీసుకొస్తుండటం సంతోషంగా ఉంది. ఫరియా అబ్దుల్లా హోస్ట్‌గా చేస్తుండటం హ్యాపీగా ఉంది. శేఖర్ మాస్టర్ సెకండ్‌టైమ్ ఈ షోకు హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్‌ఫైర్ మీకు ఓవరాల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇస్తుంది. డ్యాన్స్, ఎంటర్‌టైన్‌మెంట్..ఇలా మీకు కావాల్సిన ప్రతి ఎలిమెంట్ మా షోలో ఉంటుంది. ఐదుగురు కంటెస్టెంట్స్ మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తారు. పంచభూతాల్లాంటి వారి పర్‌ఫార్మెన్స్ మిమ్మల్ని మెస్మరైజ్ చేస్తుంది.

ముఖ్యంగా ఇద్దరు పిల్లల పర్‌ఫార్మెన్స్ టాక్ ఆఫ్ ది టౌన్ అవుతుంది. ముగ్గురు హోస్ట్‌లతోపాటు సింగర్ జానులైరి, ప్రకృతి, మానస్, దీపిక ఉంటారు. ఫస్ట్ రౌండ్ విజేతలను మెంటార్స్ నిర్ణయిస్తే, సెకండ్ రౌండ్‌లో ఎవరు విజేతలు అనేది ప్రేక్షకులు తమ ఓటింగ్ ద్వారా డిసైడ్ చేస్తారు' అని హోస్ట్ ఓంకార్ అన్నారు. డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1కు కొనసాగింపుగా సీజన్ 2 వైల్డ్‌ఫైర్ ఈనెల 14 నుంచి ఆహా ఓటీటీలో ప్రీమియర్‌కు సిద్ధమవుతోంది. ఈ షోకు ఓంకార్, కథానాయిక ఫరియా అబ్దుల్లా, శేఖర్ మాస్టర్‌లు హోస్ట్‌లుగా వ్యవహరిస్తున్నారు. సీజన్ 2లో దేశవ్యాప్తంగా కంటెస్టెంట్లు పాల్గొంటున్నారు. హిప్‌హాప్, క్లాసికల్ కాంటెంపరరీ స్టైల్స్‌లో డ్యాన్స్ పర్‌ఫార్మెన్స్ ఆకట్టుకోనున్నాయి. హైదరాబాద్‌లో శనివారం ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనతోపాటుగా మిగతా హోస్ట్‌లు, మెంటార్లు మాట్లాడారు.

గామి, తంగలాన్‌కు అరుదైన గౌరవం

గతేడాదిలో విడుదలైన రెండు దక్షిణాది సినిమాలైన తెలుగులో గామి, తమిళ మూవీ తంగలాన్‌కు మంచి విజయంతో అరుదైన గౌరవాన్ని అందుకున్నాయి. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ రోటర్‌డామ్ 2025కు ఈ రెండు చిత్రాలు అధికారికంగా ఎంపికయ్యాయి. ఈమేరకు అధికారికంగా ఇరు సినిమాల నిర్మాతలు ప్రకటిం చారు. ఈనెల తొమ్మిదోతేదీన జరగనున్న ఈ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాలను ప్రదర్శించను న్నారు. నెదర్లాండ్స్ వేదికగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో భారత సినిమాలకు చోటు దక్కడంతో నెట్టింటి ఫ్యాన్స్ అభినందనలు తెలుపుతున్నారు. విశ్వక్ సేన్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా విద్యాధర కాగిత దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'గామి'. వి సెల్యూలాయిడ్ సమర్పణలో కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. దాదాపు ఆరేళ్లపాటు షఉటింగ్ చేసి మరీ ఈ చిత్రాన్ని రిలీజ్ చేశారు. ఇందులో విశ్వక్ సేన్ అఘోరాగా నటించడం విశేషం. టాక్ పరంగా పాజిటివ్ వచ్చినప్పటికీ డిఫరెంట్ మూవీస్ ఇష్టపడే ప్రేక్షకులు ఈ కథకు బాగా కనెక్ట్ అయ్యారు. తమిళ స్టార్ హీరో విక్రమ్, దర్శకుడు రంజిత్ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం తంగలాన్. గతేడాదిలో విడుదలైన ఈ చిత్రం భారీ విజయాన్ని అందుకుంది. ఈ చిత్రం ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.

సిరీస్ ఆధిక్యతపై టీమిండియా దృష్టి

నేడు ఇంగ్లండ్‌తో చివరి టి20 • రాత్రి 7.00గం॥ల నుంచి

ముంబయి: టి20 సిరీస్‌ను చేజిక్కించుకున్న టీమిండియా.. మరో విజయంపై కన్నేసింది. వాంఖడే స్టేడియంలో ఇంగ్లండ్‌తో ఆదివారం జరిగే ఐదో, చివరి టి20లో టీమిండియా గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. నాల్గో టి20లో గాయపడ్డ శివమ్ దూబె ఈ మ్యాచ్‌కు అందుబాటులో లేనట్లే. దీంతో అతని స్థానంలో మహ్మద్ షమీ బరిలోకి దిగనున్నట్లు బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్నెల్ వెల్లడించాడు. ఐదు టి20ల సిరీస్‌లో 3-1 ఆధిక్యతలో ఉన్న టీమిండియా.. ఈ సిరీస్ ముగిసిన అనంతరం మూడు వన్డేల సిరీస్‌కు సిద్ధం కానుంది. **జట్లు(అంచనా):**
భారత్: సూర్యకుమార్(కెప్టెన్), సంజు(వికెట్ కీపర్), అభిషేక్, తిలక్ వర్మ, హార్దిక్, అక్షర్, సుందర్, షమీ/జురెల్ ఆర్ష్‌దీప్, బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి. **ఇంగ్లండ్:** బట్లర్(కెప్టెన్), డకెట్, సాల్ట్(వికెట్ కీపర్), బ్రూక్, లివింగ్‌స్టోన్, స్మిత్, ఓవర్టన్, కర్సే, ఆర్చర్, రషీద్, వుడ్.

డేవిస్ కప్‌లో శుభారంభం

టోగోపై 2-0 ఆధిక్యతలో భారత్

న్యూఢిల్లీ: డేవిస్ కప్ గ్రూప్-1 ప్లేఆఫ్‌లో భారత్ శుభారంభం చేసింది. టోగోతో శనివారం జరిగిన రెండు సింగిల్స్ మ్యాచుల్లోనూ గెలిచి భారత్ 2-0 ఆధిక్యతలో నిలిచింది. తొలి సింగిల్స్‌లో శశికుమార్ ముకుంద్, రెండో సింగిల్స్‌లో రామ్‌కుమార్ రామనాథన్ విరుససెట్లలో టోగో ప్లేయర్లను చిత్తుచేశారు. ముకుంద్ 6-2, 6-1తో లోవో అయోటేను చిత్తుచేయగా.. రెండో సింగిల్స్‌లో రామ్‌కుమార్ 6-0, 6-2తో థామస్ సెటోడ్జిని ఓడించాడు. ఈ మ్యాచ్ కేవలం 50నిమిషాల్లోనే ముగిసింది. ఆదివారం జరిగే డబుల్స్ పోటీలో శ్రీరామ్ బాలాజీ-రిత్విక్ చౌదరి బరిలోకి దిగనున్నారు. ఈ మ్యాచ్‌లో గెలిస్తే భారత్ డేవిస్ కప్ గ్రూప్-2 రెండో దశకు చేరుకోనుంది.

ఆంధ్ర ఘన విజయం

- రంజీట్రోఫీ

విశాఖపట్నం: రంజీట్రోఫీ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు రాజస్థాన్‌పై ఘన విజయం సాధించింది. రాజస్థాన్ నిర్దేశింఇన 153 పరుగుల లక్ష్యాన్ని ఆంధ్ర జట్టు 4వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓవర్‌నైట్ స్కోర్ 7వికెట్ల నష్టానికి 95పరుగులతో శనివారం రెండో ఇన్నింగ్ కొనసాగించిన రాజస్థాన్‌ను ఆంధ్ర బౌలర్లు 114పరుగులకే పరిమితం చేశారు. రాజస్థాన్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 38పరుగుల ఆధిక్యత లభించగా.. ఆంధ్ర జట్టు 153పరుగుల లక్ష్యాన్ని ఛేదించాల్సి వచ్చింది. ఛేదనలో ఆంధ్ర ఓపెనర్ కృష్ణ(0) నిరాశపరిచినా.. శ్రీకర్ భరత్(43), రికీ బుయ్(62), కరణ్ షిండే(35) కీలక ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్‌ను ముగించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ త్రిపురణ విజయ్‌కు దక్కింది.

హైదరాబాద్ లక్ష్యం 220పరుగులు...

విదర్భతో జరుగుతున్న మరో రంజీమ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు 220పరుగుల లక్ష్యాన్ని ఛేదించాల్సి ఉంది. గ్రూప్-బిలో హైదరాబాద్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 326పరుగులు చేయగా.. విదర్భ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 355పరుగులు చేసింది. దీంతో హైదరాబాద్ ముందు ఆ జట్టు 220పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఛేదనలో భాగంగా మూడోరోజు ఆట ముగిసే సమయానికి హైదరాబాద్ జట్టు వికెట్ నష్టానికి 23 పరుగులు చేసింది. క్రీజ్‌లో అభిరథ్ రెడ్డి(9), త్యాగరాజన్(7) ఉన్నారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68